ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone 74343

ఇద్దరు ఈజిప్టు రాణులు

యూస్ ఆర్బర్, మార్చి 24.మూడు వేల సంవత్సరాల క్రితం అద్భుతమైన ఇద్దరు ప్రాచీన ఈజిప్టు రాణుల మృతదేహాలను ఎక్స్‌రేల ద్వారా తిరిగి కనుగొన్నట్లు మిచిగన్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞులు వెల్లడించారు. అందులో ఒక రాణి పేరు నెఫెర్టిరి. ఈమె 18 వ రాజ్యవంశానికి మాతృమూర్తి. రెండవ రాణి పేరు సాత్కామెన్. ఈమె ఎరోవాన్ పేరు-1 పతిమజీ, కయిరో మ్యూజియంలో భద్రపరచిన అత్యంత మృతి దేహాల నుంచి వీటిని శాస్త్రజ్ఞులు గుర్తించగలిగినట్లు మిచిగన్ మానవశాస్త్రవేత్త డాక్టర్ జేమ్స్ హారిస్ ప్రకటించారు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123318



సంపుటి 12 :: సంచిక 261 | విజయవాడ, మార్చి 25, 1972 శనివారం | 8 పేజీలు · 18 పైసలు (Inclusive of Excise Duty)

నాల్గవ ప్రణాళికలో రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణానికి 89 కోట్లు

కేంద్రం అంగీకరించినట్లు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మేజర్ ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 24 —

రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణానికి నాల్గవ ప్రణాళికా కాలంలో 210 కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా, 89 కోట్లు మాత్రమే కేటాయించడానికి అంగీకరించినదని మేజర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నేడు శాసన మండలిలో తెలియజేశారు.

కేంద్రం నుంచి అధిక మొత్తంలో డబ్బు విడుదలకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కూడా శ్రీ నరసారెడ్డి హామీ ఇచ్చారు. ఇలాంటి హామీనే ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పలికి వెనక్కు తీసుకున్నారు.

వంశధార ప్రాజెక్టు నిర్మాణ వ్యయం

శ్రీ అచ్యుతరామరాజు అడిగిన ప్రశ్నకు శ్రీ నరసారెడ్డి సమాధానం చెబుతూ వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి మొదటిదశలో 884 లక్షల, రెండవదశకు 1336 లక్షలు అడ్డు కాగలదని అంచనా వేసినట్లు తెలియజేశారు.

ప్రాజెక్టు నిర్మాణానికి గత సంవత్సరం నూరు లక్షలు అప్పుచేయడం జరిగిందని, 72.73 లో సంవత్సరానికి 100 లక్షలు అప్పు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని మంత్రి పేర్కొన్నారు.

ఆ సంవత్సరానికా సంవత్సరం పరిమితమైన డబ్బును అప్పు పెట్టడం వలన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరుగుతున్నదని సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

నైవేలి కేంద్రం నుంచి విద్యుచ్ఛక్తి

మద్రాసులో కేంద్రం ప్రాజెక్టుగా నెలకొల్పిన నైవేలి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు నుంచి మన రాష్ట్రానికి రావలసిన న్యాయమైన బాకీ విషయమై ప్రధాన మంత్రి దృష్టికి తీసుకురావడం జరుగుతున్నదని, విద్యుత్ శాఖ మంత్రిణి శ్రీమతి కి వనం జయప్రద పలికి హామీ ఇచ్చారు.

శ్రీ అచ్యుతరామరాజు అడిగిన ప్రశ్నపై ఉప్పల్లపైన అనుబంధ ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి జయప్రదపై హామీనిచ్చారు.

బందరు-రేపల్లె రైలుమార్గం

బందరు, రేపల్లెల మధ్య రైలు మార్గంతో కలిపే అంశాన్ని ప్రభుత్వానికి లేదని ఉప ముఖ్యమంత్రి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి సమాధానం చెబుతూ రైలు మార్గానికి, కృష్ణానదిపై ఒక వంతెన నిర్మాణానికి 60 కోట్ల రూపాయల అప్పుకాగలదని అంచనా వేయడంవల్ల, ఇంతమొత్తం అప్పు వంతెన నిర్మాణానికి వినియోగించడం సముచితం కాదనేభావంతో ఈ ప్రతిపాదన విరమించడం జరిగిందని చెప్పారు.

పంజాబ్ బడ్జెట్‌లో 14.69 కోట్ల లోటు

చండీఘర్, మార్చి 24 — 1972 — 73 సంవత్సరపు బడ్జెట్‌లో కొత్త పన్నులను ప్రతిపాదించలేదు. అయితే మొత్తంమీద 14.69 కోట్ల రూపాయల మేరకు లోటు కానవచ్చింది.

పంజాబ్ ఆర్థికమంత్రి శ్రీ హన్స్‌రాజ్ భగ్గా పంజాబ్ అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదిస్తూ రెవిన్యూ పద్దులకు సంబంధించి రాష్ట్ర ఆదాయం 392.62 కోట్లు కాగా వ్యయం 407.31 కోట్ల మేరకు వుంటుందని పేర్కొన్నారు.

అస్సాం అసెంబ్లీలో అనుబంధ పద్దులు

షిల్లాంగ్, మార్చి 24 — అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శరత్‌చంద్రసిన్హా నిన్న రాష్ట్ర అసెంబ్లీలో 1971.72 కు 22 కోట్ల 17 లక్షల రెండవపేజీ 869 రూపాయల మేరకు అనుబంధ పద్దులను ప్రతిపాదించారు.

జబల్పూరువద్ద బస్సు ప్రమాదం

ఆర్గురి దుర్మరణం

జబల్పూరు, మార్చి 24 — సీయోనీ-జబల్పూరు రోడ్డుమీద సీయోనీ నుంచి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో మొన్న ఒక సైడ్ ట్రాక్టర్ బస్సు ఒక ట్రక్కుతో ఢీకొని యాభై అడుగులలోతుగల కందకంలోకి పడిపోగా ఆర్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరి 44 మంది ప్రయాణీకులు గాయపడారు. వారిలో పది మంది ప్రమాదస్థితిలో వున్నారు.

ఉభయ శాసన సభల సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర గవర్నర్ బండూభాయ్ దేశాయ్

'రాయలసీమ జిల్లాలలో ఇరిగేషన్ పథకాలు'

త్వరితంగా అమలు పరచాలని శాసనమండలిలో శ్రీ నివర్తి సూచన

హైదరాబాద్, మార్చి 24 —

రాయలసీమ దేశంలోని కరవు ప్రాంతాల పటంలో కడు దీనమైన పరిస్థితిలో వున్న ప్రాంతమని, ఈ ప్రాంతంలో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన సాగించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య నేడు రాష్ట్ర శాసనమండలిలో కోరారు.

లెజిస్లేటివ్ ఉభయసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి అభినందన తీర్మానంపై ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా సూచించారు.

రాయలసీమ ప్రజల కష్టనష్టాలను తీర్చి, వారి జీవితాలు మెరుగయ్యేటట్లు కొత్త పథకాలు చేపట్టాలని శ్రీ నివర్తి సూచించారు.

రాష్ట్ర వనరుల అభివృద్ధికి మార్గాలు

రాష్ట్రం నేడు దివాళా పరిస్థితులలో వున్నందున రాష్ట్రం వనరులను అభివృద్ధి చేసేందుకు తీసుకోదగు చర్యలు. ఎప్పటికప్పుడు సూచించేందుకు లెజిస్లేటివ్ కమిటీ వొకటి రాష్ట్ర ఏర్పాటు చేయాలని అనుసంధాన అధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణరెడ్డి సూచించారు.

ఎన్నికల చట్టాన్ని సవరించాలని, రాజకీయపార్టీల పొందిన ఓట్ల ప్రాతిపదికపై అని తమ ప్రతినిధులను నామినేట్ చేసుకునే టట్లు సవరించాలని ఆయన సూచించారు.

మైనారిటీల సంఖ్య ప్రాతిపదికగా వారికి ప్రాతినిధ్యం వుండాలని శ్రీ అబూ యూసుఫ్ సూచించారు.

మైనారిటీలకు చెందిన 30 మంది అసెంబ్లీ సభ్యులు వుండగా, కౌన్సిల్‌లో వారు మంది వున్నారని, లోకసభలో అయితగుడు, రాజ్యసభలో ముగ్గురు వున్నారని అన్నారు. వీరు కాక రాష్ట్ర మంత్రివర్గంలో ముగ్గురు మైనారిటీల ప్రతినిధులు వుండాలని ఆయన కోరారు.

రాష్ట్రంలోని అపారమైన ఖనిజ సంపదను వినియోగించుకునేందుకు ప్రభుత్వం ఖనిజాలు వాణిజ్యం పరిశ్రమలను ఏర్పాటు చేయాలని శ్రీ రోశయ్య సూచించారు.

ఎన్నికలలో దౌర్జన్యాలు

ఇటీవలి ఎన్నికలలో రాష్ట్రంలో హింసాత్మకంగా పెచ్చుమీరాయని జనసంఘ సభ్యుడు శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఉత్తర ఐర్లండ్‌లో బ్రిటిష్ పాలన

లండన్, మార్చి 24 — ఉత్తర ఇంగ్లండ్‌లో పరిపాలనను బ్రిటిష్ ప్రభుత్వం నేడు హస్తగతం చేసుకున్నది. రాష్ట్ర పరిపాలనను శాశ్వతంగా రద్దుచేసింది.

క్రిక్కిరిసిన కామన్స్ సభలో ప్రధాని హీత్ ఈ ప్రకటన చేశారు.

కొత్త క్యాబినెట్ సెక్రటరీ నాయకత్వాన ఒక కమిషన్ ఉత్తర ఐర్లండ్ పరిపాలనా బాధ్యతలు నిర్వహించనున్నది.

ఇప్పటి వరకు విచారణ లేకుండా నిర్బంధించి వుంచిన అనుమానితులైన కొందరు గెరిల్లాలు కూడా విడుదల చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

ఉత్తర ఐర్లండ్ ప్రజలు బ్రిటిష్ రిపబ్లిక్‌లోకలసి వుండేదీ లేదీ పైలిపైలిచేసి నిర్ణయించుకోవాలని కూడా విజ్ఞప్తి చేయబడింది.

ఇది చరిత్రాత్మక ప్రకటనగా పేర్కొన్నారు.

లోకంతీరు

"బి. ఏ ప్యాసయ్యావుగా, ఎక్కడ వుంటున్నావు?"

"మొన్నటి వరకు ఎన్నికల వందిరిలో. ఇప్పుడు శ్రీరామ నవమి పందిరిలో."

సమ్మెలు, లాకౌట్లు రెండేళ్లపాటు వాయిదా

ట్రేడ్‌యూనియన్‌లకు కేంద్ర మంత్రి విజ్ఞప్తి

ప్రభుత్వరంగం సంస్థలకు ఈ సూత్రాన్ని వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 24 —

వచ్చే రెండుమూడేళ్ళలో పరిశ్రమలలో సమ్మెలు జరుగకుండాను, వాటికి లాకౌట్లు ప్రకటించకుండాను వుండేబట్టు చూడవలసిందని రాష్ట్రపతి చేసిన విజ్ఞప్తులను తీవ్రంగా పరిశీలించవలసిందని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌధురి నేడు ఇక్కడ పరిశ్రమల, నేషనల్ ట్రేడ్ యూనియన్ సంస్థల నాయకులను కోరారు.

నేషనల్ ఫెడరేటివ్ కౌన్సిల్ ఆధ్వర్యాన ఉత్పత్తికి గురించి ఉన్నతస్థాయిలో పిల్చాపైన ఫ్రైవేట్ జాతీయగోష్ఠిలో మంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌధురి తమ్మలను ప్రారంభిస్తూ, పరిశ్రమలలో సమ్మెలు, లాకౌట్లను రెండు మూడేళ్ళపాటు "మార్ టోరియా" (నాయిదా) ప్రకటించాలని రాష్ట్రపతి తమకు చేసిన విజ్ఞప్తులను పరిశీలించాలని కార్మిక నాయకులను కోరారు. దాని కాలంపాటు ఉత్పత్తులు నిరవధికంగా కొనసాగడానికి వీలుగా పరిశ్రమల యజమానులు కార్మికులు దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకోవడం అవసరం అని కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి చెప్పారు.

ఈ ఒప్పందాలవల్ల పరిశ్రమలలో శాంతియుత వాతావరణం నెలకొనడానికి అభివృద్ధి చెందడానికి స్థిరంగా ఉత్పత్తి జీవన ప్రమాణాలు పెరగడానికి వీలుకలుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సమ్మెలను మార్టోరియం ప్రకటించి ప్రస్తుతానికి ఒప్పందాలు కుదుర్చుకోవడం వల్లగిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. వివాదాలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యుల సూచన

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలోని పెద్దముందిపట్టులు కార్మిక విధానాన్ని పూర్తిగా పునఃపరిశీలించవలసిందని, ప్రభుత్వ రంగానికి చెందిన పరిశ్రమలలో సమ్మెలు జరగకుండాను లాకౌట్లు ప్రకటించకుండాను వుండేటటువంటి పరిస్థితి ఏర్పడకుండాను చూడాలన్న వరకు కలిగిందని మీడియాకు వివరించారు. సమ్మెలు జరుగకుండా వుండడానికి తీసుకోవలసిన చర్యల గురించి వారు కొన్ని సూచనలు చేశారు.

ఈ గోష్ఠికి హాజరైన ప్రముఖులలో కేంద్ర మంత్రులు శ్రీయుతులు వై. బి. చవాన్, యు. ఎస్. డేశాయ్, ఎస్. మోహన కుమారమంగళం, మొయినుల్‌హక్ చౌధురి, ఆర్. కె. ఖాడిల్కర్, మోహన్ ధారియా కలరు.

కొత్తపన్నులు లేకుండా 48 కోట్ల మిగులుతో మహారాష్ట్ర బడ్జెట్

ఆర్థిక మంత్రిచే అసెంబ్లీలో ప్రతిపాదన

బొంబాయి, మార్చి 24 — మహారాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎం. డి. చౌధురి నేడు రాష్ట్ర అసెంబ్లీకి 1972.73 శాశ్వతిక బడ్జెట్ సమర్పించారు.

ఈ బడ్జెట్‌లో కొత్త పన్నుల ప్రతిపాదనలు లేవు. కాగా 47.93 కోట్ల మిగులు చూపెడుతున్నది.

ఈ బడ్జెట్‌ను ప్రతిపాదించిన ఆర్థిక మంత్రి శ్రీ చౌధురి మాట్లాడుతూ, వచ్చే ఏడాది మొదటి నాలుగుమాసాలలో ను ప్రభుత్వ వ్యయంకోసం అసెంబ్లీ అనుమతి పొందడానికి తాను ఈ శాశ్వతిక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నట్లు శ్రీ చౌధురి చెప్పారు.

ఈ బడ్జెట్‌లో మొత్తం ఆదాయం రెవిన్యూశాఖలో 661.48 కోట్లు పెట్టుబడి శాఖలో 146.78 కోట్లు చూపించారు. కాగా, వ్యయం రెవిన్యూ శాఖలో 523.89 కోట్లు. పెట్టుబడిశాఖలో 146.44 కోట్లు చూపించారు. అంటే మొత్తంమీద 47.93 కోట్లు విల్వ మంతి తేలింది.

కౌన్సిల్ ఛైర్మన్ రామస్వామి నేడే ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 — శాసన మండలి అధ్యక్ష పదవికి నేడు నామినేషన్ దాఖలు చేసిన ఏకైక సభ్యుడు శ్రీ తోట రామస్వామి.

రేపు ఈయనను కౌన్సిల్ చైర్మన్‌గా ప్రకటించనున్నారు.

శ్రీ పి. రంగారెడ్డి రాజీనామావల్ల ఈ ఖాళీ ఏర్పడింది.

విజయవాడలోనే రైల్వే విద్యుదీకరణ పథకం కేంద్ర కార్యాలయం

ఏర్పాటుకు బోర్డు సమ్మతించినట్లు ఉద్యోగుల ప్రతినిధి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ మార్చి 24 —

విజయవాడ-మద్రాసు రైల్వే విద్యుదీకరణ పథకం కేంద్ర కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడానికి రైల్వే బోర్డు అంగీకరించినట్లు దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజనల్ కార్యదర్శి శ్రీ సిహెచ్ శ్రీహరిరావు నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఆ కేంద్ర కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటుచేయాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆందోళన చేస్తున్న విషయం పాఠకులకు విదితమే. గత 20 వ తేదీ నుంచి ఆందోళనకారులు నిరశనదీక్షలు కూడా కొనసాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు కూడా ఈ విషయంలో జోక్యం కలిగించుకోవడంతో రైల్వే బోర్డు ఈ నిర్ణయం చేసినట్లు ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఆందోళన నేటి సాయంత్రం 5.30 గంటల నుంచి ఆందోళనకారుల నిరశనదీక్షలు విరమించినట్లు కూడా ఆయన ప్రకటించారు.

అత్యంత పరిస్థితిలో కార్యాలయాలలో ప్రవేశపెట్టిన అరగంట ఆదనపు డ్యూటీని కూడా రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు శ్రీ హరి ఆ ప్రకటనలో తెలియజేశారు.

తొలి వార్త

హైదరాబాద్, మార్చి 24 — విజయవాడ-మద్రాసు రైల్వే విద్యుదీకరణ ప్రాజెక్టును సంబంధించి దక్షిణ మధ్య రైల్వే యూనియన్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీమతి జయప్రదను కలసికొన్నది.

శ్రీ ఎస్. సుబ్బరావు, శ్రీ ఎస్. ఎస్ రాజయ్య ప్రభృతులున్న ఈ ప్రతినిధివర్గం ప్రాజెక్టు కేంద్ర కార్యాలయం మద్రాసులో నెలకొల్పడం వల్ల దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి మంత్రికి వివరించింది.

విషయాన్ని పరిశీలించగలనని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ సమస్యను శాసనసభలో ప్రస్తావించవలసిందిగా ప్రతినిధివర్గం శ్రీ ఎ. శ్రీరాములును కూడా కోరింది.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ స్పీకర్

తిరిగి శ్రీ మజుందార్ ఎన్నిక: మార్క్సిస్టుల గైర్‌హాజర్

కలకత్తా, మార్చి 24 — పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ అపూర్వలాల్ మజుందార్ నేడు తిరిగి ఎన్నికైనారు.

శ్రీ ఎ. ఎస్. మజుందార్ మాజీ స్పీకర్ ఈ నారి ఈయన ఒక్కరే నామినేషన్ వేశారు. ఇతరులెవ్వరూ పోటీచేయలేదు.

మార్క్సిస్టు ప్రముఖ సభ్యుడు, పాత కాంగ్రెసు, ముస్లింలీగ్ సభ్యులు నేటి అసెంబ్లీ సమావేశానికి గైర్‌హాజరైనారు. అయితే, గూర్ఖాలీగ్ సభ్యులు మాత్రం అసెంబ్లీకి హాజరైనారు.

మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ హరిదాస్ మిత్రా తిరిగి ఏకగ్రీవంగా డిప్యూటీ స్పీకరుగా ఎన్నికైనారు.

శ్రీ మజుందార్ కాంగ్రెసు సహకారంతో ఇండిపెండెంట్‌గా పోటీచేసి గెలుపొందారు.

గోవా అసెంబ్లీ స్పీకర్‌గా శ్రీ ఎన్. ఎస్. ఫర్గో

పనాజి, మార్చి 24 — గోవా, దామన్, డయ్యూ అసెంబ్లీ స్పీకర్‌గా నేడు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ నారాయణ్ శ్రీనివాస్ ఫర్గో ఎన్నికైనారు.

దేశంలో ప్రప్రథమ మహిళా స్పీకర్

బెంగళూరు, మార్చి 24 — 46 సంవత్సరాల వయస్కురాలు కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి కె. ఎస్. నాగరత్నమ్మ నేడు మైసూర్ అసెంబ్లీకి స్పీకర్‌గా ఎన్నికైనారు.

భారతదేశంలో ఈమే ప్రప్రథమ మహిళా స్పీకర్ అని ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ పేర్కొన్నారు.

శ్రీమతి నాగరత్నమ్మ పదవుగా నాలుగు జనరల్ ఎన్నికలలో సమ్మెలు అసెంబ్లీకి ఎన్నికవుతూ వచ్చారు. ఈమె గుండూరావు మంత్రివర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

శ్రీమతి నాగరత్నమ్మకు పోటీగా స్పీకర్ పదవికి మరి ఇద్దరు సభ్యులు పోటీ చేశారు. వారిలో ఒకరు కాంగ్రెస్‌వాదే. మరొకరు ఇండిపెండెంట్. శ్రీమతి నాగరత్నమ్మ అత్యధిక మెజారిటీతో ఎన్నికైనారు.

శ్రీమతి నాగరత్నమ్మ ప్రముఖ సంఘ సేవకురాలు. ప్రసూతి శిక్షణ కొరకు అమెరికాకు వెళ్లివచ్చారు.

"ప్రజా ఉద్యమాలతో మమేకమైన మహావ్యక్తి"

ఇటీవల మృతి చెందిన శ్రీ పప్పూరి స్మృతికి అసెంబ్లీ శ్రద్ధాంజలి

మరి ఇద్దరు మాజీసభ్యుల మృతికి సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 — ఇటీవల చనిపోయిన శ్రీయుతులు పప్పూరి రామాచార్యులు, మండవ బాపయ్య చౌదరి, జె. వెంకటేశంగార్ల స్మృతికి నేడు రాష్ట్ర శాసనసభ శ్రద్ధాంజలి ఘటించింది.

ముగ్గురు మాజీ సభ్యుల మృతికి సంతాపం ప్రకటిస్తూ ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానాలను సభవారు ఆమోదించారు. వారికుటుంబాలకు గాఢసానుభూతిని సభవారు వ్యక్తంచేశారు.

వారి స్మృత్యర్థం సభవారు నిముషంపాటు మౌనం పాటించారు.

సభ్యుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి ఇలా అన్నారు:

"శ్రీ పప్పూరు రామాచార్యులుగారి రచనలు యువకులను చాలా ఉత్తేజపరచినవి. ఆయనతన్నిత్ర ప్రసిద్ధికెక్కిన శ్రీ దాగ్ ఒకం బరిక చేయడంలో చాలా ప్రధాన పాత్ర వహించారు. దాని పైఆయన సంతకం చేయడం కూడా. అన్ని ప్రశాంత్యమాలతో సంబంధం పెట్టుకున్న మహావ్యక్తి రామాచార్యులు.

శ్రీ రామచార్యులు రాయలసీమకు చెందిన వ్యక్తి కాంగ్రెస్ నాయకులు. ఆయన 1955-62 వరకు శాసనసభ సభ్యులు.

శ్రీ బాపయ్య చౌదరి 1952.62 నుంచి శాసన సభ సభ్యుడు. శ్రీ వెంకటేశం మాజీ హైదరాబాద్ శాసనసభ సభ్యుడు. ఈయన గోవా విమోచనోద్యమంలో పాల్గొని, జైలుకు వెళ్ళారు. తెలంగాణా ఉద్యమంలో చురుకుగా పాల్గొని, జైలుకు వెళ్ళారు.

ఏప్రిల్ 7 వరకు రాష్ట్ర శాసనసభ

స్పీకర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24 — శాంతియుతంగా విజయవంతమైన కార్యక్రమం ప్రకారం శాసనసభ సమావేశం ఏప్రిల్ ఏడవ తేదీ వరకు వుంటుందని స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి నేడు సభలో ప్రకటించారు. సభవారు ఏప్రిల్ ఎనిమిదవ తేదీన రాజ్యసభకు అనుగుణ సభ్యులను ఎన్నుకొంటారు.

ఏప్రిల్ మూడవ తేదీవరకు సభా కార్యక్రమాన్ని కూడా స్పీకర్ ప్రకటించారు.

సంస్థా కాంగ్రెసు అధ్యక్ష పదవి

మరొక దఫా కొనసాగడానికి శ్రీ సాదిక్ అలి వైముఖ్యం

న్యూఢిల్లీ, మార్చి 24 — సంస్థా కాంగ్రెసు అధ్యక్ష పదవిలో మరొక దఫా కొనసాగడానికి శ్రీ సాదిక్ అలి నేడు తన అయిష్టాన్ని వ్యక్తం చేశారు.

1972 మార్చి 25 శనివారం
శ్రీ విరోధినామ సంవత్సర చైత్ర శుద్ధ ఏకాదశి
ఏకాదశి: రా॥ 9_14 పుష్యమి: ఉ॥ 8_32
వర్జ్యం: రా॥ 9_33 నుంచి 11_11 వరకు

1972 మార్చి 26 ఆదివారం
శ్రీ విరోధినామ సంవత్సర చైత్ర శుద్ధ ద్వాదశి
ద్వాదశి: రా॥ 8_24 ఆశ్లేష: ఉ॥ 7_42
వర్జ్యం: రా॥ 8_36 నుంచి 10_19 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

అవినీతి తగ్గడానికి దారి

మానవుని శిష్టమానవునిగా మార్చవచ్చు. సభ్యమానవునిగా మార్చవచ్చు. ఉత్తమ మానవునిగా సయితం మార్చవచ్చు. మానవాతీతునిగా మార్చడం మాత్రం సాధ్యంకాదు.

కొన్ని బలాలతోపాటు కొన్ని దౌర్బల్యాలు కూడా మానవ స్వభావంలో వున్నాయి. ఆ బలాలకు ప్రోదిచేయాలి. లేకపోతే, మానవునికి వికాసంలేదు. ఉన్నతిలేదు. ప్రగతిలేదు. కాని, ఇదే సమయంలో మానవ స్వభావంలోని దౌర్బల్యాలను విస్మరించరాదు.

వాటిని విస్మరించనప్పుడు సత్యాన్ని హరిశ్చంద్రునివలె పాటించాలని, ఆర్తరక్షణను శిబిచక్రవర్తివలె పాటించాలని, దాతృత్వాన్ని కర్ణునివలె పాటించాలని, ప్రతిజ్ఞలను భీష్మునివలె పాటించాలని చెప్పడం జరగదు. ఇట్టి లక్ష్యాలను ఇంతటి మహోన్నత శిఖరాలపై విలిపితే, వాటికి ఒక నమస్కారంచేసి, పాతదారివెంట యథాప్రకారం నడవడమే జరుగుతుంది.

ఎంతోదూరం పోవడం దేనికి? మన కాలంలోనే గాంధీజీ ప్రతి భారతీయుడు ఒక గాంధి కావాలని ఆశించాడు. కాని, చివరి జరిగింది తన దారివెంట నడిచేవారు తాను తప్ప మరిలేరని గాంధీజీ తన జీవితం చివరి ఘటంలో తెలుసుకొనడమే; తెలుసుకుని, "మరి జీవించాలన్న కోర్కె నాకు లే"దని పట్టలేని హృదయ వేదనతో పలకడమే!

మానవ స్వభావం బలాలను, దౌర్బల్యాలను సరిగా అర్థంచేసుకొనడానికి ప్రయత్నమైనా మన ప్రభుత్వ శాసనాల నిర్మాణ సందర్భంలో కానరాదు కనుకనే, శాసనాలను పాటించడంకంటె, వాటిని ఉల్లంఘించడమే ఈనాడు అధికంగా జరుగుతున్నది. ఆ శాసనాలను చేస్తున్నవారు సయితం వాటిని తరచు ఉల్లంఘిస్తున్నారు. ఇందువల్ల జాతీయ జీవితంలో నటన పెరుగుతున్నది, కపటం పెరుగుతున్నది. నానాటికి పరిస్థితులు హీనమైపోగా, నానాటికి అవి హేయమైపోగా, కల్ల నిజాన్ని త్రోసివుచ్చుతున్నది. అవినీతి నీతిని కబళిస్తున్నది.

కలిమి, లేములమధ్య ఇప్పటి దూరాన్ని తగ్గించవలసిందే. కాని, ఈ లక్ష్యసాధనకై హెచ్చు ఆదాయాలమీద నూటికి 97.75 వంతుల పన్నువేస్తే, దాన్ని ఎందరు చెల్లిస్తారు? తక్కినవారిమాట విడిచిపెట్టండి ఇటి శాసనాన్ని చేసినవారిలోనైనా ఎంతమంది దాన్ని సిసలుగా పాటిస్తున్నారు?

ఇంత హెచ్చు ఆదాయపు పన్నువల్ల జరుగుతున్నది కలిమి, లేములమధ్య దూరం తగ్గడంకాదు, అది రానురాను మరింతగా పెరగడమే! కొన్ని కొన్ని సందర్భాలలో వెయి రూపాయలను అదనంగా గడించడంకంటె 30 రూపాయలను ఆదాయపు పన్ను లెక్కలలో చూపించకుండా మళ్ళపరచడమే ఎక్కువ లాభదాయకంగా వుంటున్నది. ఈ కారణానే పన్నుల ఎగవేత విపరీతంగా కొనసాగుతున్నది; ఈ కారణానే బ్లాక్‌మనీ దేశంలో కొండలాదిగా పేరుకుపోతున్నది

సరాసరి డైరెక్టు పన్నుల విచారణసంఘం (వాంఛూ కమిటీ) అంచనా ప్రకారం ఒక్క 1968_69 సంవత్సరంలోనే పన్నుల లెక్కలలో చూపించకుండా దేశం మొత్తంమీద దాచిపెట్టబడిన ఆదాయం 1400 కోట్ల రూపాయలు. దీనిపై తప్పించుకొనబడిన పన్ను 470 కోట్ల రూపాయలు. అదే సంవత్సరంలో బ్లాక్ మనీ ద్వారా జరిగిన రహస్య వ్యాపారం మొత్తం విలువ 7,000 కోట్ల రూపాయలు!

ఈ అంచనాలను ప్రశ్నించేవారైనా, అధికార ఆర్థిక వ్యవస్థకంటె బలమైన ఆర్థిక వ్యవస్థ_అనధికార ఆర్థిక వ్యవస్థ, లేదా బ్లాక్ మనీ వ్యవస్థ_ఈనాడు దేశంలో మరింత బలంగా వున్నదని వాంఛూకమిటీ వ్రాసిన మాటలను కాదనలేరు. ప్రస్తుతపు ఈ మోస పరిస్థితిని చక్కజేయ'లంటే, కనీసం దీన్ని తగ్గించాలంటే, సరాసరి ఆదాయం పన్ను గరిష్ఠ ప్రమాణం నూటికి 75 వంతులకు మించకుండా చర్యగైకొనాలని వాంఛూ కమిటీ సిఫారసు చేసింది.

ఈ సిఫారసును, అది చేసిన ఇతర సూచనలను ఆమోదించడంవల్ల ప్రభుత్వానికి ఆదాయం కొంత తగ్గినా, కొన్నేళ్ళ తర్వాత అంతకంతకు అధికాదాయం వస్తుంది. ఇంతేకాక, దేశంలో బ్లాక్‌మనీ తగ్గుతుంది. అది తెచ్చిపెడుతున్న అనర్థాలు తగ్గుతాయి ఇంతకంటె ముఖ్యంగా, అవినీతి తగ్గుతుంది.

జపాన్, పశ్చిమ జర్మనీ, యునైటెడ్ నేట్స్‌లలోనే కాక, సింహళంలో కూడా ఇటీవల ఆదాయం పన్ను గరిష్ఠ పరిమితిని తగ్గించడం జరిగింది. ఈ చర్యవల్ల ఆ దేశాలలో అప్పుడే కొన్ని సత్ఫలితాలు కానవస్తున్నాయి. అందువల్ల విజ్ఞతతో, దూరదృష్టితో వాంఛూ కమిటీ సూచనలను మన ప్రభుత్వం ఆమోదించగలదనే ఆశిస్తున్నాము.

మైసూరులో మరి 19 మంది మంత్రుల ప్రమాణస్వీకారం

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. కృష్ణకు స్థానం

బెంగళూరు, మార్చి 24 — మైసూరులో మరొక జట్టుగా నియమితులైన 19 మంది మంత్రులచేత నిన్న సాయంత్రం గవర్నర్ శ్రీ ఎం. ఎల్. మహాడియా ప్రమాణ స్వీకారం చేయించాడు. వీరిలో పదిమంది మంత్రులు. తొమ్మిదిమంది సైట్ మంత్రులు వున్నారు. వీరితో నూతన మంత్రివర్గంలో సభ్యుల సంఖ్య 22కు పెరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ డి. దేవరాజ్ ఉర్స్, ఇద్దరు మంత్రులు శ్రీ హెచ్. ఎం. చెన్నబసప్ప, శ్రీ కె. హెచ్. పాటిల్ మార్చి 20 వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు.

కొత్తగా నియమితులైన మంత్రులలో శ్రీ హెచ్. విశ్వనాథ్ ఒకరు. ఈయన పార్టీ నాయకత్వానికి పోటీచేశారు. తుదిక్షణంలో తనకు ఇవ్వజూపిన స్పీకర్ పదవిని నిరాకరించగా ఈయన మంత్రిగా నియమితులైనారు.

క్రిందటి సంవత్సరం లోకసభకు మధ్యంతరం ఎన్నికలు జరిగిన సమయంలో కాంగ్రెసులో చీలిక ముగ్గురు మాజీ మంత్రులు శ్రీ మహమ్మద్ అలీ, శ్రీ వి.ఎల్. పాటిల్, శ్రీ కె. పుట్టస్వామి కొత్త మంత్రివర్గంలో స్థానాన్ని పొందలేకపోయారు.

శ్రీ ఉర్స్, మరొక మంత్రిగా నియమితులైన శ్రీ ఎస్. ఎం. కృష్ణ రాష్ట్ర శాసన సభ్యుడు కాదు. శ్రీ కృష్ణ పార్లమెంట్ సభ్యుడు.

శ్రీ కృష్ణ పోటీని ఆపి, సమర్థుడు అని, అందుచేతనే ఆయనను మంత్రివర్గంలో చేర్చుకొన్నట్లు శ్రీ ఉర్స్ చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రివర్గంలో ఎకైక మహిళా ప్రతినిధి. ఈమె బెంగుళూరు కార్పొరేషన్ కొత్తగా సభ్యురాలు.

స్పీకర్ పదవికి కాంగ్రెసు అభ్యర్థిని

మైసూరు అసెంబ్లీ స్పీకర్ పదవికి శ్రీమతి కె. ఎస్. నాగరత్నమ్మ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెసుపార్టీ బలపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

తన మంత్రివర్గంలో స్థానం పొందిన వారందరు దేశసేవకు జీవితాన్ని అంకితం చేసినవారే కావడం తనకు గర్వకారణమని శ్రీ ఉర్స్ అన్నాడు.

సైట్ మంత్రిగా నియమితులైన శ్రీ దేవేంద్రప్ప దళవాయి జమీందారీ కొత్త మంత్రివర్గంలో నిన్న వయస్కుడు. ఈయన వయస్సు 27 సంవత్సరాలు. సహకార మంత్రి శ్రీ ఎ శంకర్ అల్వా అందరికంటె పెద్దవారు. ఈయన వయస్సు 66 సంవత్సరాలు.

మైసూరు కొత్త మంత్రివర్గ నిర్మాణం వల్ల రాజకీయ పరిశీలకులు హర్షం ప్రకటించారు. అనుభవజ్ఞులకు, విద్యావంతులైన పార్టీ కార్యకర్తలకు వృద్ధి, యువతీయువకులకు తగు ప్రాతినిధ్యం కల్పించినట్లు వారు వ్యాఖ్యానించారు.

నేషనల్ అవామీ పార్టీచే రాజ్యాంగం ముసాయిదా

న్యూఢిల్లీ, మార్చి 24 — పాకిస్తాన్‌కు శాశ్వతిక రాజ్యాంగం ముసాయిదాను నేషనల్ అవామీ పార్టీ రాజ్యాంగ కమిటి రూపొందించినట్లు శరఫుద్దీన్ పెర్జాదే 'డాన్' పత్రిక వ్రాసింది.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. పై పడిన గురుతర బాధ్యత

శ్రీ పాముల్పర్తి వెంకట నరసింహారావు తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. నాలుగున్నర కోట్ల తెలుగు ప్రజలలో శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంపై పెరిగిన ఆశలను నెరవేర్చే బాధ్యత శ్రీ నరసింహారావు స్వీకరించారు.

హైదరాబాదులో యెండలు మండుతున్నాయి. ధరలు మండిపోతున్నాయి. నీళ్ళ ఇబ్బంది యెక్కువైంది. నిత్యజీవితావసర వస్తువులు దొరక్కుండా మాయమైపోతున్నాయి. హోటళ్ళలో పెరిగిపోయిన ధరలు అరికట్టాలని విద్యార్థులు సత్యాగ్రహం, ఆందోళనలుచేసి, ఆలనా పాలనా చూసే నాయకులంతా ఎన్నికల కార్యరంగంలో చిక్కుకుపోయి, విద్యార్థుల గోడు వినలేక పోయినందున విద్యార్థుల ఆందోళన అర్థంతరంగానే ముగిసిపోయింది. అరిచే వాళ్ళు, కేకలేసే వాళ్ళు వెళ్ళిపోగానే నగరంలోని పెద్ద హోటళ్ళు యథాప్రకారం సమయాను కూలంగా రేట్లు హెచ్చించేస్తూ, గిట్టుబాటు కావడంలేదన్న సాకుతో బోజనంలో వడ్డించే పదార్థాలు కూడా క్రమక్రమంగా తగ్గించివేస్తున్నారు.

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనాయి. కొత్త సభ్యులు, కొత్త మంత్రులు. కొత్త మంత్రుల కొత్త పోస్టుపోరిమోలు...ప్రజల్లో కొత్త ఆశలు నిరాశలుగా రేకెత్తించేశారు కాంగ్రెసు నాయకులు.

"నిన్నటిదాకనేగదా పెదమాళ్ళుసేర" (దర్శనం) కుదిరదన్నసామెత గుర్తుచేశారు శాసనసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ. దేశంలోని ఉత్పత్తికి వినియోగపడే సాధన సంపత్తి యావత్తూ వ్యక్తులచేతుల్లో నుంచి తప్పించుకుని సమగ్రంగా సంఘపరమైపోయినగాని సామ్యవాదలక్ష్యం సిద్ధించదని ఆయన అన్నారు.

పెరిగి పోతున్న ఆశలు, శ్రీమతి ఇందిరా గాంధి చూపించిన కొత్తవెలుగులో ఎంతత్వరగా పోతే అంత బాగుండునన్న ఆత్రుత, కొత్తకార్లలో కొత్త జెండాలెగరేసుకుని కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారానికి బయలుదేరుతుంటే ప్రమాణ స్వీకారం జరిగే రాజభవన్ ముందు వేలాది ప్రజలు జాతీయగీతం గుమిగూడారు. ఎన్నికల అనంతరం "వేదన పెన్నిది"గా ప్రజలముందు తిరెత్తుకుని నిలబడ్డ పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయే అన్నారు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు.

శ్రీ పి.వి. నరసింహారావు రెండవ పర్యాయం ముఖ్యమంత్రిగా కొనసాగడానికి వీల్లేదంటూ అనేక కారణాలుచూపిస్తూ ఢిల్లీ వెళ్ళి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి నివేదించుకున్న ఐదుగురు నాయకులలో ఒక్కరికి తప్ప మరెవరికి కొత్త మంత్రివర్గంలో స్థానం లభించలేదు. శ్రీ టి. అంజయ్యకు మంత్రి పదవి లభించడమేకాకుండా కార్మికశాఖ కూడా లభించింది. మంత్రిపదవి లభించని వారిలో ముఖ్యుడు శ్రీ జె. చొక్కారావు.

ఒక విధంగా చెప్పుకోవాలంటే అదివరకు సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టడానికి అన్నివిధాలుగా ఎకైక లక్ష్యంతో కృషిచేసిన తెలంగాణా నాయకుడు శ్రీ చొక్కారావు. ముమ్మరంగా తెలంగాణా ఉద్యమం జరుగుతున్న రోజులలో కొందరు విద్యార్థులు శ్రీ చొక్కారావు చుట్టూరా చేరి ఆయన చేత ప్రత్యేక తెలంగాణా వాదుల వీరవినాదం "జై తెలంగాణ" అని ఒక్కమాటు అని పిందాలని విశ్వప్రయత్నం చేసి విఫలురయ్యారు. ఆయన యెంతో ఓర్పుగా వారిమధ్యనే వుండి వారికి సత్య చెప్పటానికి ప్రయత్నంచేసిన సంఘటనకు ప్రత్యక్ష సాక్షిని నేను.

ఆయన చదువుకోలేదు. ఆయనకు నాజూకుగా చెప్పటం తెలియదు. మొరటుగా కనిపిస్తాడు కూడా

హైదరాబాద్ లేఖ

కాని, శ్రీ చొక్కారావుతో సన్నిహితులకు కనిపించే ఆప్యాయత సామాన్యమైనదికాదు. ప్రాణానికిప్రాణం ఇచ్చే స్నేహం అయినది. తెలంగాణా సమస్యను సమగ్రంగా పరిశీలించడానికి ఆయన వద్ద శాస్త్రయము, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి సత్యచెప్పటానికి ఆయన చేసిన కృషి, ప్రజాసమితిని, పార్టీ ఎంతో జాగ్రత్తగా ఓర్పులో కాంగ్రెస్‌లో కలిపి శ్రీమతి ఇందిరా గాంధికి సన్నిహితులుగా చెయ్యడంలో ఆయన చూపిన దాక్షిణ్యం, సమగ్ర తెలంగాణా రాజకీయ చరిత్రలో చాలా రోజులు నిలిచిపోతాయి.

ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవడానికి చెప్పే కారణాల్లో ముఖ్యమైంది. ఆయన కొందరు కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడానికి ప్రయత్నించారని. ఓడించారని వచ్చిన ఆరోపణలు. లోగుట్టు పెరుమాళ్ళకుగాని తెలియదు.

కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడానికి ప్రతిపక్షం వారికన్న యెక్కువగా కృషిచేసిన వారు కాంగ్రెస్ వారన్నది ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆరోపణ.

రాష్ట్రంలోని రెండు పంచాల ఎనభైయేడు నియోజక వర్గాలలో పోటీలేకుండా గెలిచిన ఎనిహేడు నియోజకవర్గాలు వదలిపెడితే మిగిలిన రెండు వందల డెబ్బై నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలోను కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించడానికి కాంగ్రెస్ వారు చేసిన ప్రయత్నాలు కనవిధాలా సాగినాయి. వలసా ఆయన గెలిచివలసా అయినకని నాయకత్వానికి బలం చేకూరుతుందన్న భయంతో వలసాయన ప్రయత్నంచేసి వలసాయనను ఓడించారు. ఈ 'వలసా' వాళ్ళందరూ కాంగ్రెస్ వాళ్ళే.

ఎన్నికల యుద్ధం ముగిసింది, రాష్ట్ర రాజకీయాలలో కొత్త పుట్టుక ప్రారంభమైంది.

మంత్రివర్గం ఏర్పాటుకు శ్రీ పి. వి. నరసింహారావు ఎక్కువ సమయం తీసుకోలేదు. ఒకే ఒక్కమాట ఢిల్లీ వెళ్ళి వచ్చి యావత్తూ పూర్తిచేసుకొచ్చారు. మంత్రులుగా పదవులు పొందిన వారి జాతకాలు చాల త్వరగానే తేలిపోయాయి. జాతకాలు చెప్పేవాళ్ళకు ఈసారి గిట్టుబాటుకాలేదు. న్యూ ఎం. ఎల్. ఎ. హాస్టల్ పద్మినీకలయికమీద హనుమాండ్లు తప్పనే పద్ధతిలోనే వుంది.

పోటుపోలియో, పంపిణీకూడా త్వరగానే జరిగింది.

రాష్ట్ర ప్రజలకు శ్రీమతి ఇందిరా గాంధి చేసిన వాగ్దానాలను నెరవేర్చే బాధ్యత ముఖ్యమంత్రిగా శ్రీ పి. వి. నరసింహారావు చేబట్టారు.

కొత్త శాసనసభలో ప్రవేశించిన సభ్యులలో పెక్కుమంది వెనుకబడిన వర్గాలకు చెందినవారు, బలహీన వర్గాలకు చెందినవారు అనవారు ఇరవై నాలుగురు ఎన్నికైనారు.

ప్రతిపక్షాల బలం సంఖ్యలో చూచుకున్నప్పుడు తగ్గిపోయినా గెలిచి వచ్చిన వీళ్లను చూచినప్పుడు మాత్రం ప్రతిపక్షం గట్టి ప్రతిపక్షంగా పనిచేయ్యగలదన్న నమ్మకం బాలమందికి కలుగుతోంది.

శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ, శ్రీ పద్మం ఎల్లారెడ్డి, శ్రీ మందపాటి నాగిరెడ్డి, శ్రీ బి. రత్నసభాపతి, శ్రీ వి. కె. రావు, శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ టి. పుచ్చోత్తమరావు కలిసికట్టుగా ప్రతిపక్షంగా వ్యవహరించే అవకాశాలు బాగా కనిపిస్తున్నాయి.

దీనికితోడు కాంగ్రెస్‌లోకూడా ఎడుటి వ్యవహారాలను నిశితంగా విమర్శించే వర్గంకూడా ఒకటి ఇప్పుడిప్పుడే తయారవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. వీరిలో ముఖ్యులు శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి, తదితరులు.

ఎన్నికల్లో పట్టిన ఊపుతో, వేదిని విడిచిపెట్టుకుంటూ రాష్ట్రంలో ప్రగతిని సాధించే బాధ్యతను చేబట్టిన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు ప్రధానమైన బలం శ్రీమతి ఇందిరా గాంధి ప్రజలలో రేకెత్తించిన ఉత్సాహం.

ఒకవిధంగా ఆయన రాజకీయంగా స్థిరపడ్డారు. ఆయన చెప్పుకున్నట్లు ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్న కాంగ్రెస్ శాసనసభ్యులకు ఆయన చెయ్యి గురిగిన దేదీలేదు. "అందరం కలసి ప్రజలను ప్రగతి పథంలో నడిపించగలంగదమే; శ్రీమతి గాంధి వారిలో రేకెత్తించిన ఆశలు నెరవేర్చడమే"అంటాడు ఆయన

శ్రీ నరసింహారావు చేబట్టిన బాధ్యత సామాన్యమైనదికాదు.

— సుబ్బారావు

వార్తలలోని వ్యక్తి

శ్రీ ప్రకాశ్ చంద్ర సేఠీ

ఉజ్జయిని నగరంలో ఒక ఇన్సూరెన్సు బ్రాంచి ఆఫీసులో సామాన్య ఉద్యోగంనుంచి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని అందుకొన్న శ్రీ ప్రకాశ్ చంద్ర సేఠీ ఈపదవ్యకాలంలో చిన్న, పెద్ద పెక్కు పదవులను నిర్వహించారు. ప్రధాని పనుపునలో ఒక రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకత్వాన్ని అందుకొన్న పనత ఆయనకే దక్కింది.

220 మంది సభ్యులుగల మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ తమనాయకునిగా శ్రీ సేఠీని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

రాజస్థానీలో ఝాలావాడ్ పటానీలో 1920 అక్టోబర్ 19 వ తేదీన జన్మించిన శ్రీ సేఠీ ఉజ్జయినిలోను, హోల్కార్‌లోను కాలేజి విద్య నభ్యసించి లా డిగ్రీ తీసికొన్నారు. పదవలో 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా ఆయన పాల్గొన్నారు.

1942లో అయన క్రేజ్ యూనియన్ ఉద్యమంలో చేరి పూర్వపు మధ్య భారత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైనారు. 1947లో ఉజ్జయినిలోని మాధవ్‌నగర్ వార్డు కాంగ్రెసు కమిటి అధ్యక్షుడుగా ఎన్నికైనారు. 1949 నుంచి 52 వరకు మధ్య భారత్ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడుగాను, 1951, 1954, 1957లో మూడు సార్లు ఉజ్జయిని జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగాను ఆయన పనిచేశారు. 1954_55లో మధ్యభారత్ కాంగ్రెసు కమిటీ కోశాధికారిగా వున్నారు.

1951 నుంచి ఎ.ఐ.సి.సి. సభ్యులుగావున్న శ్రీ సేఠీ కాంగ్రెసు పార్టీ తరపున ఎన్నికల కార్యక్రమం నిర్వహణను 1953 లో దీహోర్‌కు, 1954 లో పెప్యూకు, 1959 లో పెరలకు నెమ్మారు.

1961 ఫిబ్రవరిలోను, ఆ తరువాత 1965 ఏప్రిల్‌లోను రాజ్యసభకు ఎన్నికైనారు. 1967 లో ఇందోర్ నియోజకవర్గంనుంచి లోకసభకు ఎన్నికైనారు.

1962 జనవరి తొమ్మిదవ తేదీన ఆయన ఉప్కు, భారీ పరిశ్రమలశాఖలో ఉపమంత్రిగా నియమితులైనారు.

కేంద్ర మంత్రివర్గంలో పలుసార్లు నిర్వహించిన తరువాత శ్రీ ప్రకాశ్ చంద్రసేఠీ గత జనవరి 28 వ తేదీన మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకునిగా ఎన్నికైనప్పుడు కేంద్రంలో పెట్రోలియం, కెమికల్స్ శాఖను నిర్వహిస్తున్నారు.

జనవాక్యం

ఒకేసమయంలో రెండుపరీక్షలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కోర్సులకు ప్రవేశ పరీక్షలను మే నెల మూడు నాలుగు తేదీలలో ప్రకటించారు. పరీక్షలు అంటే భావలో వ్రాయవలసి వుంటుంది.

విద్యా విధానంలో ప్రభుత్వం అవసరతవక పద్ధతి వల్ల ఆంధ్రలో విద్యార్థులు మరే ఇతర రాష్ట్రంలోనూ ఉన్నత విద్యను సాగించే ప్రాప్తి లభించని ఇంటర్ విద్యార్థులకు (1970-72) తెలుగు బోధన లేకుండా పెట్టినప్పటికి సాహసంతో కూడిన కార్యక్రమానికి నేటి ఇంటర్ విద్యార్థులు అంగీకరించి వ్రాయడానికి సంకల్పించుకొని ఐ.టి.ఐ. ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు పంపుకొని వున్నారు.

ఇంటర్ బోర్డువారు ఏప్రిల్ 25 నుంచి పరీక్షలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ప్రాక్టికల్స్‌తో సహా మే 15 వ తేదీవరకు కొనసాగవచ్చు. అంటే రెండు పరీక్షలు ఒకే తేదీలో జరుగుతుంటాయి అన్నమాట.

అవలి అవకాశం లేకుండా చేసినా పోటి ప్రవేశ పరీక్షలోనైనా నెగ్గి ఉన్నత అధ్యాయానికి పోదామంటే ప్రస్తుత పరీక్ష తేదీలు మరో అవరోధంగా వచ్చాయి.

ఇంటర్ పరీక్షాధికారులు ఈ విషయాన్ని ఆలోచించి సముచిత నిర్ణయంద్వారా ఉన్నత విద్యాభ్యాసానికి ఇంటర్ విద్యార్థులకు అవకాశం కల్పించవలసినదిగా కోరుతున్నాను.

టి. ఎస్. ప్రసాదరావు.
ప్రెసిడెంటు, పేరెంట్సు అసోషియేషన్,
త్రిపురనేని నగరం, విజయవాడ.2.

మధ్యప్రదేశ్ మంత్రివర్గం ప్రమాణస్వీకారం

మంత్రి పదవికి శ్రీ ఝా నిరాకృతి

భోపాల్ మార్చి 24 — మధ్యప్రదేశ్‌లో శ్రీ పి. సి. సేఠీ నాయకత్వాన ఎదనొయిదుమందితో కూడిన మంత్రివర్గం చేత నిన్న ఉదయం ఇక్కడ రాజభవన్‌లో గవర్నర్ శ్రీ ఎస్. ఎం. నిజామ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ముఖ్యమంత్రితో పాటు నిన్న ప్రమాణ స్వీకారంచేసిన పద్దెనిమిది కాబినెట్ మంత్రులు వీరు: శ్రీఎస్ ఎం. ముస్రన్, శ్రీ వసంత్ రావు యాకి శ్రీ చంద్రప్రభాత్‌తివారీ, శ్రీ కిషోర్‌లాల్ శుక్లా.

ఈ క్రింది అయిదుగురు సైట్ మంత్రులు పదవీ స్వీకారం చేశారు. మిస్ విమలాపర్మ, శ్రీ మహమ్మద్ ఆరీఫ్‌ఖాన్, శ్రీ రాజ్ విజయ్‌ప్రతాప్‌సింగ్, డాక్టర్ తుమలాల్, శ్రీ అమ్లోఖిజెడ్, ఉప మంత్రి శ్రీదిలీప్ రావుసింగ్.

మాజీ ప్రధాన కోవలిను పార్టీ నాయకులు శ్రీ చంద్రప్రభాత్ తివారీ, శ్రీ రాజ్‌విజయ్ ప్రతాప్‌సింగ్ మంత్రులుకావడం ఇదే ప్రథమం. వీరు వింధ్యప్రాంతానికి చెందినవారు. మిగిలినవారు ఎస్సీలో ఒకప్పుడు మంత్రులుగా వున్నవారే

మాజీ ముఖ్యమంత్రి శ్రీ శ్యామచరణ్ శుక్లాకు మంత్రి పదవి ఇవ్వడానికి సంప్రదాయ ప్రకటించగా ఆయన విరాకరించినట్లు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ చంద్రసేఠీ నిన్న ప్రకటించారు.

గోవాలో బండోద్కర్ మంత్రివర్గం

పనాజీ, మార్చి 24 — మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ అధ్యక్షుడు శ్రీ దయానంద్ బాలకృష్ణ బండోద్కర్ నిన్న గోవా ముఖ్యమంత్రిగా మూడవ పర్యాయం ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన వయస్సు 61 సంవత్సరాలు.

ఇటీవల జరిగిన ఎన్నికలలో మొత్తం 30 మంది సభ్యులుగల అసెంబ్లీలో 18 స్థానాలను బండోద్కర్ పార్టీ గెలుచుకున్నది. యునైటెడ్ గోవన్స్ పార్టీకి పది, కాంగ్రెస్ ఇండిపెండెంట్లకు నొక్కస్థానం లభించాయి.

శ్రీ బండోద్కర్ చేత లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ సేన్ ప్రమాణ స్వీకారం చేయించారు. తర్వాత ఆయన మంత్రివర్గ సహచరులు ముగ్గురుకూడా పదవీ స్వీకారం చేశారు.

స్మారక తపాలా బిళ్ళలు

న్యూఢిల్లీ, మార్చి 24 — ఆదివారం నాడు జరిగే బంగ్లాదేశ్ ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బంగ్లాదేశ్ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేస్తుంది.

ధరల పెరుగుదల, అధిక వేతనాలకు ఆందోళన

1972-73 బడ్జెటువల్ల సంభవమని లోకసభలో శ్రీ బాజ్‌పాయ్ హెచ్చరిక

న్యూఢిల్లీ మార్చి 24 —

కేంద్ర ప్రభుత్వం 1972_73వసంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్‌వల్ల దేశంలో ధరలు పెరుగగలవని, తత్ఫలితంగా నిర్దిష్టమైన ఆదాయంగలవర్గాలవారు వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తారని జన సంఘం నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ నేడు లోకసభలో హెచ్చరించారు.

బడ్జెట్టుపై చర్చలో పాల్గొంటూ ఈబడ్జెట్టు దోషభూయిష్ఠమైనదని, ప్రజలను మోసగించడానికి దీర్దేశించినదని కూడా విమర్శించారు.

బడ్జెట్టులో చూపించినట్లు 183 కోట్ల రూపాయలకాగా 383 కోట్ల మేరకు ప్రజలు పన్నులు చెల్లించవలసి వుంటుందని జన సంఘం నాయకుడు పేర్కొన్నారు.

మరికొంతకాలం తరువాత ఆర్థిక శాఖ మంత్రి మరొక అనుబంధపు బడ్జెటును ప్రవేశ పెట్టగలరన్న ధృఢవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ప్రజలలో పొదుపు పెరుగుదలవల్ల అవసరమైన అభివృద్ధికార్యాన్ని ఈ బడ్జెట్ ప్రోత్సహించ జాలదని అన్నారు.

దేశ ఆర్థిక పరిస్థితిని బడ్జెట్ దృష్టిలోకి తీసుకొని లేదని కూడా శ్రీ బాజ్‌పాయ్ ఆరోపించారు.

ఇండియాకు సహాయం కొనసాగించే విషయమై అమెరికాతో రహస్యంగా చర్చలు కొనసాగుతూ వుండవచ్చునన్న భీతిని ఆయన వ్యక్తం చేశారు.

తొలుత, నిన్నటి ప్రసంగాన్ని పునఃపరిశీలనకు కొనసాగిస్తూ ప్రభుత్వం దోషభూయిష్ఠమైన విధానాన్ని అనుసరిస్తున్నందుకు విమర్శించారు.

మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని ఆయన కోరారు.

రెండు వేలకోట్ల రూపాయల వ్యయంతో రెండు వందల కొండ్ల రూపాయల వ్యయంతో బొంబాయి అందనగరాలను ఏర్పాటు చేయాలన్న పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

విదేశ ఋణాలపట్ల ప్రభుత్వ వైఖరి

లోకసభలో శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 24 — ద్రవ్యపరిస్థితిలో విదేశాల నుంచి గాక అంతర్జాతీయ ఆర్థిక సహాయక సంస్థలపైనే ఋణాల వివరయింపు ఆధారపడాలని ప్రభుత్వం భావిస్తున్నదని, అందుకు ప్రయత్నిస్తున్నదని కూడా ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు లోకసభలో ప్రకటించారు.

శ్రీ బాజ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ 1972_73 బడ్జెటులో విదేశ ఋణాలు తీసుకొనవలసిన అవశ్యకత వున్నదని, అయితే ఆశించిన ఋణాలు చేకూరిందనం సంభవమని కూడా భావించలేదని జవాబు చెప్పారు.

నగర్‌వాలా మృతిపై లోకసభలో రభస

న్యూఢిల్లీ, మార్చి 24 — నగర్‌వాలా 60 లక్షల రూపాయల మేరకు మోసం చేసిన కేసులో ముద్దాయి అయిన నగర్‌వాలా మరణంపై ప్రతిపాదించబడిన సావధాన తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించడంతో జనసంఘం, కమ్యూనిస్టు, డి. ఎం. కె. స్వతంత్ర పాతి సభ్యుల

'బెజవాడ, గోదావరుల వద్ద వరద ప్రమాద హెచ్చరిక కేంద్రాల ఏర్పాటు'

—ముఖ్యమంత్రుల కమిటీ సిఫారసులు

న్యూఢిల్లీ, మార్చి 22— తరచు వరదలు వచ్చే నదీ ప్రాంతాలలో "వరద ప్రమాద హెచ్చరిక" చేసే కేంద్రాలను ఏర్పాటు చేయాలని "వరదల—వరద నివారణ సమస్య" గురించి పరిశీలన జరిపిన మంత్రుల సంఘం సూచించింది.

ప్రస్తుతంవున్న ప్రమాద హెచ్చరికల వద్దగుర్తులను క్రమంగా అధునికం చేయాలని సూచించింది.

వరదలవల్ల అపారమైన జననష్టం, ఆస్తి నష్టానికి ప్రధాన కారణంపరిగిన వరద ప్రమాద హెచ్చరికల ఏర్పాట్లు సరిపోవడమే నని కమిటి భావించింది.

వరదలకు గురియ్యే ఏడుమంది రాష్ట్రాలలో వరద నివారణ విషయాలు పరిశీలించే మంత్రులతో ఈ సంఘం ఏర్పడింది.

ప్రస్తుతం వరద నిరోధక పథకాలకు చేసే అత్యవసరమైన వెచ్చాలను పునః పరిశీలించాలి. ఈ పథకాలన్నీ అర్హులు సగం రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో ఇవ్వాలని, మిగతా సగం ఋణంగా ఇవ్వాలని కమిటి సూచించింది.

పోతే పథకాలవల్ల లబ్దిచేసేవారి నుంచి ఏటా నెమ్మదిగా రూపంలో లెవీద్వారా రాష్ట్రాలు వసూలు చేసుకోవాలని సూచించింది.

కమిటి చైర్మన్ శ్రీ ఖేనాత్ కురిల్ ఈయన సహాయమంత్రి మరొక సభ్యుడు ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. ఎల్. రావు

1963 వరదల తర్వాత కేంద్రం ఆర్యాన ఏర్పాటైన అటు "వరద ప్రమాద హెచ్చరిక కేంద్రాల"వల్ల కలిగిన ప్రయోజనాల గురించి కమిటీ నివేదికలో ప్రస్తావించింది.

చేసిన సూచనలలో గోదావరి నది వరదల గురించి ప్రస్తావిస్తూ కమిటీ, ఆంధ్రప్రదేశ్‌లో నదీ ప్రాంతాలలో ఇట్టి హెచ్చరిక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. విజయవాడ (కృష్ణానది)వద్ద కూడా ఇటి కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించింది.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు
(హోం శాఖ)

శ్రీ సూర్యనారాయణరాజురాజాసాగి
(అటవీ శాఖ)



శ్రీ పి. నరసారెడ్డి
(మేజర్ ఇరిగేషన్)



శ్రీ టి. అంజయ్య
కార్మికశాఖ)

శ్రీమతి భవనం జయప్రద
(విద్యుచ్ఛక్తి శ్రీ సంక్షేమం)

శ్రీ కె. ప్రభాకరరెడ్డి
(రవాణా శాఖ)

శ్రీ జి. రాజారామ్
(చేనేత, సహకార నూలుమిలులు)

శ్రీభాట్టం శ్రీరామమూర్తి
(ప్రయిమరీ, సెకండరీవిద్య)

ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రివర్గంలోని మరి కొందరు సభ్యులు

38 బుల్లెట్లు, ఒక పెద్ద బాకు స్వాధీనం

రీజెంట్ పార్కు ప్రాంతాలలో జరిగిన పోలీసు సోదాలో

కలకత్తా, మార్చి 22 — 24 పరగణాల జిల్లాలోని తూర్పు పోలీసు సెక్షన్ క్రింద వున్న రీజెంట్ పార్కు ప్రాంతాలలో నిన్న చేపట్టబడిన పోలీసులు జరిపిన సోదా, 38 బుల్లెట్లు ఒక పెద్ద బాకును వశపరచుకున్నారు.

ఈ సందర్భంలో 24 మందిని నిర్బంధంలోకి తీసుకొన్నారు.

రాజ్యసభచే రైల్వే బడ్జెట్ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 22 — రాజ్యసభ నేడు 1972వ సంవత్సరపు రైల్వే అప్రోపియేషన్ బిల్లును ఆమోదించింది.

ఈ బిల్లును లోకసభ ఇంతకుముందే ఆమోదించింది.

కేంద్రప్రభుత్వ మూలధనంనుంచి (కన్వెన్షనల్ సోర్సు) 19 2-73 సంవత్సరానికి 435 74 కోట్ల రూపాయలు రైల్వేస్ ఉపసంహరించుకోడానికి అధికారం ఇచ్చారు.

విజయనగరంలో సేవాసమితి వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, మార్చి 24— స్థానిక అమరజీవి పొట్టి శ్రీరాములు సేవాసమితి అష్టాదశ వార్షికోత్సవం, మిరియాల ప్రాంగణంలో మొన్న శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన జరిగింది.

సేవా సమితి వ్యవస్థాపకులు శ్రీ వల్లభ్ వల్లి ప్రారంభోపన్యాసం చేసారు. శ్రీ జి. వి. విజయరావు ఉపన్యసించారు.

పొట్టి శ్రీరాములు జన్మదినోత్సవాన్ని కూడా సేవాసమితివారు జరిపారు ఈ సభకు మహారాజా కళాశాల విద్యార్థుల సంఘం నాయకులు శ్రీ ఎం. శ్రీనివాస మోహన్ అధ్యక్షత వహించారు.

రాత్రికి కుమారి భాగ్యలక్ష్మి కుమారి గురుజడ్రమణి నృత్యప్రదర్శనం జరిగినది.

తొలుత ఈ సేవాసమితికి ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

గౌరవ అధ్యక్షులు: శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షులు: శ్రీ జి. వి. పిడింబరావు. కార్యదర్శి: శ్రీ ఎం. వి. రావు. కోశాధికారి: శ్రీ ఎస్. కె. జగన్నాథరావు.

గిద్దలూరులో కవి సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, మార్చి 24— స్థానిక పరిషత్తు బాలురోన్నత పాఠశాల పారస్వంపూర్వ అధ్యాపక "ఉద్యంత కవి" శ్రీ పిడపర్తి జోసెఫ్‌గారికి మొన్న సన్మానం చేశారు.

పరిషత్తు జిల్లా పరిషత్తు వైస్-చైర్మన్ శ్రీ ఎం. వెంకట్రెడ్డి అధ్యక్షత వహించారు.

తెలుగు పండితులు శ్రీ పి నారాయణరావు కవిని పరిచయం చేశారు.

కవిగారు స్వయంవిరచిత "మానవయాత్ర" నుంచి కొన్ని రచనలు గానం చేశారు. అధ్యక్షులు కవిగారికి దుశ్శాలువకప్పి సత్కరించారు

ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పి జె ఆశీర్వాదం శ్రీ గుర్రం అలీ ప్రసంగించారు. సభ్యులు సమర్పించారు.

సర్వశ్రీ బి. గోపాలరావు పి నారాయణరావు, పి.హెచ్. దేవదాసు జోసెఫ్ కవితను శ్లాఘించారు.

శ్రీ జోసెఫ్ రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికయ్యే సూచన

హైదరాబాద్, మార్చి 24 — కాంగ్రెసు పక్షి సభ్యుడు శ్రీ నూతలపాటి జోసెఫ్ శ్రీ హెచ్. లక్ష్మయ్యగారి మృతివల్ల రాజ్యసభలో ఏర్పడిన ఖాళీకి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు రాష్ట్ర శాసనసభ కార్యదర్శి ఈ ఎన్నిక జరుగుతుంది శ్రీ జోసెఫ్ పోటీ లేకుండా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు.

పొదిలిలో సినీ థియేటరుకు ప్రారంభోత్సవం

పొదిలి, మార్చి 24— ఒంగోలు జిల్లా పొదిలిలో సుమారు మూడున్నరలక్షల రూపాయల అప్పుతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర సినీ థియేటరుకు జిల్లా కలెక్టరు శ్రీ కె. రుద్రయ్య ప్రారంభోత్సవం చేశారు

సమితి ప్రెసిడెంటు శ్రీ ఎస్ కాశిరెడ్డి తదితరసభ్యులతో కార్యక్రమం ముగిసినది.

పాకిస్తాన్ ప్రజలకు చైనా సమర్థన

ప్రధాని చౌఎన్-లై సందేశం

టోక్యో, మార్చి 22 — దురాక్రమణకు వ్యతిరేకంగా పాకిస్తానీ ప్రజలు జరిపే పోరాటానికి చైనా పూర్తిగా మద్దతు ఇస్తుందని చైనా ప్రధాని చౌ ఎన్-లై పాకిస్తాన్ ప్రెసిడెంటు భుట్టోకు చెప్పినట్లు పీకింగ్ రేడియో నుండి తెలియజేసింది.

పాకిస్తాన్ జాతీయ దినోత్సవం సందర్భంగా నేడు పంపించిన సందేశంలో చౌ పై హామీ యిచ్చినట్లు "సిన్హువా" వార్తాసంస్థ తెలియజేసింది

స్వయం నిర్ణయ హక్కుకోసం కాశ్మీర్ ప్రజలు జరుపుతున్న పోరాటాన్ని కూడా తమ దేశం సమర్థిస్తుందని చైనా ప్రధాని అన్నారు.

సైగాన్‌నుంచి హానోయ్‌కి పర్యవేక్షకసంఘం ఆఫీసు తరలించే ఆలోచన

—రాజ్యసభలో మంత్రి శ్రీ స్వర్ణసింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 24 —

సైగాన్‌లోగల అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం ప్రధాన కార్యాలయాన్ని హానోయ్‌కి తరలించే ఆలోచన ప్రభుత్వానికి కలదని, అయితే ఇంతవరకు నిర్దిష్టమైన నిర్ణయం ఏమీ గైకొనలేదని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

దక్షిణ వియత్నాం కనుక అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలోని భారత ప్రతినిధి వర్గం ప్రతిరోజు తిప్పేస్థితులు. విదేశీయ పూర్వకమైన విధానాలను కొనసాగిస్తూనే వున్నట్లయితే అందువల్ల "మనకో ఆ దేశానికి గల సంబంధాలు దెబ్బతింటాయని ఆయన స్పష్టంచేశారు

శ్రీ దయాభాయ్ పటేల్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ అలా అన్నారు

ఇండియా జాతీయ ప్రయోజనాలను, వియత్నాంలో నిరుద్యోగ పరిస్థితులను దృష్టిలో వుంచుకొనే ఉత్తర వియత్నాంతో దౌత్య సంబంధాలను రాయబార స్థాయికి పెంచాలని ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

శ్రీ కె పి పండా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెబుతూ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం కార్యాలయాన్ని సైగాన్ నుంచి హానోయ్‌కి మార్చే అవకాశంకూడా ప్రభుత్వ పరిశీలనలో కలదని. అయితే ఈ విషయంలో కడపటి నిర్ణయం ఏమి గైకొనలేదని అన్నారు.

దక్షిణవియత్నాం ప్రభుత్వం ఇండియా వల్ల వ్యతిరేకమైన పనులు చెస్తున్న దృష్ట్యా దక్షిణ వియత్నాంలో విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? అని అడుగగా "ఇప్పుడప్పుడే ఆలోచించేది లేదు" అని శ్రీ స్వర్ణసింగ్ తెలియజేశారు.

అయితే రెండు దేశాలలోను రాయబారులు వుండితీరాల్సి దానిపై గుర్తింపు అవసరపడి లేదు

తైవాన్ సమస్య

తైవాన్‌లో బలమైన ప్రభుత్వం వున్నా ఇంతకాలం తైవాన్ ఎడుకు గుర్తింపులేదని డాక్టర్ భాయ్‌మహావీర్ అడిగారు.

ఒక తైవాన్ తేగాక మొత్తంకమ్యూనిస్టు చైనాకుకూడా తనదే చట్టబద్ధమైన ప్రభుత్వమని తైవాన్ చెప్పుకొంటున్నదని, అయితే కమ్యూనిస్టు చైనానే ఇండియా గుర్తించిందని శ్రీ స్వర్ణసింగ్ బదులు చెప్పారు.

రెండు చైనాలు వున్నాయని, తైవాన్ గాని, పీకింగ్ గాని ఎన్నడూ ప్రకటించలేదని. ఏది నిజమైన చైనాయో నిర్ణయించడం మన వంతు అని, మన వైఖరి స్పష్టంగానే వున్నదని విదేశ వ్యవహారాల మంత్రి తెలియజేశారు.

కేంద్ర మంత్రివర్గం పునర్నిర్మాణం వార్త

కేవలం ఊహాగానమని శ్రీ సి.సుబ్రహ్మణ్యం ప్రకటన

మదురై, మార్చి 24 — కేంద్ర మంత్రి వర్గం పునర్నిర్మాణం గురించి పత్రికలలో వచ్చిన వార్తలను కేంద్ర మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం ఖండించారు.

ఇవి కేవలం "ఊహాగానం, వదంతి" మాత్రమేనని ఆయన అన్నారు.

అటి వార్తలకు ఎట్టి ఆధారాలు లేవని కూడా ఆయన చెప్పారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం మదురై, రామనాథ్ జిల్లాలలో మూడు రోజుల పర్యటనకు వేడిక్కడకు వచ్చారు.

తైవాన్ పరిస్థితి

తైవాన్‌లో బలమైన ప్రభుత్వం వున్నా ఇంతకాలం తైవాన్ ఎడుకు గుర్తింపులేదని డాక్టర్ భాయ్‌మహావీర్ అడిగారు.

ఒక తైవాన్ తేగాక మొత్తంకమ్యూనిస్టు చైనాకుకూడా తనదే చట్టబద్ధమైన ప్రభుత్వమని తైవాన్ చెప్పుకొంటున్నదని, అయితే కమ్యూనిస్టు చైనానే ఇండియా గుర్తించిందని శ్రీ స్వర్ణసింగ్ బదులు చెప్పారు.

రెండు చైనాలు వున్నాయని, తైవాన్ గాని, పీకింగ్ గాని ఎన్నడూ ప్రకటించలేదని. ఏది నిజమైన చైనాయో నిర్ణయించడం మన వంతు అని, మన వైఖరి స్పష్టంగానే వున్నదని విదేశ వ్యవహారాల మంత్రి తెలియజేశారు.

జర్మన్ ఒలింపిక్ చిత్రకళా పోటీలు

వెల్లటూరు బాలునికి ద్వితీయ బహుమతి

వెల్లటూరు, మార్చి 24— 1972 ఒలింపిక్ అటల పోటీల సందర్భంలో వాయిస్ ఆఫ్ జర్మనీ సంస్థ నిర్వహించిన బాలలచిత్రకళ పోటీలో గుంటూరుజిల్లా రేపల్లెకాలూకా వెల్లటూరు నవరంగ్ చిత్రకళాపాఠశాల తరపున పంపిన చిత్రములలో చిరంజీవి కె. రమణయ్యరావు వేసిన "హాకీ స్టిక్".అను వర్ణచిత్రమునకు ద్వితీయ బహుమతి లభించింది ఈ అంతర్జాతీయ పోటీ 16 నుంచి 25 సంవత్సరాలలోపువారికి "నా అభిమానపు ఆట" అను విషయముపైన జరిగినది. అదా లాడు లయోలా కాలేజిలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుచున్నాడు.

"హైదరాబాదు రేస్ క్లబ్ వ్యాపారసంస్థ కాదు"

లేబర్ ఇన్‌స్పెక్టర్ పెట్టిన కేసు కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, మార్చి 24— హైదరాబాద్ రేస్ క్లబ్ దుకాణాలు వ్యాపార వాణిజ్య సంస్థల చట్టంక్రింద ఒక సంస్థగా నమోదుచేయడానికి వీలులేదని వ్యాపారం లేక వాణిజ్యం నిర్వహణకోసం ఇది ఏర్పాటు కాలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ రాష్ట్ర హైకోర్టు విన్న తీర్పు చెప్పింది

దుకాణాలు ఎస్టాబ్లిష్‌మెంట్ల చట్టం క్రింద వారి పేరులు రిజిస్టరీ చేయలేదని ఆరోపిస్తూ లేబర్ ఇన్‌స్పెక్టరీ రేస్ క్లబ్బుకు వ్యతిరేకంగా దాఖలుచేసిన క్రిమినల్ కేసును హైకోర్టు కొట్టివేస్తూ చెప్పిన తీర్పులో ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

రేస్ క్లబ్ గుర్రపుపందెములు ద్వారా సమకూరే ఆదాయాన్ని ప్రజాహిత సంస్థలకు విరాళం ఇస్తున్నదనీ, పందెములకు ఉపయోగించే అశ్వాలకుగల (పోనీల మరియు) శాస్త్రీయ పద్ధతులలో పెంచి వాటికి తగినంత శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుని కృషిచేస్తున్నదని న్యాయమూర్తి శ్రీ పి వి కృష్ణారావు తీర్పులో పేర్కొన్నారు. టాకీలు, గుర్రపుస్వారీ చేసేవారు అశ్వములు వృత్తిగా స్వీకరించిన వ్యక్తులని, వారికి దీనిలో జీవనోపాధిగా వున్నవారికి వారి వృత్తికి తగు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి హైదరాబాదు రేస్ క్లబ్ కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు క్లబ్ చేస్తున్న కృషి ఒక వాణిజ్యానికిగాని లేక ఒక వ్యాపారానికిగాని పరిమితమై వుండలేదని లాభార్జన కోసం ఇది ఏర్పాటు అయినట్లు తోచడంలేదని న్యాయమూర్తి శ్రీ కృష్ణారావు తీర్పులో పేర్కొన్నారు.

అనంతపురంలో అగ్నిప్రమాదం

లక్ష రూపాయల ఆస్తి నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24— అనంతపురంలోని వాణిజ్య స్థలిలో గత బుధవారం సంభవించిన అగ్నిప్రమాదంలో రెండువేల కార్మికుల ఇండు దగ్ధమయ్యాయి

ప్రమాదంలో 450 పూరిండు కాలిపోయినట్టు తెలుస్తున్నది. అయితే ప్రాణనష్టం జరుగలేదు.

లక్ష రూపాయల ఆస్తి నష్టమైనట్లు అందనా.

అగ్నిప్రమాద బాధితులకు స్థానికులు రెవిన్యూ అధికారులు సహాయ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు.

సబ్‌మెరైన్ దళం పటిష్ఠతకు తగు చర్యలు

లోకసభలో మంత్రి శ్రీ వి. సి. శుక్లా ప్రకటన

అయితే, అణు జలాంతర్గాములను సంపాదించే సంకల్పం ప్రభుత్వానికి లేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 24 —

భారత నౌకాదళంలో జలాంతర్గాముల విభాగాన్ని పటిష్టం చేయడానికి చర్యలు గైకొంటున్నట్లు రక్షణోత్పత్తిశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ ప్రసన్నభాయి మెహతా ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన పోరాటంలో జలాంతర్గాములు కడు సమర్థంగా పని చేసి శత్రువులకు భారతీయ తీరానికి చేరకుండా చేయగలిగినవని ఆయన అన్నారు.

భారత నౌకాదళం ఎన్ని జలాంతర్గాములు వున్నది వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. (అట్లు జలాంతర్గాములు కలవని అందరికి తెలిసిన విషయమే).

భారత నౌకాదళం సంపాదించిన జలాంతర్గాముల నిర్వహణకు దేశంలోని కొంత మంది భారతీయులకు శిక్షణ జరుపుకున్నట్లు మరొక ప్రశ్నకు శ్రీ శుక్లా బదులు చెప్పారు.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రశ్నకు మంత్రి సమాధానంచెబుతూ జలాంతర్గాములలో పనిచేస్తున్న సిబ్బందికి తమ వుద్యోగ పరిణతులపట్ల ఆందోళనలేదని తెలియచేశారు.

అరబ్ దేశాలవారికిగూడా భారతీయులతో పాటు శిక్షణ గరపుతున్నారా? అలా శిక్షణ గరిపితే భద్రతకు ముప్పుకాదా? అని శ్రీ ఎ. వి. బాజ్‌పాయ్ ప్రశ్నించారు.

తనకు తెలిసినంతవరకు ఇతర దేశాల ఉద్యోగులకు ఇండియాలో శిక్షణ గరపడం లేదని శ్రీ శుక్లా చెప్పారు. ఇందులకు శిక్షణ పొందడం కల్పించడంలో దేశ భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వబడుతుందని ఆయన పేర్కొన్నారు

అణు జలాంతర్గాములను సంపాదించే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని శ్రీ వి.డి. రాజ ప్రశ్నకు శ్రీ శుక్లా బదులు చెప్పారు.

ప్రభుత్వ రంగంలోని సంస్థలకు 3.4 కోట్ల మేరకు నష్టాలు

ప్రభుత్వ రంగంలోని సంస్థలకు 1970-71 లో 3.4 కోట్ల రూపాయలమేరకు నష్టం వాటిలినట్లు రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ కె. అరి గజేశ్ నేడు లోకసభలో చెప్పారు. 1969-70 లో ఆ సంస్థలకు 4.9 కోట్ల నష్టం వాటిల్లినదని ఆయన తెలియజేశారు.

శ్రీ పూర్ణచంద్ర వర్మ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ప్రభుత్వ రంగంలోని 97 సంస్థలలో 1970-71 నాటికి మొత్తం పెట్టుబడి 4262 కోట్లుఅని చెప్పారు. ఇందులో 50 సంస్థలలో 74.915కోట్ల రూపాయల మేరకు లాభం వచ్చినదని. అంతకు ముందు సంవత్సరం 48 సంస్థలకు 70.97 కోట్ల మేరకు లాభం వచ్చినదని శ్రీ గజేశ్ వివరించారు

37 సంస్థలకు 78.29 కోట్ల మేరకు నష్టం వచ్చింది తరుగుదలకు 188 కోట్లు. వడ్డీల చెల్లింపుకు 126కోట్లు, పన్నులకు 23 కోట్లు తీసివేసిన తరువాత 3.45కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లినట్లు మంత్రి చెప్పారు కొన్ని సంస్థలు నివేదికలు ప్రకటించనట్లు కూడా శ్రీ గజేశ్ వివరించారు.

"ఆడిట్‌ను జాతీయంచేసే సంకల్పంలేదు"

ఆడిట్‌ను జాతీయంచేసే ప్రతిపాదన ఏదీలేదని కంపెనీ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ వేదవ్యాస దాసు వేడి లోకసభలో చెప్పారు అయితే ఆడిట్ రోటేషన్ పద్ధతిలో నూర్వాడానికి కంపెనీల చట్టానికి కొన్ని సవరణలు చేసే ప్రతిపాదన కలదని ఆయనన్నారు.

రైతులకు నష్టపరిహారం

గత డిసెంబరులో పాకిస్తానితో యుద్ధం జరిగిన కాలంలో రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి పంజాబ్ రాజస్థాన్ జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలకు 1.21 కోట్ల మంజూరు చేసినట్లు రాజ్యసభ ఉపమంత్రి వెల్లడించారు.

భారత సాయుధ దళాల శక్తి సామర్థ్యాలు

ఇండో-పాకిస్తాన్ యుద్ధం ముగిసిన తరువాత భారతీయ సాయుధదళాల శక్తిసామర్థ్యాలను గురించి అంచనా వేయడం జరిగిందని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు లోకసభలో చెప్పారు.

ఒక ప్రశ్నకు ఆయన బదులు చెబుతూ ఏప్రిల్ నాలో పాలు వున్న పక్షంలో వాటిని పరిష్కరించుకోవడానికి అవసరమైన చర్యలు గైకొన్నట్లు కూడా వివరించారు

బంగ్లాదేశ్‌కు బొగ్గు ఎగుమతి

బంగ్లాదేశ్‌కు బొగ్గుఎగుమతి చేయడానికి గల అవకాశాలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లుంటారాజ్యసభలో శ్రీ కల్యాణసుందరం ప్రశ్నకు విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ సమాధానం చెప్పారు,

1970-71 సంవత్సరపు పరిపాలన నివేదిక

రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, మార్చి 24 — 1970-71 సంవత్సరపు పరిపాలనా నివేదికను అది ప్రకటించిన వెంటనే సభవారి ముందుంచుతామని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో హామీ ఇచ్చారు.

1969-70 సంవత్సరపు పరిపాలనా నివేదిక అవసరంగా వస్తుంది చేయవలసిన శ్రీ పి వి కె. రావు ఫిర్యాదు చేసిన దానికి ముఖ్యమంత్రి ఈ హామీ ఇచ్చారు నిర్ణీత కాలంలోగా పరిపాలనా నివేదికను సభవారికి ప్రభుత్వం అందజేయాల్సిన బాధ్యత వున్నప్పటికీ, అలస్యం జరగడంవల్ల శ్రీ పి.వి. కె. రావు ఫిర్యాదు చేశారు.

1969-70 సంవత్సరపు పరిపాలనా నివేదికను అసెంబ్లీ లైబ్రరీయన్‌కు గత సంవత్సరం పంపించడం జరిగిందని దాని ప్రకటించడంలో ఆలస్యం జరగలేదని, పంపకంలో ఆలస్యం జరిగివుండవచ్చునని ముఖ్యమంత్రి చెప్పారు.

లెజిస్లేటివ్ హౌస్‌కమిటీ వసతి సౌకర్యం కలిగిందనందున కొత్తగా ఎన్నికైన సభ్యులలో ఎక్కువమంది ఎక్కువదూరాలు చెలించి హాస్టళ్లలో ఉండవలసి వచ్చినదని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ టి. వెంకటేశం నేడు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.

సభ్యులు కాని వారు పెక్కుమంది సంవత్సరాల తరబడిగా క్వార్టర్లు ఆక్రమించుకొని ఉంటున్నారని ఇందులో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎం. శ్రీ వాసుదేవరెడ్డి కూడా ఫిర్యాదు చేశారు వారిని ఖాళీ చేయించవలసిన కొత్త సభ్యులకు క్వార్టర్లు కేటాయించవలసి వస్తుందని చూపుతున్నారని ఆయన అన్నారు

ఆ విషయం పరిశీలిస్తామని స్పీకర్ వాగ్దానం చేశారు.

రాయదుర్గం సహకార మార్కెటింగ్ సొసైటీలో లక్ష దుర్వినియోగం

శాసన మండలిలో మంత్రి శ్రీ సుబ్బారావు వెల్లడి

హైదరాబాద్, మార్చి 24 — రాయదుర్గం సహకార మార్కెటింగ్ సొసైటీలో సుమారు ఒక లక్ష రూపాయల దుర్వినియోగమైన రెండు సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని సహకార శాఖ మంత్రి శ్రీ బద్దం సుబ్బారావు నేడు శాసనమండలిలో చెప్పారు.

శ్రీ నారాయణం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు ఆ సొసైటీ ఇంకా పనిచేస్తున్నదని మంత్రి చెప్పగా, ఆ సొసైటికి దాదాపాం క్రితమే రాజీనామా వేసినట్లు శ్రీ నారాయణం చెప్పారు.

శాసనమండలిలో రిజర్వేషన్లు

కావలి, మార్చి 24— నెల్లూరు జిల్లా కావలి రాజకీయపక్షాల సమితివారి సమితి నాటకాలు, నాటికలు ఏకపాత్రాభినయం పోటీలు వచ్చే జూన్ మొదటి వారంలో జరుగుతాయి

పోటీలలో పాల్గొనదలచిన సమితివారు తమ దరఖాస్తులను వచ్చేనెల 30 వ తేదీలోగా పంపవలసివున్నది

రేపలె లో రిజర్వేషన్లు

రేపలె, మార్చి 24 — ఇక్కడి చంద్రమౌళి భవన ప్రాంగణంలో 26 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ వీరరాఘవయ్య అధ్యక్షతన త్రిపురనేని రామస్వామి వర్ధంతి సభ జరుగుతుంది. పెక్కుమంది ప్రముఖులు ప్రసంగిస్తారు.

వివిధ రాష్ట్రాలలో "రాజకీయ హత్యలు"

నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజ్యసభలో ప్రతిపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 22 —

దేశంలో పలుచోట్ల జరుగుతున్న "రాజకీయ హత్యలను" నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేడు రాజ్యసభలో ప్రతిపక్షాల సభ్యులు కోరారు.

సమస్యను కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా లవనెత్తారు వీహోర్ అసెంబ్లీ సభ్యుని హత్య ప్రస్తావించారు

జనసంఘ్ సభ్యుడు శ్రీ ఎస్ ప్రకాశ్ మాట్లాడుతూ రాజస్థాన్‌లో ధోల్‌పూర్‌లో కూడా ఇలాంటి హత్యే జరిగిందని చెప్పారు.

శ్రీ గుప్తా మంత్రుల అభియోగాలతో ఏకీభవిస్తూ కొనసాగిస్తూ సభ్యుడు శ్రీ గౌరీ ముకర్జీ పాత కాంగ్రెసు సభ్యుడు శ్రీ నవలకిషోర్ ఇటీ దురంతాల వల్ల ఉదాసీనత ఏర్పడిందని. కఠినంగా నేరస్తులను శిక్షించాలని కోరారు.

పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ ఓమ్‌మెహతా సమాధానమిస్తూ. శాంతి భద్రతల సమస్య రాష్ట్రం సమస్య అని, ఇప్పుడు రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వాలు ఏర్పడినాయని అన్నారు.

పై ఉదంతాల గురించి రాష్ట్రాలనుంచి సమాచారం సేకరించడానికి కేంద్రం ప్రయత్నించగలదని శ్రీ మెహతా హామీయిచ్చారు.

స్వతంత్ర పార్టీకి శ్రీ సి. వి. సిద్దయ్యమూర్తి రాజీనామా

చిత్తూరు మార్చి 24 — స్వతంత్ర పార్టీ ఎన్నికల్పుటినుంచి పార్టీలో ప్రముఖ పాత్ర వహిస్తున్న శ్రీ సి. వి. సిద్దయ్యమూర్తి 15 వ తేదీనుంచి పార్టీనుంచి విరమించుకొన్నట్టు జిల్లా రాష్ట్ర నాయకులకు తెలియచేశారు.

తాను పార్టీనుంచి విరమణ చేయడానికి కారణాలను ఆయన తెలుపుతూ వారి అభ్యర్థిగా నాలుగుసార్లు ఎన్నికలలో నిలబడినప్పటికి వారి సహకారం లేకపోవడంతో పార్టీకి తాను భారంగా వున్నానని నలందడం, పార్టీ పెరగంపోవడం ప్రజలలో పార్టీపట్ల మద్దతు క్షీణించడం ప్రతిపక్షస్థానాలు అని ఇటీవల ఒక ప్రకటనతో వివరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీపండిత నెహ్రూ కాంగ్రెసు నిర్మాణాత్మకమైన అభ్యుదయ ఎత్తికా దారిద్ర్య నిర్మూలనా కార్యక్రమాల పాలన కృషికి తోడ్పడుతూ సేవ చేయడానికి తాను నిర్ణయించుకొన్నట్టు శ్రీ సిద్దయ్యమూర్తి తెలిపారు.

డాక్టరు చల్లా సుబ్బారాయుడు సేవలు

పాయకరావుపేట రోటరీ సభలో ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, మార్చి 24 — స్థానిక రోటరీ సంస్థ నిర్వహిస్తున్న ఉచిత కుష్ఠురోగుల చికిత్సా కేంద్రం 11 వ వార్షికోత్సవం ఇటీవల పాయకరావుపేట కుష్ఠురోగ చికిత్సా కేంద్రం ఆవరణంలో జరిగినది. సభకు ప్రెసిడెంటు శ్రీ దాసరి గవర్రాజు అధ్యక్షత వహించారు.

అనీయాలో రోటరీ సంస్థ నిర్వహిస్తున్న కుష్ఠురోగుల చికిత్సా కేంద్రం ఇదొక్కటేనని అంటూ. దానిలో స్వార్థంగా చేపట్టేస్తున్న డాక్టరు రొటేరియ చల్లా సుబ్బారాయుడును అధ్యక్షులు అభినందించారు

చికిత్సా కేంద్రంలో సుమారు పుష్పకుంటున్నవారు మనుషులు రెండు వేలమంది వున్నారు.

శ్రీ కాపుల వెంకటరావు. డాక్టరు సుబ్బారాయుడు సేవల

కావలి పురపాలక సంఘము

ఫైనల్ నోటిఫికేషన్

(ఖాయపరచబడినది)

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83 వ సెక్షన్ ప్రకారము ప్రకటింపబడిన ఖాయపరచిన నోటిఫికేషను

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షన్ 81 ననుసరించియు 1. G. O. M. S. 41 తే 25-1-68. 2. G. O. M. S 617 M. A. తే 13-8-69 3. G O M. S. 18 M. A. తే 12-1-70 మరియు G. O. M. S. 293 M. A. 18-4-70 తేదీల ననుసరించి కావలి మునిసిపల్ కౌన్సిలువారు కావలి మునిసిపల్ ఎరియాలో ఈ దిగువ షెడ్యూల్సులో వివరించిన ప్రకారము తే 1-4-72 నుండి అస్తి పన్ను వగైరా విధించుటకు కౌన్సిల్‌వారు తే 31-1-72 గల తీర్మానము నెం. 302 దు అమోదించినారు. పదవ కౌన్సిల్‌వారి ఆమోదముమేరకు పదవ విధింపును గురించి 11.2.72 తేదిగల "ఆంధ్రజ్యోతి" దిన పత్రికలో ఎడవ పేజీనందు ప్రకటింపబడినది. మరియు పదవ ప్రకటనలు కావలి మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డులో మున్నూ, విలేజి చావడిలను, ఇతర ముఖ్య ప్రభుత్వ కార్యాలయములలోను ప్రకటింపబడినవి. ఈ తే 9-2-72 దేన దంఢోరా మూలకముగా తెలియపరచబడినది. పదవ ప్రకటనలో పదవ విధింపును గురించి అక్షేపణలుగాని, అభ్యంతరములు గాని వున్నయెడల పదవ ప్రకటన ప్రకటించిన తేదీ లగాయతు 30 (ముప్పది) రోజులలో వ్రాతమూలకముగా మునిసిపల్ కౌన్సిల్‌వారికి లేదా మునిసిపల్ కమిషనర్‌గార్కిగాని తెలుపుకొనవచ్చునని, తదుపరి వచ్చు ఎట్టి అక్షేపణలు, అభ్యంతరములు పరిశీలింపబడవలయును. పన్ను విధించు ఖాయపరచబడునవియు తెలుపబడినది.

పదవ ప్రకటించిన నోటిఫికేషను ప్రకారము విడ్డుయించిన మున్నది రోజులలో ఎట్టి అక్షేపణలుగాని, అభ్యంతరములు గాని కౌన్సిల్‌వారికిగాని, కమిషనరుగార్కిగాని రాలేదు. పదవ విషయములు వివరించుచు పదవ నోటీసికేషనును ఖాయపరచుటకుగాను కౌన్సిల్ మీటింగ్‌లో నుంచబడినది. పదవ కౌన్సిల్ మీటింగులో తే 17-3-72 ది గల తీర్మానము నెం 327 దు పదవ అస్తి పన్ను వగైరా విధింపు రేట్లు ఈ దిగువ వివరించిన షెడ్యూల్సు ప్రకారము తే 1.4.72నే నుండి అమలులోనికి వచ్చునట్లు ఖాయపరచినారు. కావున తే 1.4.72 నుండి అమలులోనికి వచ్చును.

షెడ్యూల్సు

భవనములపై విధించు ఆస్తి పన్ను

షెడ్యూలు 1:-1965వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షన్ 85 (2) (ఏ) ననుసరించి యజమానుల ఆధీనములో నున్న కట్టడము మరియు కట్టడముల క్రమించియున్న మరియు ననుసరించియున్న స్థలములపై మూలధనము విలువపై అర్ధ సంవత్సర ఆస్తి పన్ను యీ షెడ్యూలులో నమోదుపరచిన విధముగా తే 1.4.72 నుండి విధింపబడును. మూలధనము విలువపై విధింపబడు ఆస్తిపన్ను రేట్లు ఖాతము అర్ధ సంవత్సరమునకు:-

క్ర. నెం.	యూనిట్ దసవు విలువ (గ్రేడులు)	సాధారణ పనులకు పన్ను	మంచినీటి పరవరా పనులకు పన్ను	మురుగునీటి కాల్వ పనులకు పన్ను	పాయిఖానా పరిశుభ్రత పనులకు పన్ను	దీపపు పన్ను	మొత్తము నూటికి
		రూ. పై	రూ. పై	రూ. పై	రూ. పై	రూ. పై	రూ. పై
1.	కాపిటల్ విలువ రు 1 00 నుండి రు10000 వరకు,	0.20	0.05	0.05	0.05	0.05	0.40
2.	కాపిటల్ విలువ రు10001 నుండి రు25000 వరకు.	0.30	0.05	0.05	0.05	0.05	0.50
3.	కాపిటల్ విలువ రు25001 పైబడిన కట్టడములకు.	0.45	0.05	0.05	0.05	0.05	0.65

పై ఆస్తి పన్నుపై 1 శాతము విద్యాపన్ను అదనముగా విధింపబడును. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీ చట్టము 1960 సెక్షను 20 ప్రకారము ఆస్తిపన్నులో ప్రతి రూపాయకు 0.04 (నాలుగు పైసలు) చొప్పున గ్రంథాలయ పన్ను, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాల చట్టము (Surcharge on Property) 1958 సెక్షను 3 ప్రకారము సర్ ఛార్జీయున్ను అదనముగా విధింపబడును.

షెడ్యూలు 2 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షను 85 (2) (బి) ననుసరించి అద్దెకివ్వబడిన కట్టడములు, కట్టడములచే ఆక్రమించుటకు గాని మరియు ననుసరించియున్న భూములపై పంట పండుగ ననుసరించి ఆస్తి పన్ను యీ షెడ్యూలులో నమోదుపరచిన విధముగా 1-4-72 తేదీనుండి ప్రతి అర్ధ సంవత్సరమునకు విధింపబడును.

అద్దె విలువపై విధింపబడు ఆస్తి పన్ను రేట్లు ఖాతము అర్ధ సంవత్సరమునకు :—

క్ర. నెం.	అద్దె విలువ సంవత్సరము నకు గ్రేడులు	సాధారణ పనులకు పన్ను రూపాయలు	మంచినీటి పరవరాను కాలువపనులకు పన్ను రూపాయలు	మురికినీటి కాలువ పనులకు పన్ను రూపాయలు	పాయిఖానా పరిశుభ్రత పనులకు పన్ను రూపాయలు	దీపపు పన్ను రూపాయలు	మొత్తము నూటికి రూపాయలు
1.	రు 1.00 నుండి రు 600 వరకు	6	1	1	1	1	10
2.	రు 601 నుండి రు 1200 వరకు	7	1	1	1	1	11
3.	రు 1201 నుండి రు 2400 వరకు	8	1	1	1	1	12
4.	రు 2401 నుండి రు 3600 వరకు	9	1	1	1	1	13
5.	రు 3601 నుండి రు 4800 వరకు	10	1	1	1	1	14
6.	రు 4801 పైబడినవాటికి	11	1	1	1	1	15

పై ఆస్తిపన్నుపై 1 శాతము విద్యాపన్ను అదనముగా విధింపబడును. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీ చట్టము 1960 సెక్షను 20 ప్రకారము ఆస్తిపన్నులో ప్రతి రూపాయకు 0-04 (నాలుగు పైసలు) చొప్పున గ్రంథాలయ పన్ను, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాల చట్టము (Surcharge on Property) 1958 సెక్షను 3 ప్రకారము సర్ ఛార్జీయున్ను అదనముగా విధింపబడును.

షెడ్యూలు 3: ఖాళీ స్థలములపై విధించు ఆస్తిపన్నును ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములో ని సెక్షను 85(3) ననుసరించి కట్టడములచేత క్రమించుటకుండిన మరియు ననుసరించియున్న భూములు వ్యవసాయమునకు ఉపయోగించు భూములు మినహా ఖాళీస్థలముల మూలధనపు విలువపై (Capital value) ఆస్తిపన్నును అర్ధసంవత్సరమునకు ఈ షెడ్యూలులో నమోదు చేయబడిన విధముగా తేదీ 1-4-72 నుండి అర్ధ సంవత్సరమునకు విధింపబడును.

క్ర. నెం.	కాంపోనెంట్ పార్టుల వివరములు	1.4.72 తేదీ నుండి అమలులోనికివచ్చు మూలధనపు విలువపై అర్ధ సంవత్సరమునకు పన్ను ఖాతము	మూలధనపు విలువపై ప్రస్తుత పన్ను సంవత్సరమునకు వచ్చు ఖాతము
1.	సాధారణ పనులకు పన్ను	రు. 0 30	రు. 0-60
2.	మంచినీటి పరవరా పనులకు పన్ను	0-05	0.10
3.	మురికినీటి కాలువ పనులకు పన్ను	0.05	0.10
4	పాయిఖానా పరిశుభ్రత పనులకు పన్ను	0-05	0-10
5.	దీపపు పన్ను	0.05	0-10
	మొత్తం	0-50	1-00

పై ఆస్తి పన్నుపై 1 శాతము విద్యా పన్ను అదనముగా విధింపబడును. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీ చట్టము 1960 సెక్షను 20 ప్రకారము ఆస్తిపన్నులో ప్రతి రూపాయకు 0-04 (నాలుగు పైసలు) చొప్పున గ్రంథాలయపు పన్ను ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాల చట్టము (Surcharge On Property) 1958 సెక్షను 3 ప్రకారము సర్ ఛార్జీయున్ను అదనముగా విధింపబడును.

మినహాయింపు

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షను 88 (5) ప్రకారం ఏ కట్టడము లేక స్థలము విలువ రు 4,00 మూలధనపు విలువకు మించని మదింపు గల కట్టడములు లేక రు 18.00 అర్ధ సంవత్సర వాటగ విలువకు మించని మదింపుగల కట్టడములు పన్ను మినహాయింపబడును. అయితే, అట్టి మినహాయింపు పదవ అసామికి వర్తించుటకు ఎలాటి ఇతర స్వంత కట్టడములు గాని లేక స్థలములుగాని లేక వృత్తి పన్ను చెల్లింపవలసినవాడుగా గాని లేక ఆదాయపు పన్నును చెల్లింపవట్టివాడుగా గాని అయి వుండవలెను.

షెడ్యూలు 4: 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము యొక్క సెక్షను 85 (4) ననుసరించి మరియు పదవ చట్టము క్రింద ప్రభుత్వము వారి మెమో 6103H1/65-23 M A. తే. 11-8-68 ది ననుసరించి మునిసిపల్ ఏరియాలోని వ్యవసాయ భూములపై ఈ క్రింద నుదహరించిన విధముగా పన్ను విధింపబడును.

వ్యవసాయము చేయు భూములపై కట్టే శిస్తు మొత్తములపై అర్ధ సంవత్సరమునకు నూటికి విధింపబడు పన్ను రేటు.

క్ర. నెం.	పన్ను వివరము	నూటికి అర్ధ సంవత్సరమునకు విధింపబడు పన్ను రేటు రూ
1.	సాధారణ పనులకు పన్ను	4
2.	మంచినీటి పరవరా పనులకు పన్ను	1
3.	మురుగునీటి కాలువ పనులకు పన్ను	1
4.	పాయిఖానా పరిశుభ్రత పనులకు పన్ను	1
5.	దీపపు పన్ను	1
	మొత్తం	8

ఆంధ్ర పబ్లిక్ లైబ్రరీ చట్టము 1960 సెక్షను 20 ప్రకారము పై అన్ని తరగతులపై ప్రతి రూపాయకు 0-04 (నాలుగు పైసలు) చొప్పున గ్రంథాలయపు పన్ను, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాల చట్టము (Surcharge on Property) 1958 సెక్షను 3 ప్రకారము సర్ ఛార్జీయున్ను అదనముగా విధింపబడును. పై పన్నుపై 1 శాతము విద్యాపన్ను అదనముగా విధింపబడును.

మునిసిపల్ ఆఫీసు, కావలి,
తే 18.3.72.

(సం) కె. ఆంజనేయులు,
కమిషనరు.
కావలి మునిసిపాలిటీ.

తణుకులో కవి సమ్మేళనం

గ్రంథాలయం ఆధ్వర్యాన

తణుకు, మార్చి 24— నిన్న గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థవారి స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమకారులు, సభ్యుల ఆధ్వర్యాన సరోజిని ఉగాది కవి సమ్మేళనం జరిగినది. పరిషత్ తణుకు మునిసిఫ్ మేజస్ట్రేటు శ్రీ జి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

"సాహిత్యపరిషత్ శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు కవి సమ్మేళనను ప్రారంభించారు. పెక్కుమంది ప్రముఖకవి-పండితులు గోష్ఠిలో పాల్గొన్నారు. శ్రీ కె. వి. ఎస్, ఆచార్యులు వందన సమర్పణం చేశారు.

పలాస

పలాస, మార్చి 24— కాశీబుగ్గ సమితి పబ్లిక్ రిలేషన్సు విభాగం వారి రాష్ట్ర ఆధ్వర్యాన ఉగాదినాడు సమితి ప్రాంతంలో వి కవుల సమ్మేళనం స్థానిక పంచాయతీ కార్యాలయం మీటింగు హాలులో జరిగినది. బ్లాక్ అసిస్టెంటు పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ డి. కృష్ణకుమార్‌బాబు స్వాగతం పలికారు. పలాస పంచాయతీ సర్పంచ్ శ్రీ డి. ఎల్. రాజు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్రహ్మణ్యశర్మ ఉపన్యసించారు. శ్రీయుతులు కె. చంద్రశేఖర్, జ్ఞానానంద, డాక్టర్ పి. మురళీ మోహనరావు, కింతలి కృష్ణమూర్తి, శ్రీ పి. వి. రామారావు తమ రచనలను వినిపించారు.

పార్వతీపురం

పార్వతీపురం, మార్చి 24— ఉగాది పాయంత్రం ఇక్కడి నోముల అప్పారావు భజన సమాజ మందిరంలో సాహిత్య గోష్ఠి జరిగినది.

కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం, మార్చి 24 — ఇక్కడ ఇటీవల హోంగార్డ ఉపశ్రీ అవరణలో కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ కె. కాశీం పీరా స్వాగతం పలికారు. సభాధ్యక్షులు విద్వాన్ గొల్లపల్లి వానుదేవశాస్త్రి ప్రసంగించారు.

శ్రీ జి. నరసింహారెడ్డి కూడా మాట్లాడిన పిదప సర్వశ్రీ జి తిప్పన్న, గొల్లపల్లి శేషశాస్త్రి, ఇంద్రమోళి, పి. గోపాలరెడ్డి తమ స్వీయకవితలను గానం చేశారు. శ్రీ ఎస్. దేవరాజులు వందన సమర్పణంతో సభ విజయవంతంగా ముగిసినది.

కొవ్వూరు రోటరీక్లబ్బు వార్షికోత్సవం

కొవ్వూరు మార్చి 24 — నిన్న గోదావరి జిల్లా కొవ్వూరు రోటరీ క్లబ్బు వార్షికోత్సవం శ్రీ సిహెచ్ ఎస్. వి. రమణారావు అధ్యక్షతన మొన్న జరిగినది.

క్లబ్బు కార్యదర్శి, ఆంధ్రసుగర్స్ ప్లాంట్ మేనేజరు శ్రీ బి. లక్ష్మణస్వామి నివేదికను సమర్పించారు.

శ్రీ ఎం. సత్యనారాయణరావు, శ్రీ ఆర్. సూర్యనారాయణ క్లబ్బు కార్యక్రమాలను సమీక్షించారు.

శ్రీ శ్రీనివాస శాస్త్రులవారు "బంగారు సంకెళ్ళు" నాటికను ప్రదర్శించారు. శ్రీ ఎం. శ్రీరాములు వందన సమర్పణతో సభ విజయవంతంగా ముగిసినది.

కొత్తగూడెంలో పారిశ్రామిక వేత్తల సంఘం ఏర్పాటు

కొత్తగూడెం, మార్చి 24 — ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లని పారిశ్రామికవేత్తలు మొన్న సమావేశమై కొత్తగూడెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ పారిశ్రామికవేత్తల సంఘాన్ని స్థాపించారు.

శ్రీ చిత్తలూరి సూర్యనారాయణ-ప్రెసిడెంటు, శ్రీ కె. రాజారావు ఉపాధ్యక్షులు, శ్రీ సిహెచ్. వెంకటసుబ్బయ్య-కార్యదర్శి, శ్రీ సి. డి. పాహే-సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. ఎ. గఫరీఖాన్-కోశాధికారిగా ఎన్నికయారు.

శ్రీయుతులు దారా రామసరసింహం, టి వెంకటేశ్వరరావు, జి. నరసింహారావు, ఇజ్జ. వై. శ్రీరంగరాజు కార్యవర్గ సభ్యులు.

భైరవునిపలి సర్పంచ్ ఎన్నిక

గోగినేపల్లి, మార్చి 24 — ఖమ్మం సమితికి చెందిన భైరవునిపల్లి పంచాయతీకి సర్పంచ్‌గా శ్రీ వి. వేంకట సుబ్బయ్యగారు మొన్న కొత్తగా ఎన్నికయ్యారు.

గత సర్పంచ్ రాజీనామా చేయడంచేత ఈ ఖాళీ ఏర్పడినది.

ఢిల్లీతోసహా 12రాష్ట్రాలలో రాజ్యసభకు ఎన్నికలు

44 స్థానాలకు ఏప్రిల్ 8వ తేదీన జరపాలని రాష్ట్రపతి ఉత్తరువు

న్యూఢిల్లీ, మార్చి 22— పన్నెండు రాష్ట్రాలనుంచి, కేంద్రపాలితప్రాంతమైన ఢిల్లీ నుంచి రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు జరపవలసిందని రాష్ట్రపతి నేడు ఉత్తరువు జారీ చేశారు.

మొత్తం 44 స్థానాలకు ఏప్రిల్ 8 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

మరి నాలుగు రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్రాలలో ద్వైవార్షిక ఎన్నికలు ఏప్రిల్ 1 వ తేదీతో పూర్తి అవుతాయి.

ఈ పన్నెండు రాష్ట్రాలలోను, ఢిల్లీలోను ఎన్నికల కార్యక్రమం ఈ విధంగా ఉంటుందని ఆ ఉత్తరువులో తెలియజేశారు.

నామినేషన్లకు ఆఖరి రోజు మార్చి 29, పరిశీలన మార్చి 30, ఉపసంహరణకు ఆఖరి రోజు ఏప్రిల్ 1, పోలింగ్ ఏప్రిల్ 8.

ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, ఎన్నుకోవలసిన సభ్యుల సంఖ్య.

ఆంధ్రప్రదేశ్-6, అస్సామ్-3, బీహార్-7 గుజరాత్-4, హరియానా-2, హిమాచల్ ప్రదేశ్-1, మధ్యప్రదేశ్-5, మణిపూర్-1, మేఘాలయ-4, పంజాబ్-2, రాజస్థాన్-3, పశ్చిమ బెంగాల్-5, ఢిల్లీ-1.

రాజ్‌నారాయణ్‌కు పాత కాంగ్రెస్ సమర్థన

ఉత్తరప్రదేశ్ లెజిస్లేటర్‌లో తమిళనాడు ఓటును తిరుగుబాటు సోదరిని అభ్యర్థి శ్రీ రాజ్ నారాయణ్‌కు రాజ్యసభ ఎన్నికలలో వేయడానికి పాత కాంగ్రెసు నిర్ణయించింది.

పార్లమెంటరీ బోర్డు సమావేశం అనంతరం పార్టీ ప్రతినిధి ఒకరు నేటి నాయంత్రం ఈ విషయం చెప్పారు. పాత కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ బనారసీదాస్ పోటీ చేస్తున్నారు.

మార్చి 25 న కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలో అభ్యర్థుల ఎన్నికకు కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు మార్చి 25 న సమావేశం కానున్నది.

అసెంబ్లీ ఎన్నికల తరువాత అధికారం స్వీకరించిన కాంగ్రెసు మంత్రివర్గాలు అనుసరించవలసిన మార్గదర్శక సూత్రాలను కూడా బోర్డు చర్చించవచ్చు.

భీమవరం రోటరి క్లబ్బు సేవలకు ప్రశంసలు

భీమవరం, మార్చి 24—స్థానిక రోటరీ క్లబ్బుకు మొన్న ధార్మికతను బహూకరిస్తూ నాగపూరులో డిస్ట్రిక్టు గవర్నరు శ్రీ వి. శ్రీనివాస్ భీమవరం క్లబ్బును స్థాపించి కొన్నినెల అయినప్పటికి పేద ప్రజలకుచేయవలసిన పరవరా, మందుల పరవరా కార్యక్రమాలను పాటించినందుకు అభినందించారు.

అతిథులకు శ్రీ ఎం. సత్యనారాయణరావు స్వాగతం పలికారు. శ్రీ జి.ఎస్. రామభద్రరాజు అధ్యక్షతవహించారు. నూతన సంస్థకు శ్రీ వి ఎస్.ఆర్. ఆంజనేయులు స్వాగతం పలికారు.

ముఖ్య అతిథి సబ్-కలెక్టరు శ్రీ టి. వి. ఆనందకుమార్ ఈ సంస్థ రెడ్‌క్రాసుతో కలిసిపనిచేస్తున్న కృషికి అభినందించారు.

శ్రీ రంగనాథాచారి వందనాలను తదివారు, శ్రీయుతులు ఉమామహేశ్వరరావు, రమణారావు సుబ్బారావు ప్రసంగించారు. డాక్టరు వి. కృష్ణారావు వందన సమర్పణంచారు.

చీరాలలో పొట్టి శ్రీరాములు జయంతి

చీరాల, మార్చి 24 — అమరజీవి పొట్టి శ్రీరాములు 72 వ జయంతి మొన్న స్థానిక సంస్కృతి సమితి ఆధ్వర్యాన జరిగినది.

"వైశ్యరత్న" శ్రీ పూజూరి ఉపేంద్ర గుప్త సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కె. కోటేశ్వరగుప్త శ్రీరాములు జీవితాన్ని వివరించారు. శ్రీ వి. సూర్యప్రకాశరావు సభ్యులను తదివారు.

కాలేజీ, హైస్కూలు విద్యార్థులకు జరిగిన డిబేటింగ్‌లో గెలిచిన విద్యార్థులకు శ్రీ కొత్త వెంకయ్య బహుమతులను పంచారు.

యుద్ధవీరులకు సన్మానం

కాకినాడలో ఆఫీసర్స్ క్లబ్బు ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 24— బంగ్లాదేశ్ యుద్ధంలో పాల్గొన్న కెఎస్ నూర్యనారాయణ, గ్రూప్కాప్టన్ మంతెన అర్జున నరసింహరాజు, సర్వింగ్ స్క్వాడ్రన్ లీడర్ విజయ్ జాన్ విక్టర్, లాన్స్ నాయక్ ఎ. సత్యనారాయణ రాజు, సిపాయి రాజేంద్ర దాజులను ఆఫీసర్స్‌క్లబ్‌వారు సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. మాలకొండయ్య అధ్యక్షత వహించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ టి. రాజారావు సభికులను స్వాగతం చెప్పారు.

దేశ సమగ్రతకోసం, సామాన్యపౌరుడు పరిరక్షణకోసం ప్రాణాలు దారపోయడానికి సిద్ధపడ్డ ఈమీసులజాతికీర్తిశిఖరులకు అభినందన శ్రీ మాకొండయ్య పేర్కొన్నారు. గొప్పవి సూచకంగా ఈ వీరసైనికులను ఆఫీసర్స్ క్లబ్‌లో సభ్యులుగా స్వీకరించారు. క్లబ్ తరపున సభాపతి కార్యదర్శి శ్రీ జి. రామకృష్ణయ్య సైనికులను సన్మానించారు. కలెక్టర్ పి. ఎ. శ్రీ జె. గిరీగ్లాని ప్రసంగించారు.

కెఎస్ నూర్యనారాయణ, లాన్స్‌నాయక్ సత్యనారాయణరాజు వారి అనుభవాలను వివరించారు.

యుద్ధంలో మరణించిన సైనికుల కుటుంబాలకు సాధ్యమైనంత సహాయం చేయడం జరుగుతున్నదని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో మొదటిసారిగా మృతవీరుల స్మారక చిహ్నాన్ని నెలకొల్పడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు.

శ్రీ టి. రాజారావు వందన సమర్పణం చేశారు.

కాకినాడలో ఆంధ్ర బ్యాంకి ఉద్యోగుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 24— ఆంధ్ర బ్యాంకి మేనేజిమెంటు అవాస్తవికమైన, కఠిన వైఖరి అవలంబిస్తున్నదన్న ఆరోపణతో ఇక్కడి ఆంధ్ర బ్యాంకి ఉద్యోగులందరు మార్చి తొమ్మిదవ తేదీనుంచి సమ్మె చేస్తున్నందువల్ల, వర్తకులకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది.

ఆంధ్ర బ్యాంకి ఉద్యోగుల సమ్మె

అనపర్తి, మార్చి 24— తూర్పు గోదావరిజిల్లా అనపర్తి, ద్వారపూడి, చిక్కవోలు, రాయవరంలలో ఆంధ్రబ్యాంకి సిబ్బంది నిన్న పూర్తిగా విధులనేశారు.

దీని కారణంగా స్థానిక వ్యాపారస్థులు, ఖాతాదారులు చాలా అసౌకర్యాలకు, నష్టాలకు గురవుతున్నారు.

మార్కాపురం వద్ద ఆచూకీ లేని శవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, మార్చి 24— పట్టణానికి ఒకటిన్నర మైళ్ళ దూరాన గుండ్లకమ్మ నది సమీపాన ఆచూకీ తెలియని పురుషుని శవం బోర్లగిలపడి వున్నది. ఈ చుట్టుప్రక్కల ప్రజలు వెళ్ళిచూడగా, ఈ ప్రాంతం మనిషి కాదని తేలినది.

శవం సుమారు 30సంవత్సరాల ప్రాయం కలిగివుంటాడని, కొద్ది నలుపుగా, పొట్టగా వుంటాడని, లాల్చీ, పంచె ధరించి వున్నాడని తెలిసింది.

పోలీసులు శవ పరీక్ష చేయించిన పిదప అంత్యక్రియలను జరిపించారు.

భారత శిక్షాస్మృతి స్థానే కొత్త బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 22— శిక్షాస్మృతి 1898 స్థానే కొత్తబిల్లు ప్రవేశ పెట్టే ఏర్పాటు ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉందని డిప్యూటి హోంమంత్రి శ్రీ ఎఫ్ హెచ్. మొహసిన్ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

విజయవాడలో బ్యాంకి ఉద్యోగులు 2 గంటలపాటు సమ్మె

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 22— ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకి ఎంప్లాయీస్ ఫెడరేషనుకు చెందిన బ్యాంకి ఉద్యోగులు నేటి మధ్యాహ్నం 12 గంటలనుంచి రెండు గంటలవరకు ఆంధ్రబ్యాంకి, సిండికేట్ బ్యాంకి మేనేజిమెంట్లు "కార్మిక వ్యతిరేక వైఖరికి" నిరసనగా సమ్మె చేశారు.

అనంతరం స్టేట్ బ్యాంకి కేంద్ర కార్యాలయం, ఆంధ్ర బ్యాంకి కేంద్ర కార్యాలయాలవద్ద ప్రదర్శనలు జరిపి, సభలను నిర్వహించారు.

హైదరాబాద్ సర్కిల్ స్టేట్ బ్యాంకి స్టాఫ్ యూనియన్ సిబ్బంది యావత్తూ నేడు పనిలో పాల్గొన్నారు.

ఉదయం పది గంటలనుంచి 12 గంటల వరకు పనిటౌన్ స్టేట్ బ్యాంకిలో పనిని అదికంగా నిర్వహించడం జరిగిందని ఆ తరువాత కొంతమంది సిబ్బంది సమ్మెలో పాల్గొనడంవల్ల పని కొంతవరకు కుంటుపడిందని స్టేట్ బ్యాంకి ఎజంటు తెలియజేశారు.

బిల్స్ రైల్వే రసీదులకు సంబంధించినంత వరకు పనిలో ఏ విధమైన ఆటంకం జరగకుండా చర్యలుతీసుకుంటున్నామని అన్నారు. గతంలో విలంబిపోయిన పని యావత్తూ పూర్తి అయ్యేవరకు "క్లీయరెన్స్" కార్యక్రమాన్ని చేపట్టలేమని బ్యాంకి ఎజంట్ తెలియచేశారు.

గుంటూరు

గుంటూరు, మార్చి 22— ఆంధ్ర బ్యాంకిలో ఉద్యోగులు బైఠాయింపు సమ్మె ప్రారంభించి నేటితో 14 రోజులైంది. ఈ సమ్మెలో అన్ని బ్యాంకులలోని ఉద్యోగులు, స్టేట్ బ్యాంకి ఉద్యోగులు మినహా, నేడు ఆంధ్రబ్యాంకి ఉద్యోగులపట్ల వారు భూతిగా రెండుగంటలపాటు సమ్మె చేశారు.

సమ్మెలో పాల్గొనడంకు ఇద్దరు ఆఫీసర్లను మేనేజిమెంటు తొలగించింది. రెండు బ్రాంచీలు పనిచేయడంలేదు. ప్రధాన బ్రాంచి, అరండల్ పేట బ్రాంచీలు హైదరాబాద్ నుంచి వచ్చిన అదనపు సిబ్బందితో పని చేస్తున్నాయి. కొరిటిపాడు, బ్రాడీపేట బ్రాంచీలు కూడా పనిచేస్తున్నాయి. అయితే, పని ఆలస్యంగా జరుగుతున్నది.

జాతీయపక్షాలు శ్రీ జి. వి. రత్నయ్య, బ్యాంకి ఉద్యోగులతో చర్చలు జరిపారు. ప్రజలకు తోడ్పడవలసిందని ఆయన కోరారు.

భీమవరంలో కుటుంబ నియంత్రణ గురించి కవితాగోష్ఠి

భీమవరం, మార్చి 24—జిల్లా కుటుంబ నియంత్రణ శాఖ ఆధ్వర్యాన గత ఆదివారం నుంచి ఇక్కడి నిర్వహిస్తున్న ట్యూటెకమీ శిబిరం విజయవంతంగా సమాప్తమయిన సందర్భంగా మొన్న వ్యవసాయ సంఘం భవనంలో శ్రీ ముంగిగాల నేతు మాధవస్వామి అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగినది. జిల్లా మాస్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరు శ్రీ ఎస్. వి. రంగాదాస్యుడు స్వాగతం పలికారు.

సర్వశ్రీ దిరంజీవి వేంకట సూర్యనారాయణరాజు, పట్టిధిరాజు సుబ్రహ్మణ్యం, మంగళంపల్లి సూర్యనారాయణ, ఆర్. కె. మొగసాలి, అంగీనేని సత్యనారాయణరాజు, గుమ్మడిపూడి సుబ్బారావు కె.రామకృష్ణమూర్తి, కె. వి. శేషాచార్యులు, బి. ఎస్. పూర్ణేశ్వరరావు, కెంపరాల ప్రభాకర సుబ్రహ్మణ్యం స్వీయ కవితలను వినిపించారు.

కుమారి కుర్వపల్లి వ్యాసాన్ని చదివినది.

గోష్ఠిలో పాల్గొన్న కవులను జిల్లా మెడికల్ ఆఫీసరు వ్యామి పానింగ్ శాఖవారి తరపున డాక్టరు రామకృష్ణారావు సన్మానించారు.

జిల్లా ఎక్సైజ్ ఆఫీసరు శ్రీ స్వామి కుటుంబ నియంత్రణలో ఈ జిల్లాకు భీమవరం తాలూకా ప్రథమ స్థానం అలంకరించినదని, ఈ క్యాంపులో 504 ట్యూబెక్టమీ ఆపరేషన్లు నాలుగు నెలల క్రితం జరిపిన క్యాంపులో వెయ్యికి పైగా ఆపరేషన్లు జరిగాయని వెల్లడించారు.

డాక్టరు పద్మావతి కుమారి కుర్వపల్లను అభినందించి సన్మానించారు.

కాలికట్ విశ్వవిద్యాలయం

ఆంధ్ర స్నాతకోత్సవం మార్చి 20వ తేదీన జరిగినప్పుడు మొత్తం 1065 మంది డిగ్రీలను తీసికొన్నట్టు కోడికోడ్ వార్త.

యువజనోత్సవాలు

కాకినాడలో ఆంధ్ర యువజన సంఘం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, మార్చి 24— ఆంధ్ర యువజన సంఘం ఆధ్వర్యాన ఈ నెల 26 నుండి 28 వరకు జరుగనున్న యువజనోత్సవాలకు సంబంధించి ఆదివారం ఉదయం 10 గంటలకు ఇక్కడి పిఠాపురం రోడ్డులో ఉన్న సంఘ కార్యాలయంలో సమావేశం జరుగుతుందని సంఘ కార్యదర్శి శ్రీ జి. రామచంద్రరావు తెలియచేశారు.

శ్రీ పప్పూరి రామాచార్యులు అస్తమయం

అనంతపురం, మార్చి 22— ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ పప్పూరి రామాచార్యులు గత రాత్రి మృతిచెందారు.

ఆయన వయస్సు 78 సంవత్సరాలు.

స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖపాత్ర వహించారు. అనేకసార్లు జైలుకేగి అనుభవించారు.

ఆయన సాహిత్య పరిచయకుడు. తెలుగు భాషాభివృద్ధికి కృషిచేశారు.

శ్రీ రామాచార్యులకు భార్య, ముగ్గురు కుమారులు, ఎనిమిదు కుమార్తెలు, 28 మంది మనుమలు వున్నారు.

శ్రీ రామాచార్యులు అనంతపురంలోనే 1898 లో జన్మించారు. పట్టభద్రులయి పిదప న్యాయ

కేరళనుంచి యూరప్ దేశాలకు యువతుల సరఫరా

లండన్, మార్చి 24— కేరళ నుంచి యూరప్ దేశాలకు క్రైస్తవ మత ప్రబోధన నిమిత్తం యువతులను పంపించడం తిరిగి కొనసాగుతున్నట్లు బి.బి.సి. నిన్న రాత్రి బయటపెట్టింది.

"ఇరవై నాలు గంటలు" అన్ని పేరి విజన్ కార్యక్రమాన్ని ప్రసారం చేసింది.

కొట్టాయం సమీపంలోని నిర్మల ఇన్స్టిట్యూట్‌కు చెందిన ఫాదర్ పుతెనపుర నడుపుతున్న ఒక సంస్థద్వారా మూడు నెలల క్రితం ఎనిమిదిమంది యువతులు ఉత్తర ఇటలీలోని పైసాకు పంపబడినట్లు ఆ కార్యక్రమంలో వెల్లడైంది.

పైసాలోని బి.బి.సి. విలేకరి సమాచారం ప్రకారం ఆ ఎనిమిదిమంది పైసాలోని కాన్వెంట్‌లో చేరారు.

యువతులు కొచ్చిన్ నుంచి బొంబాయి, అక్కడ నుంచి బెంగుళూరు, ఏథెన్సుమీదుగా పైసాచేరారని, వారెక్కడకు వెడుతున్నారో గమనించకుండా చేయడానికే దొంకతిరుగుడు ప్రయాణం జరిగినట్లు ఆ విలేకరి పేర్కొన్నారు.

టెలివిజన్‌లో ఒక ఫొటో ప్రసారమైంది. అందులో నలుగురు యువతులు స్థానిక మత బోధకురాండ్రతో కలసి వున్నట్లువుంది.

ఆ విలేకరి యువతులతో ఇంటర్వ్యూ కావాలని కోరాడుగాని కాన్వెంట్ మదరీ సుపీరియర్ అంగీకరించలేదు. అయితే పట్టు వదలనని ఆ విలేకరి కాన్వెంట్‌కు ఎదురుగా వున్న భవనంలోకి వెళ్ళి ఒక దాలిక (ఎనిమిదిమంది కేరళ దాలికలలో ఒకామె)ను ఫొటో తీశాడు.

కాన్వెంట్ పైఅంతస్తులోని కిటికీని నీళ్ళతో ఆ దాలిక కడుగుతున్నట్లు ఆ ఫొటోలో వుంది.



సోమవారంనాడు గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుచేత, ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిచేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం

మెకాంగ్ డెల్టా పట్టణంపై కమ్యూనిస్టు సైనికుల దాడి

28 మంది పౌరుల మృతి

సైగాన్, మార్చి 24— జాతీయ విమోచన సంఘటన గెరిల్లాలు మెకాంగ్ డెల్టా పట్టణాన్ని ముట్టడించి 28 మంది ప్రజలను చంపివేసినట్లు, సైనిక కుటుంబాలు వుండే ఒక పేటను దగ్ధం చేసినట్లు నిన్న ఇక్కడి సైనిక వర్గాలవారు చెప్పారు.

సైగాన్‌కు దక్షిణంగా 64 కిలోమీటర్ల దూరంలోవున్న ట్రక్‌కియాంగ్ అనే పట్టణంలో తొమ్మిదిమంది మరణించారు. వీరిలో ముగ్గురు పిల్లలు. మరి 20 మంది గాయపడినారు.

కియన్‌హోవా రాష్ట్రంలోని పట్టణంపై దాడిచేసినప్పుడు గెరిల్లాలు తొమ్మిదిమంది మరణించారు.

దక్షిణ వియత్నాంలో ఉత్తరాది రాష్ట్రమైన ఖ్వాంగ్‌త్రి రాష్ట్రంలో ఒక విమానాశ్రయంపై గెరిల్లాలు దాడిచేసినట్లు సైనిక ప్రకటనలో పేర్కొన్నారు.

అయితే, ఆ దాడులలో ఎవరికీ ఎట్టినష్టాలు సంభవించలేదు.

20 మంది హనోయ్ సైనికుల మృతి

దక్షిణ వియత్నాం, కంబోడియా, లావోస్‌ల హద్దులు అయిన ట్రైపరిహద్దు ప్రదేశంలో జరిగిన పోరాటంలో 20 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించినట్లు సైగాన్ అధికారులు ప్రకటించారు.

కడచిన వారంలో ఉత్తర వియత్నాం జాతీయవిమోచన సంఘటన సైనికులకు గత ఆరు నెలలలోను ఎన్నడూ సంభవించనంత ఎక్కువనష్టాలు సంభవించినట్లు సైగాన్ ప్రతిదిన ఒకటి చెప్పాడు.

కంబోడియా, దక్షిణవియత్నాంలో ఇటీవల జరిగిన పోరాటాలలో దక్షిణవియత్నాం విమోచనసంఘటన సైనికులుగాని, హనోయ్ సైనికులుగాని 7791 మంది మరణించినట్లు సైగాన్ సైనికాధికారులు చెప్పారు.

బ్రిటన్‌లో 2310 కోట్ల రూపాయల మేరకు పన్నుల తగ్గింపు

1972-73 సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదన

లండన్, మార్చి 24 — దేశంలో పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యూరోపియన్ కామన్ మార్కెట్‌లో ప్రవేశించడానికి ప్రయత్నంగా బ్రిటన్ ఆధునిక కాలంలో ఎన్నడూలేనంత అమితంగా పన్నులలో కోత విధిస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.

ఆర్థిక శాఖా మంత్రి ఆంథోనీ బార్బర్ కామన్స్ సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టగానే సభలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసినాయి.

1972-73 ఆర్థిక సంవత్సరంలో రెండు వేల 310 కోట్ల రూపాయలమేరకు పన్నులను తగ్గించాడు.

అంతర్జాతీయ బాలల ఆర్టు ఎగ్జిబిషన్

న్యూఢిల్లీ, మార్చి 24— అంతర్జాతీయ బాలల ఆర్టు ఎగ్జిబిషన్‌కు విదేశ వ్యవహారాల శాఖమంత్రి శ్రీస్వరణ్‌సింగ్ మొన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.



జామారబ్‌లో
12 చురుకుగా పనిచేసే ఔషధములు
చేరియున్నవి. జలుబుకు
పగైరాలకు జామా అయిల్
జామా ఇన్హేలర్ వాడండి.

అమర్ శోభా
95, సైదాపేట్ హైరోడ్, పి.బి.
మద్రాసు-3. ఫోన్: 33482

జలుబులు, తలనొప్పులు, దెబ్బలు, శరీరంలో అక్కడక్కడ పోటు మరియు నొప్పులను శీఘ్రంగా ఉపశమింపజేస్తుంది. జామారబ్ ఎక్కువగా వాడవలసినది, అవసర, అది పొడుపైనదిగూడా

EP

చైనా అణుబాంబు ప్రయోగానికి రష్యా నిరసన

మాస్కో, మార్చి 24— ఈ నెల 18 వ తేదీన చైనా అణు బాంబును వాతావరణలో ప్రేల్చి జరిపిన పరీక్షలకు రష్యా మొదటి సారిగా మొన్న నిరసన తెలియజేసింది.

సోవియెట్ సైన్సు అకాడమీ నిరసన తెలియజేసింది.

రెండు దేశాల సరిహద్దులో గల సింకియాంగ్ దగ్గర అణు పరీక్ష జరిగింది.

చైనా అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని ఉల్లంఘించిందని కజగస్తాన్‌లోని సైన్సు అకాడమీ ఆరోపించింది.

"బంగ్లాదేశ్‌లో భారత సైన్యం ఏమాత్రం లేదు"

స్వార్థపరవర్గాలు దుర్బుద్ధితో అసత్యప్రచారం చేస్తున్నట్టు ఢాకా ప్రభుత్వం స్పష్టీకరణ

రాజ్యాంగ నిర్ణయసభ ఏర్పాటుకు ప్రెసిడెంట్ ఉత్తర్వు

ఢాకా, మార్చి 24—

భారత సైనికదళాలు ఇంకా బంగ్లాదేశ్ నుంచి వైదొలగలేదని, ఇంకా కొన్ని ప్రాంతాలలో పనిచేస్తున్నాయంటూ స్వార్థపర వర్గాలు జరుపుతున్న ప్రచారం "కొంపెతనంతో, దుర్బుద్ధితో" కూడుకొనివుందని బంగ్లాదేశ్ ప్రభుత్వం నిన్న వ్యాఖ్యానించింది.

భారతీయ సైన్యాలు ఇంకా బంగ్లాదేశ్ స్వతంత్ర ప్రాంతాలలో వున్నాయంటూ అమెరికన్ పత్రికలు, రేడియోలు చేసిన వ్యాఖ్యానాలను ప్రస్తావిస్తూ బంగ్లా ప్రభుత్వం అలా విమర్శించింది.

అమెరికన్ పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా నిరాధారమైనవని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది.

బంగ్లాదేశ్ నుంచి ఇండియా ఇంకా తన సైన్యాన్ని ఉపసంహరించలేదన్న అవత్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ దృష్టితో స్వార్థపర వర్గాలు దుష్ప్రచారం చేస్తున్నాయని భారత రాయబార కార్యాలయం ప్రతినిధి పేర్కొన్నాడు.

బంగ్లాదేశ్ రాజ్యాంగ నిర్ణయ సభ ఉత్తర్వు విడుదల

బంగ్లాదేశ్ రాజ్యాంగ నిర్ణయసభ పని చేయడానికి సంబంధించిన నియమాలు, నిబంధనలను నిర్ణయించే ఉత్తర్వును ప్రెసిడెంట్ అబూసయ్యద్ చౌధురి నిన్న జారీ చేశారు.

ఎన్నికల కమిషన్ ఏర్పాటు

దేశంలో ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేయడానికి సంబంధించిన మరొక ఉత్తర్వును కూడా నిన్నే జారీచేశారు.

బర్మానుంచి బియ్యం

వస్త్ర వినిమయం ప్రాతిపదికపై బర్మా నుంచి 65 వేల టన్నుల ఉప్పును బియ్యం కొనుగోలుచేసే ఒప్పందంపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిన్న సంతకం చేసింది.

నాలుగు కోట్ల 40 లక్షల రూపాయలు విలువగల ఉపవనాన్ని, న్యూస్‌ప్రింట్‌ను బర్మాకు ఎగుమతి చేయడానికి కూడా ఒక ఒప్పందం కుదుర్చుకొన్నది. ఒప్పందంపై నిన్న సంతకాలు జరిగినాయి.

మరొక ఉత్తర్వు

ఎన్నికలలో పోటీచేయడానికి అనుమతించిన రాజకీయ పార్టీ ఎవరైనా సంస్థనుంచి బహుమానాలు పొందినట్లయితే లేదా స్వయంగా సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి అటువంటివారి అనేకమంది సభ్యత్వాలు రద్దుకాగల అవకాశాన్ని కల్పిస్తూ ప్రెసిడెంట్ చౌధురి మరొక ఉత్తర్వు జారీ చేశారు.

బంగ్లాదేశ్‌లో సమితి సంస్థ అధికారి నియామకం

న్యూయార్క్, మార్చి 24— బంగ్లాదేశ్‌లో ఐక్యరాజ్యసమితి సహాయ సంస్థ అధికారిగా సర్ రాల్ఫ్ జాన్సన్‌ను సమితి నియమించినట్టు దౌత్యవర్గాలు పేర్కొన్నాయి.

సామూహిక ఖననాలు

దినాజ్‌పూర్, మార్చి 24— సరిహద్దుప్రాంతంలో ఇటీవల 500 సామూహిక సమాధులను త్రవ్వారు. వాటిలో హృదయవిదారక దృశ్యాలు కన్పించాయి. చీరలు చుట్టబడివున్న ఒక తల్లి, బిడ్డ అలాగే అస్థిపంజరాలు వున్నాయి.

బంగ్లా గుర్తింపుకు లావోస్ నిర్ణయం

కియంటియన్, మార్చి 24—బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి లావోస్ ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రధాన మంత్రి కార్యాలయంనుంచి నిన్న వెలువడిన ప్రకటనలో ఆ సమాచారం వుంది.

ఆసియాకు సమష్టి భద్రతా వ్యవస్థ

ఏర్పాటుపట్ల సోవియెట్ ఆసక్తి

మాస్కో, 24— ఆసియాకు సమష్టి భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేయాలన్న అభిప్రాయాన్ని దాదాపు మూడు సంవత్సరాల తరువాత సోవియెట్ యూనియన్ తిరిగి చురుకుగా ప్రచారంచేయడం ప్రారంభించింది.

ఇక్కడి కార్మిక మహాసభ సందర్భంగా గత సోమవారంనాడు వారి ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్ తమ ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఈ అభిప్రాయాన్ని ఆయన మొట్టమొదటిసారిగా 1969 జూన్ నెలలో ప్రపంచ కమ్యూనిస్టు పక్షాల సమావేశంలో వెలిబుచ్చారు.

ఈ అభిప్రాయంపట్ల అనేక దేశాలలో ఆసక్తి పెరిగిందని శ్రీ బ్రెజ్నేవ్ తమ ప్రసంగంలో చెప్పి "ఆసియాలో భద్రతకు సైనిక కూటములు ఏర్పాటుకాదని, ఇతరులకు వ్యతిరేకంగా కొన్ని దేశాలకు చేసుకొనే వ్యవస్థకాదని, ఆసక్తి కలిగిన అన్ని దేశాల మధ్య సహకారంతో కూడిన మార్గమన్న అభిప్రాయం స్పష్టమౌతున్నదని ఆయన చెప్పారు.

అలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశం

ఆగస్టులో జార్జిటౌన్‌లో జరగగలదట

న్యూయార్క్, మార్చి 24— అలీన దేశాల విదేశాంగ మంత్రులు వచ్చే సమావేశం ఆగస్టు మొదటివారంలో జార్జిటౌన్‌లో జరుగుతుంది.

ఈ విషయం సమితిలో శ్రీలంకయొక్క ప్రతినిధి అకబూకా న్యాయి రేంద్ర నిన్న ప్రకటించారు.

అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం లాటిన్ అమెరికాలో జరగడం ఇదే ప్రథమం.

కడచిన అక్టోబరులో సమితిలో సంప్రతింపుల సంఘం సమావేశం జరిగినప్పటి నుంచి సన్నాహక సంఘం పెక్కు వాయిదా సమావేశాలై ఉత్తర్వులు జారీచేసింది.

సన్నాహక సంఘం అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం స్థలాన్ని నిర్ణయించడానికి గాను శుక్రవారం ఇక్కడి సమావేశమైనది.

సమితిలో అలీన దేశాల సమన్వయకర్త రెండో వత్తిళ్లవారితో మాట్లాడుతూ సన్నాహక సంఘం రెండవ సమావేశం కౌలాలంపూర్‌లో మే 23 నుంచి 25 వ తేదీ వరకు మలేసియా ప్రభుత్వం ఆహ్వానంపై జరుగుతుందని చెప్పారు.

టోక్యోలో సమితి వైజ్ఞానిక సంస్థ సమావేశం

టోక్యో మార్చి 24—సమితి వైజ్ఞానిక సంస్థ ఆసియా దేశాల విభాగం మొన్న ఇక్కడ సమావేశమైంది. ఆరు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో ఇండియాతో సహా మొత్తం 16 దేశాలు పాల్గొంటున్నాయి.

సమితి వైజ్ఞానిక సంస్థ కార్యక్రమాలను సభ్యదేశాలు అమలుపర్చడం, రూపొందించడం అన్న సమస్యపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది.

శాంతిసాధనకు బ్రిటన్, ఐర్లాండ్ ప్రథమ చర్చలు

లండన్, మార్చి 24 — ఉత్తర ఐర్లాండ్‌లో శాంతిసాధనకు బ్రిటిషు ప్రధాని బరిసి ప్రధాని మొన్న రాత్రి చర్చలు జరిపారు. అయితే, బ్రిటన్ చేసిన ప్రతిపాదనలపై ఏకీభావానికి రాకుండానే సమావేశం ముగిసింది.

రెండు దేశాల ప్రధాన మంత్రులు తమ వివేదికలను మంత్రివర్గాలకు సమర్పిస్తారు.

చైనా, జపాన్‌ల మధ్య చర్చలు జరిగే అవకాశం

టోక్యో, మార్చి 24—చైనా, జపాన్‌ల మధ్య మొట్టమొదటి మంత్రివర్గ స్థాయి సమావేశం దౌత్యరాజ్యసమితి వాణిజ్యం, అభివృద్ధి వ్యవహారాల మహాసభ జరిగినప్పుడు జరుగగలదని జపాన్ వాణిజ్య శాఖ మంత్రి కకూయిటనాకా నిన్న అన్నారు.

అధిక దిగుబడినిచ్చే IR-8, పద్మ మరియు ఆయ లాంటి సంకర్షిత వరి రకాలు క్రిమి మరియు బూజు తెగుళ్ళకు సులువుగా గురి కాగలవని తెలుసుకొన బడింది.

అధికంగా వరి పండించడానికి సదుపాయం చేస్తున్న జగీరడ ప్రయత్నానికి ఇది తీరని అవరోధం. మా పరిశోధనాలాబొరేటరీలో అభివృద్ధి పరచబడిన "సైప్రొసైక్లిన్ మరియు ఆరియోఫంగిన్" అనే క్రిమి మరియు బూజు సంబంధమైన జాడ్యమును నిరోధించి వరి పిత్తనాలకు, మొక్కలకు సంపూర్ణమైన రక్షణ విస్తరించగలవు. వాటిని ఉపయోగించడం చాలా తేలిక

పిత్తనాలను నర్సరీ మంచు "సైప్రొసైక్లిన్ మరియు ఆరియోఫంగిన్" సొల్యూషన్‌తో నానబెట్టండి. నాటే సమయం వాడుకైన, అప్పుడు మొక్కలు పెరిగే సమయంలో అవసరమైన స్ప్రే చెయ్యండి.

ఇది చాలా పటుమైనది, పొదుపైనది మరియు లాభదాయకమైనదని అనేక ప్రయోగాత్మకమైన కృషిపాడు క్షేత్రాలలో వారి ఋజువు చేయబడినది.

ఇతర వివరాలకు ఈ క్రింది చిరునామా వ్రాయండి:

హిందూస్తాన్ యాంటిబయొటిక్స్ లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ) పింప్రి-పూనా-18.
ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లు: M/s ఉషా అగ్రో కెమికల్స్, ఏలూరు రోడ్, విజయవాడ-1

HAL HINDUSTAN ANTIBIOTICS LTD. PIMPRI

Tom & Sky/HA-7135-TL

ధారాళంగా నీటి పారుదలకు



పియస్‌జి మోటారు పంపు సెట్టు

పియస్‌జి ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్
కోయంబత్తూరు 4 సౌత్ ఇండియా

VSKPSG422

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 13

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1972 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide [illegible] from East Pakistan who migrated during the period 1-1-1964 to 25-3-1971 and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 5 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 24th April, 1972 (8th May, 1972 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 9 permanent. Post at S. No. 6 temporary but likely to continue on year to year basis and be retained on permanent basis eventually. Posts at S. Nos. 1, 2, 3, 4, 5, 8 and 11 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 7 and 10 temporary but likely to continue.

Posts at S. Nos. 7, 8 and 9 reserved for Scheduled Castes candidates who alone need apply for these posts.

1. One Professor in Electrical Engineering, College of Military Engineering, Poona, Ministry of Defence. Pay Rs. 1600—100—1800. Age limit preferably below 50 years. Qualifications essential (i) First class degree in Electrical Engineering of a recognised university or equivalent. *Or* Post-graduate degree qualification in Electrical Engineering or equivalent. (ii) About 15 years' practical experience in Electrical Engineering including at least two years' teaching experience.

2. One Principal Scientific Officer, Defence Scientific Information & Documentation Centre, Delhi, Ministry of Defence. Pay Rs. 1100—50—1200—100—1500. Age limit preferably below 45 years. Qualifications essential (i) Second class Master's degree of a recognised university or equivalent preferably in Science, or second class degree of a recognised university or equivalent in Engineering or Technology. (ii) Diploma in Interpretership in Chinese with knowledge of about 7000 basic characters. (iii) Two years' experience of translation of technical literature in Chinese. (iv) Four years' experience in abstracting, compilation, evaluation and dissemination of technical information in the form of reports, brochures, bulletins etc.

3. One Senior Scientific Officer, Grade I, Defence Scientific Information & Documentation Centre, Delhi, Ministry of Defence. Pay Rs. 700—50—1250. Age limit preferably below 40 years. Qualifications essential (i) Same as (i) in item 2 above. (ii) Diploma in Chinese with knowledge of about 5000 basic Chinese characters. (iii) Two years' experience of translation of scientific/technical literature in Chinese. (iv) Two years' experience in abstracting, compilation, evaluation and dissemination of technical information in the form of reports, brochures, bulletins etc.

4. Two Senior Scientific Officers, Grade II, Defence Scientific Information & Documentation Centre, Delhi, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age limit preferably below 30 years. Qualifications essential (i) Same as (i) in item 2 above. (ii) Diploma in Chinese with knowledge of about 4000 basic Chinese characters, or Certificate in Chinese and an advance Diploma in Russian. (iii) Two years' experience in translation of scientific/technical literature from Chinese, publication of reports, bulletins etc. on science and technology.

5. Three Assistant Executive Engineers, Central Ground Water Board, Ministry of Agriculture (Department of Agriculture). Pay Rs. 400—40—430—30—600—35—670—EB—35—950. Age limit 40 years. Qualifications essential: A degree in Mechanical/Electrical/Civil/Agricultural Engineering or a degree in Petroleum Technology of a recognised university or equivalent.

6. One Lecturer in Mechanical Engineering, Tripura Engineering College, Education Department, Government of Tripura. Pay Rs. 350—350—380—380—30—590—EB—30—770—40—850. Age limit 30 years. Qualifications essential (i) First class Bachelor's degree or Post-graduate degree in Mechanical Engineering. (ii) Special knowledge in machine tools (metal cutting).

7. One Technical Officer (Rice Mills), Department of Food, Ministry of Agriculture. Pay Rs. 325—15—475—EB—20—575. Age limit 35 years. Qualifications essential: Degree in Mechanical/Electrical/Chemical/Agricultural Engineering or Food Technology of a recognised university or equivalent.

8. One Director (Soyabeans), Ministry of Agriculture (Department of Agriculture). Pay Rs. 1300—60—1600. Age limit 50 years. Qualifications essential (i) M.Sc. degree in Agriculture or Agricultural Botany or Botany with specialisation in Agronomy/Plant Breeding/Plant Physiology and Genetics of a recognised university or equivalent. (ii) About ten years' experience in agricultural research/development with particular reference to oilseed crops.

9. One Recordist, Films Division, Ministry of Information & Broadcasting. Pay Rs. 375—25—575. Age limit 45 years. Qualifications essential: Degree in Science with Physics as a subject or equivalent with about two years' experience of Sound Recording for Motion Picture Photography or Broadcasting or Television. *Or* Degree/Diploma in Cinema (Sound Recording or Sound Engineering) or in Tele-Communication Engineering of a recognised university/institute or equivalent with experience of Sound Recording for Motion Picture Photography or Broadcasting or Television.

10. (a) One Junior Lecturer in Physics, (b) One Junior Lecturer in Chemistry and (c) One Junior Lecturer in Botany/Zoology, Government College, Port Blair, Andaman & Nicobar Administration. Pay Rs. 300—25—600. Age limit 30 years. Qualifications essential: Second class Master's degree (with at least 50% marks) in the subject concerned of a recognised university or equivalent.

11. One Assistant Director (Litigation) (Grade I), Directorate General of Supplies & Disposals. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 40 years. Qualifications essential (i) Degree in Law of a recognised university or equivalent. (ii) About three years' experience in legal profession. *Or* About three years' experience as a Member of State Judicial Service or in a responsible position in the legal department of a State or as an officer dealing with legal affairs in Central Government.

ENGINEERING SERVICES EXAMINATION, 1972

NOTICE

In partial modification of the Commission's advertisement No. 8 published on 19th February, 1972, it is notified for general information that the age limits for the examination to be held in 1972 will be 20 to 30 years as on 1.8.1972 i.e. a candidate must have been born not earlier than 2nd August, 1942 and not later than 1st August, 1952. Upper age limit will be further relaxable in the case of Scheduled Castes and Scheduled Tribes and certain other categories including certain categories of departmental candidates. Closing date for receipt of applications from such candidates only as were not eligible in terms of age limits prescribed *earlier vide* Ministry of Railways notification No. 71/E (GR) I/15/5 dated 19.2.1972 published in the Gazette of India dated 19.2.1972 *extended up to 24th April, 1972* (8th May, 1972 for those residing abroad or in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). All other conditions remain unchanged.

davp 560 (52) / 74

వచ్చి..వసంత ఋతువును అభినందించండి



శోభాయమానంతో వసంతం వచ్చింది. త్వరిత గతిలో ఇది తమణము. కదుచుటయే ఒక ఆహ్లాదము. మీరు ఎంత దూరము నడచినప్పటికీ మరియొక మారిరి జోళ్లు ధరించేట్టు గిచ్చి యిరుకుకండి. మీ కాళ్లు కాపరిలి. వంత రక్షణ పరిగి, ఇండియాయోయు పడే వసంతవాయువులను ఆస్వాదిస్తూ సూర్యరశ్మిని హరించవలెను. ఋతువుకు తగినవి మీ పాదములకు సరిపడే జోళ్లు అనేక మోడిలలో బాటా వారివద్ద ఉన్నాయి.

Bata

ప్రతి రెండురోజులకు పెద్ద కాల్వలకు నీరు

మిర్యాలగూడెం ఇంజనీరు ప్రకటన

నల్లగొండ కలెక్టరుచే పరిస్థితుల పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హుజూర్‌నగరు, మార్చి 24—

వచ్చే నెల ఏడవ తేదీ వరకు ప్రతి పెద్ద కాల్వకు వారంలో నాలుగు రోజుల పాటు, ఆ పిదప రెండు రోజుల కొకసారి నీటిని వదలగలమని మొన్న మిర్యాలగూడెం సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ శ్రీహరి ప్రకటించారు.

నాగార్జునసాగరు ఎడమకాల్వ ఆయకట్టు కిందవున్న మిర్యాలగూడెం, హుజూర్‌నగరు కాలూకాలలో నీటి పారుదల పరిస్థితిని వరికీ వింతడానికి నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ కె. ఓబయ్య మొన్న పర్యటించారు.

ప్రతి గ్రామంలోను అనేకమంది రైతులు నీటి ఇబ్బందులను వివరిస్తూ కలెక్టరుకు మెమొరాండాలను సమర్పించారు.

ప్రభుత్వంవారు ఎప్రిల్ 15 వరకు నీరు ఇస్తామని చేసిన ప్రకటనద్వారా వ్యవసాయ శాఖవారు అధికోత్పత్తి సాధించాలనే పిలుపుతో పేలురకం విత్తనాలను పరదర చేసి ప్రోత్సహించినందున అనేక వ్యయ ప్రయాసలకు వోర్చి లక్షలాది రూపాయల పెట్టుబడులతో దాదాపు ఎనమకాలవక్రిందనే రెండు లక్షల ఎకరాలలో వేరుశనగ, వరి పైరులు వేశారు.

పొగాడులో నీరు లేదనే ప్రకటనతో రైతాంగం భీతిల్లి పొలాలకు నీరు అందక, దాములు, సూయిజ్ తడవుకు, మేరకు తలుపులు వగలగొడుతున్నందున వచ్చేకొద్ది నీరు పయితం సక్రమంగా సంపకం జరగడంలేదు.

హుజూర్‌నగరు కాలూకా అయకట్టు రైతు సంఘం ప్రతి దులు శ్రీయుతులు కె. వి. రెడ్డి, దొడా నరసయ్య, ముక్కిదర రావు సూరారెడ్డి ప్రభృతుల నాయకత్వంలో వందల మంది రైతాంగం ప్రత్యామ్నాయ మార్గాలను వెతకి ఎప్రిల్ 20 వ తేదీ వరకు నీటి పారుదల జరిగే పరిస్థితి సమకూర్చాలని, లేకపోతే కొట్లాది రూపాయ నంట దెబ్బతినే ప్రమాదం వున్నదని తెలుపుతూ మెమొరాండం సమర్పించారు.

దాంతోని నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించకుండా - ప్రత్యామ్నాయ మార్గాలు తీసికోవడంలో ఎటువంటి చొరవ తీసికొనక శాస్త్రీయం చేసినందుకు వారిని వికేంద్రం సమర్పించారు.

ఇప్పటికైనా తక్షణకర్యలు తీసుకొని తుంగభద్ర దాంనుంచి నీటిని తీసుకోవడం కాని, పంపుల్లద్వారా పాడుబడినటువంటి కాల్వలలో కి వదలడంకాని వెంటనే చేయించవలనని ఆయకట్టుదారు కోరారు.

ఎటువంటి జాప్యంలేకుండా, పరిస్థితి విషమించకుండా, తప్పకుండా కృషి వల్ల గలమని రైతులు తియవడనవసరంలేదని. వచ్చిన నీటిని వందశాతం ప్రముఖుడు వహించి కలెక్టరు కోరారు.

నీటికి అనుకూలంగా రైతాంగం నడుచుకోవలెనని శ్రీ హరి తెలిపుతూ. నీటి వంత త్వరలోనే తుంగభద్ర దాంనుంచి నీళ్ళు తెచ్చే ప్రయత్నం పథకం కొగలదని కూడా సుడివారు

జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటిడై రెక్టరు, జిల్లా పౌరసంబంధాల అధికారికూడా గ్రామాలలో పర్యటించారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, తహశీల్దారు కలక్టరు వెంటవుండి వాస్తవికంగా రైతాంగానికి కలుగుతున్న ఇబ్బందులను వివరించారు.



రాష్ట్ర శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ భగవంతరావు 1972-73 బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పటి ఫొటో

శాసనసభలో అన్నపమ్ములు

హైదరాబాద్, మార్చి 24-ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సభ్యులలో ఇద్దరు స్వంత అన్నదమ్ములున్నారు. అయితే, అన్న కాంగ్రెసు సభ్యులుకాగా, తమ్ముడు ప్రతిపక్షానికి చెందిన వారు.

శ్రీ పి. ఉమారెడ్డి వరంగల్లు నియోజకవర్గంనుంచి కాంగ్రెసు సభ్యుడిగా తిరిగి ఎన్నికయ్యారు.

ఆయన తమ్ముడు తిరుగబాటు కాంగ్రెసువాది శ్రీ పి జనార్దనరెడ్డి కమలాపూర్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంటుగా గెలుపొందారు.

టీచర్లు మినహా ఉద్యోగు లందరికి జీతాల చెల్లింపు

విజయవాడ మునిసిపాలిటీ చర్యపట్ల జాతీయ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి విమర్శ

విజయవాడ, మార్చి 24 — స్థానిక మునిసిపాలిటీ యాజమాన్యాధీనమున్న అన్ని ఎలిమెంటరీ సెకండరీ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు జీతం వేటివరకు చెల్లించక పోవడంచేత ఉపాధ్యాయులు అనేకమైన ఇక్కట్లకు గురవుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రికి, మున్సిపల్ పరిపాలనా శాఖ డైరెక్టరుకు తదితర అధికారులకు ఈ విషయంలో తక్కువ కల్పించుకొని జీతాలు వెంటనే చెల్లించవలసిందిగా కోరుతూ నట్టణ జాతీయోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ పిళ్ళా వెంకటేశ్వరరావు టెలిగ్రామ్‌లు పంపారు.

ఉపాధ్యాయులందరికి నాలుగవ తేదీ రాగానే జీతాలను చెల్లించవలసిన ప్రభుత్వం వారు ఉత్తర్వులను జారీ చేసినప్పటికి. ఆ ఉత్తర్వులను పాటించలేదని విజయవాడ నుంచి ఎన్నికైన శాసనసభ్యులకు, మేయరు పాఠ్యాయిల ప్రతినిధి శ్రీ కొల్లూరి కోటేశ్వరరావుకు తెలియచేస్తూ కూడా ఆయన టెలిగ్రామ్‌లను పంపారు.

ఈ నెలలోనే జిల్లా విద్యా శాఖాధికారి సుమారు రెండు లక్షల విద్యా గ్రాంటును మంజూరు చేసినట, ఇతర ఆదాయ మార్గాల ద్వారా సుమారు మూడు లక్షల రూపాయలు మునిసిపాలిటీ వారికి వచ్చినట, అన్ని శాఖలలో పనిచేసే ఉద్యోగస్తులందరికి జీతాలు చెల్లించి ఉపాధ్యాయులకు మాత్రమే నిలుపుదల చేసినట్లు శ్రీ పిళ్ళా వెంకటేశ్వరరావు ఆరోపించారు.

జగ్గయ్యపేట కాలేజి వార్షికోత్సవం

ఎనమండుగురు విద్యార్థులకు ప్రిన్సిపాల్‌చే పట్టాల ప్రదానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, మార్చి 24— మొన్న కృష్ణాజిల్లా జగ్గయ్యపేట శ్రీమతి గెంటాల కనకాంతమ్మ కళాశాల ప్రథమ వార్షికోత్సవం పథ జరిగినది.

ఎనమండుగురు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీ బి విశ్వేశ్వరయ్య పట్టాలను ప్రదానం చేశారు.

శ్రీ కె. వి. గోపాస్వామి స్నాతకోపన్యాసంచేస్తూ 1857 లో యూనివర్సిటీలు మూడు మాత్రమే వున్నాయని, ఇప్పుడు భారతదేశంలో 78 యూనివర్సిటీలు వున్నాయని, విద్యార్థులు నైపుణ్యతను పెంచుకోవలెనని, అనితికి పాల్పడరాదని హితవు పలికారు.

అధ్యాపకులు శ్రీ జి సుబ్బారావు వందన సమర్పణం చేశారు.

కళాశాల చతుర్థ వార్షికోత్సవం పథకు డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ శ్రీ బి వి. చలపతిరావు అధ్యక్షత వహించారు అధ్యాపకులు శ్రీ జి కుటుంబరావు సభావరిచయం కావించారు. ప్రిన్సిపాల్ శ్రీ విశ్వేశ్వరయ్య. కార్యదర్శి శ్రీ గోసుగుంట్ల నాగేశ్వరరావు వివేదికలను సమర్పించారు.

విద్యార్థి సాంస్కృతి సంఘం తరపున విద్యార్థుల సద్యుద్భాషా శ్రీ పామినేని భాస్కరరావు సమర్పించారు.

జగ్గయ్యపేట వందయతీ వర్సంచ్ శ్రీ పామినేని విశ్వనాథం ప్రసంగిస్తూ విద్యోగ సమస్య నివారణకు ప్రభుత్వంవారు గట్టి కృషిచేయవలెనని. విద్యావిధానంలో మార్పులు చేయవలసి వుందని అన్నారు.

శ్రీయుతులు కె. వి. గోపాలస్వామి, జి. వి. రామారావు ధూళిపాళ వెంకటేశ్వర్లు, చిర్రకంటి పూర్ణచంద్రరావు నాగేళ్ళ లక్ష్మీనరసింహారావు పైడిపాటి సుబ్బరామశాస్త్రి పేరాల భరతశాస్త్రి ఉపన్యసించారు.

ఈ సందర్భంగా కళాశాల గౌరవ అధ్యక్షులు శ్రీ వి ఆర్. జి కె ఎం. ప్రసాదిగారు సభ్యులుగా ఎన్నికైనందున ఆయనకు సూతన వస్త్రాలను సమర్పించి సన్మానించారు.

రెవరెండ్ మదర్ పెర్పెట్టు బహుమతి ప్రదానంచేశారు.

భీమవరంలో ఆంధ్ర బ్యాంకి వ్యవహారాలు

నిర్వహణకు హైదరాబాద్‌నుంచి అధికారుల బృందం రాక

భీమవరం మార్చి 24 — స్థానిక ఆంధ్ర బ్యాంకి సిబ్బంది సమ్మె చేస్తున్న కారణంగా ప్రజలు గత వారం రోజులుగా ఇబ్బందుల పాలవుతున్నారు.

ఈ ఇబ్బందిని పూరించడానికి శ్రీ శివరామ నాయకత్వాన హైదరాబాద్ నుంచి అధికారుల బృందం ఇక్కడకు వచ్చి. బ్యాంకి వ్యవహారాలను నిర్వహిస్తున్నది. బ్యాంకికి సంబంధించిన దాదాపు, లక్ష రూపాయల వసూలను ఈ బృందం "క్లియర్" చేసింది.

అయితే ఈ సందర్భంగా ఎట్టి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.

బ్యాంకి పరిసరాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆంధ్ర బ్యాంకి ఉద్యోగుల సమ్మెకు సానుభూతిగా ఇతర బ్యాంకుల ఉద్యోగులు పిలుపునిచ్చిన దేశవ్యాప్తపు సమ్మెకు వారు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది.

గుంటూరు జిల్లాలో ధాన్య సేకరణ

గుంటూరు, మార్చి 24— విపరీతంగా పెరిగిపోయిన ధాన్యం ధరలను నిరోధించడానికి జిల్లా ధాన్య సేకరణ కార్యక్రమం ఉధృతంగా సాగుతున్నది. జిల్లా పరపరాశాల అధికారి శ్రీ జె వి. వెంకటరావు అన్నారు.

ఇప్పటివరకు గుంటూరు, తెనాలి కాలూకాలలో 30 000 క్వింటాళ్ళ ధాన్యాన్ని సేకరించినట్టు ఆయన తెలియజేశారు వరకంగా ధరలు దాదాపరకు పడిపోయాయని ఆయన చెప్పారు

ధరలను మరింత తగ్గించడానికి ఈకార్యక్రమం కింద జిల్లాలో వి అన్నిగ్రామాలలోను సేకరణ జరుగుతుందని ఆయన అన్నారు.

రైల్వే సిబ్బంది నిరాహారదీక్ష

సోషలిస్టు పార్టీ మద్దతు

విజయవాడ, మార్చి 24— కృష్ణా జిల్లా సోషలిస్టు పార్టీ కార్యదర్శి డాక్టరు ఎం నరాయణ వేదాంత ప్రకటన చేస్తూ ఈ క్రింది విధంగా తెలియచేశారు.

"విజయవాడ-మద్రాసు మార్గ వున్న రైల్వే విద్యుద్దీకరణ పథకానికి సంబంధించిన కేంద్ర కార్యాలయం విజయవాడలో నెలకొల్పవలసిన, దానికి కావలసిన ఉద్యోగులను దక్షిణమధ్య రైల్వేనుంచి కేటాయించవలసిన కోరుతూ, దక్షిణమధ్య రైల్వే మజ్దూరు సంఘ యూనియను కార్యకర్తలు శ్రీ కె.ఎన్ ఎస్ మూర్తి, శ్రీ పి ఎస్. శ్రీహరి హరిరావు నాయకత్వాన విజయవాడలో నిరాహారవ్రతం పూనడం పూర్తిగా న్యాయసమ్మతం

ఈ పథకానికి సంబంధించిన మొత్తం దూరంలో 10 శాతా కిలైగా దక్షిణమధ్య రైల్వేలో వున్నది. అంతేకాదు తిరుపతి విజయవాడ, కాజీపేట, విజయవాడ-వాల్తేరు రైల్వే విభాగాలలో ఎక్కువ శిక్షణకు కూడా ఈ కార్యాలయంవలన ఉపయోగం కలుగుతుంది. అన్నిదృష్టాలా కేంద్రమయిన విజయవాడలో ఆ కార్యాలయం ప్రారంభించడం సముచితం.

న్యాయమయిన ఈ కోర్కెను నెరవేర్చడానికి అన్ని రాజకీయ పక్షాలు, విద్యార్థులు, కార్మికులు, ప్రజాసంఘాలు కృషి చేయవలసిందిగాను వెంటనే ఈ కోర్కెను నెరవేర్చవలసినదిగా రైల్వే బోర్డు వారిని కోరుతున్నాము.

ఏలూరు నుంచి ఇండిపెండెంట్‌గా గెలుపొందిన శ్రీ ఎ. శ్రీరాములు

మాచెర్ల నుంచి ఇండిపెండెంటుగా గెలిచిన శ్రీ జూలకంటి నాగిరెడ్డి

గూడూరులో సర్వరీ స్కూల్‌కు భవనం

సబ్-కలెక్టరుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు మార్చి 24—ఇక్కడి ఆంధ్ర మహిళామండలి ఆధ్వర్యాన నడిపబడుతున్న బాల విహార్ పిల్లల సర్వరీ స్కూలు తృతీయ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల నూతన భవన నిర్మాణానికి గూడూరు సబ్-కలెక్టరు శ్రీ డి. రామకృష్ణయ్య మహిళా మండలి ఆవరణలో మొన్న శంకుస్థాపన చేశారు గవర్నమెంటు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ ఇ ఎస్. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు

అయిదు సెంట్ భూమిని సబ్ ఇన్‌స్పెక్టరు ఈ బాల విహారుకుగాను మంజూరుచేశారు.

శ్రీ పొన్నలూరు పవన్‌కుమార్‌రెడ్డి అయిదువేలు గూడూరు రోటరీ క్లబ్బు తరపున, డాక్టర్ వి దుర్గేంద్రరావు అయిదు వేల రూపాయలను పిల్లల సర్వీ స్కూలు భవన నిర్మాణానికి బహుమానంలో ఇచ్చారు.

శ్రీ పి. సత్యనారాయణ, హై స్కూలు హెడ్మాస్టరు శ్రీ టి. సుందరేశన్, శ్రీ బత్తెన రామయ్య సభలో మాట్లాడారు

సబ్ - కలెక్టరు భార్య శ్రీమతి వివేక మణి రామకృష్ణ పిల్లలకు బహుమతి ప్రదానం చేశారు.

విద్యార్థులు

గూడూరు, మార్చి 24 — స్థానిక ఆంధ్ర బ్యాంకి ఏజెంటు శ్రీ వై. జి. కె. మూర్తి మద్రాసు ఆంధ్ర బ్యాంకికి బదిలీ అవగా, ఆయనకు, ఆయన స్థానే వచ్చిన శ్రీ ఎం.వి. సుబ్బారావు గౌరవార్థం అతిథి సమితివారు స్థానిక రోల్యాండ్ మినర్వర్స్ ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ ఆవరణంలో విద్యార్థులు సభను రోటరీ ప్రెసిడెంటు డాక్టరు వి. దుర్గేంద్రరావు అధ్యక్షతనజరిపి. వారిని గౌరవించారు.

దేశరక్షణ నిధికి రు. 78,521

హైదరాబాద్ మార్చి 24—రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది వసూలు చేసినది. 78 521 లు చెక్కును దేశ రక్షణ నిధికి గాను ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావుకు ఇటీవల సిబ్బంది సంఘం అధ్యక్షులు డాక్టరు రాజబహదూర్ గౌడ్ అందజేశారు.

నరసరావుపేట రోటరి క్లబ్బు

నరసరావుపేట మార్చి 24— రోటరీ డిస్ట్రిక్టు గవర్నరు వి. శ్రీనివాసన్ ఇటీవల స్థానిక రోటరీక్లబ్‌లో ప్రసంగించారు.

క్లబ్ ప్రెసిడెంటు శ్రీ ఎస్. వి. అప్పారావు క్లబ్బు నిర్వహించిన సేవాకార్యక్రమాలను వివరించారు.

గవర్నరు వెంట గవర్నరు నామినీ శ్రీ జె డి. ఇటారియా, శ్రీ ఉమామహేశ్వరరావు వచ్చారు.

మద్రాసులో ఉగాదివేడుక

మద్రాసు మార్చి 24 — ఇక్కడి దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయం క్యాంటీన్ హాల్‌లో ఆంధ్ర కళామండలివారు ఉగాది కార్యక్రమాలను జరిపారు. మండలి అధ్యక్షులు శ్రీ సి. వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి ఉపన్యసించారు.

రైల్వే అధికారి శ్రీ కాకియన్ కూడా సభలో మాట్లాడారు. మండలి కార్యదర్శి శ్రీ ఎ రాధాకృష్ణమూర్తి వందన సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

వేములవాడలో చక్కెర కొరత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, మార్చి 24— కరీంనగరం జిల్లా వేములవాడలో చక్కెర కిలో మూడు రూపాయలకు స్థానిక వర్తకులు విక్రయిస్తున్నారు.

స్థానికంగా ఇటీవలనే చక్కెర కంట్రోల్ దుకాణం ప్రారంభించినా, విద్యావంతులకు అధికారులు గ్రామానికి పరిపడేంతగా చక్కెరను ఇవ్వడం లేదని అంటున్నారు.

కుటుంబంలో పనిచేసే సభ్యులు వున్నా నెల మొత్తం రెండు కిలోల చక్కెరతోనే సరిపుచ్చుకోవడం కొందరికి ఇబ్బందిగా వున్నది. మార్కెట్లో కొనదలిస్తే అధిక ధర

విజయవాడ వాణిజ్య మండలి

విజయవాడ మార్చి 24— విజయవాడ వాణిజ్య పారిశ్రామిక మండలికి ఈ దిగువ నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీ గ్రంధి లక్ష్మీస్వామి, శ్రీ యర్రమంచిలి వెంకటేశ్వరరావు.

ప్రధాన కార్యదర్శి: శ్రీనంబూరు జనార్దనరావు, సహాయ కార్యదర్శి: శ్రీ ఎ సత్యనారాయణ, కోశాధికారి శ్రీ పుచ్చా వెంకటేశ్వరరావు

రాష్ట్రంలో ప్రాంతీయ వ్యత్యాసాల గురించి సభ

విజయవాడ, మార్చి 24— రాష్ట్రంలో ప్రాంతీయ వ్యత్యాసాల గురించి అధ్యయనం చేసిన అధ్యాయాన 26 వ తేదీ సాయంత్రం 6.45 గంటలకు ఇక్కడి సూర్యారావుపేట ప్రగతి నికేతన్ స్కూల్ ఆవరణంలో శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ అధ్యక్షతన సభ జరుగుతుంది. సర్వశ్రీ జి వి రాఘవరావు కాట్రగడ్డ నరసయ్య పొట్లూరి వీరభద్రరావు పొన్నం వీరరాఘవయ్య, వి. వి. నరసింహారావు సభకు ఉపన్యసిస్తారు

టిచర్స్ గిల్డు

విజయవాడ మార్చి 24-ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కృష్ణాజిల్లా గిడ్డంగి కార్యవర్గం సమావేశం 26 వ తేదీ. ఇక్కడి ఏపీటియు ఆఫీసులో శ్రీ వై గోపాలరావు అధ్యక్షతన జరుగుతుందని, ఎ పి టి. యు. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి హాజరవుతారని కార్యదర్శి శ్రీ వి. ముకుందరావు తెలియచేశారు.

నటరాజ కళామండలి

విజయవాడ, మార్చి 24— శ్రీ నటరాజ కళామండలి ఆధ్వర్యాన 26 వ తేదీ సాయంత్రం 6.30 గంట కు ఇక్కడి హనుమంతరాయ గ్రంథాలయంలో హైదరాబాద్ నవోదయ అధ్యక్షుడు శ్రీ కె ఎస్ ఎం. మూర్తి నాయకత్వంలో "యథార్థతా తథారాజా" నాటకాన్ని ప్రదర్శిస్తారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్సులో రిక్రూట్‌మెంట్

ఎలక్ట్రిషియన్-1 రాడారు మెకానిక్ (గ్రూప్-1) ట్రేడ్‌లో ఎయిర్ మెన్‌గా తగిన అభ్యర్థులను ఎన్నుకొనుటకు రిక్రూట్‌మెంట్ ప్రోగ్రాం దిగువ పేర్కొనబడిన ప్రకారము జరుగును.

తేదీ	కాలము	పేర్లు మరియు ఇంటర్వ్యూ జరుగు చోటు
3-4-72	08.00 గం.	ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు. సికింద్రాబాద్, బొల్లారమ్, హైదరాబాద్-10.

అర్హతలు: (ఎ) ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే చెందివుండాలి. (బి) పెన్సింగ్ తేదీనాటికి 18-22½ సంవత్సరాల వయస్సుకలిగివుండాలి. (1-10-49 ముందుగా మరియు 3-4-54 తర్వాత జన్మించిన అభ్యర్థులు అనర్హులు.) (సి) విద్యార్హతలు (i) ఎలక్ట్రిషియన్ 1 పైన్సు మరియు కేంద్ర ప్రభుత్వము క్రింద పనిచేసే సర్వీసుకు రిక్రూట్ మెంటుకుగాను భారత ప్రభుత్వముచే గుర్తించబడిన స్టేట్ పాలిటెక్నిక్ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా (సెకండ్ క్లాస్ మరియు అపైన మార్కులతో) లో మెట్రిక్యులేషన్ / హయ్యర్ సెకండరీ / ఎస్ ఎస్ సి / ఎస్ ఎస్ ఎల్ సి. (ii రాడారు మెకానిక్స్ మెట్రిక్యులేషన్ / సైన్స్‌తో హయ్యర్ సెకండరీ మరియు టెలికమ్యూనికేషన్ డిప్లొమా / రేడియో / ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ పద్ధతుల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

కనీస శారీరక స్థితి

(ఎ) ఎత్తు 152.40 సెం.మి (5') (బి) బరువు 47.67 కి.గ్రా (105పౌ.) (సి) ఛాతి 76.20 సెం.మీ. (30") గాలి పీల్చినపుడు 81.28 సెం.మీ. (32") చూపు, వినికిడి మరియు మామూలు ఆరోగ్యము పరిపూర్ణనీతిలో వుండాలి. చెవులు పరిశుభ్రంగా వుండాలి.

జీతము & అలవెన్స్

శిక్షణ కాలములో	శిక్షణ తర్వాత
ఉచిత ఆహారము వసతి దుస్తులు, క్రీడలు మెడికల్ ట్రీట్‌మెంటు వగైరాలతో నెలకు జీతము రు. 209/.	ఉచిత ఆహారము, వసతి, దుస్తులు, క్రీడలు, మెడికల్ ట్రీట్‌మెంటు వగైరాలతో బేసిక్ జీతము & అలవెన్సులు నెలకు రు 280/- అ తర్వాత మార్చి వారంలు ఆఫీసరు రాంక్ వరకు ప్రమోషనుతోపాటు నెలకు రు.618/.

సర్వీసు షరతులు, నిబంధనలు: 03 సంవత్సరములవరకు పొడిగించబడినట్లు 6 సంవత్సరముల రిజర్వు సర్వీసుతో 15 సంవత్సరములు రెగ్యులర్ సర్వీసు పెంపు సౌకర్యాలు ఉచిత రైల్వే వారంటు మరియు ఇంటి ప్రయాణ కన్సెషన్‌తో సర్వీసు నమస్కరించి 60 రోజులు సాంవత్సరికి మరియు 30 రోజులు కాజువల్ లీవులు

కావలసిన సర్టిఫికెట్లు (ఎ) ఒరిజినల్ పోస్టు ఆఫీసు సర్టిఫికెట్ (మెట్రిక్ / ఎస్ ఎస్. ఎల్ సి / హైస్కూల్ ఎస్ ఎస్) సర్టిఫికెట్లు మరియు మార్కుషీటు/మెమొరాండం ఆఫ్ మార్క్సు (ప్రొవిజనల్ సర్టిఫికెట్లు మరియు ట్రాన్సుఫర్ సర్టిఫికెట్ అంగీకరించబడిదిదు.)

(బి) పోస్టు/ ఎటీ పాలిటెక్నిక్ నుండి ఒరిజినల్ డిప్లొమా

(సి) గత ఆరు మాసములలో గిడుపెడి అసిస్టెంటు / హెడ్మాస్టరు / ప్రిన్సిపాల్ సంతకము చేయబడిన నడవడిక సర్టిఫికెట్లు.

(డి) ఆంధ్రప్రదేశ్ కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు దిగువ సర్టిఫికెట్లు దాఖలు చేయాలి (i) తరితండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నట్లయితే, వారు పనిచేసే ఆఫీసు / యూనిట్ అధికారినుంచి తత్సంబంధమైన సర్టిఫికెట్ (ii) శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తానో ఎస్టాబ్లిషుమెంటు నుంచి తత్సంబంధమైన సర్టిఫికెట్

నోటు పై తెల్పిన సర్టిఫికెట్లు ఒరిజినల్ దాఖలుచేయకున్నచో అభ్యర్థులను హాజరుగుటకు అనుమతించబడదు. ఒకసారి హాజరు పెట్టుకొని అభ్యర్థులు చివరి తేదీనుండి మూడు నెలలు పూర్తి అయిన తర్వాతనే తిరిగి హాజరు కావచ్చును

సెలక్షను అభ్యర్థి సామర్థ్యతను అధారపడి టెక్నికల్ నాన్ టెక్నికల్ ట్రేడ్‌లలో సెలక్షను జరుగును రిక్రూటింగ్ ఆఫీసు నిర్వహించబడు వివిధ టెస్టులలో అతను చూపిన ప్రావీణ్యతనుబట్టి ఇది క్రోడీకరించబడును. రిక్రూటింగ్ ప్రదేశములో ఆప్రోప్రియేట్ టెస్టులు మరియు మెడికల్ పరీక్షలు ఎనిమిది రోజులపాటు కొనసాగించబడవచ్చును. పరీక్షల వ్రాయడానికి పెన్సులు, పెన్సిల్ రెంయిమ్సు తెచ్చుకోవాలి లంచ్/టిఫిన్ కూడా తెచ్చుకోవాలి. లోపల వసతి ఏర్పాటు స్వయంగా చూచుకోవాలి మొదటిరోజున అంగీకరించబడిన అభ్యర్థులు మాత్రమే తర్వాత రోజులు పెట్టుచేయబడును. davp 682 (590)/71

సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు

విశాఖపట్టణం, సివిల్ ఏరోడ్రమ్‌లో వి ప్రస్తుతం వున్న టర్మినల్ భవనమునకు మార్పులు చేయుటకు పిలువబేసిన అయిదు లేటు టెండరు భారతదేశ అధ్యక్షుని తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మద్రాసు సెంట్రల్ డివిజన్ నెం. I సి. పి. డబ్ల్యు. డి. కార్యాలయం, మద్రాసు-6 వారిచే 1.4.1972 వరకు కోరబడుచున్నవి. ఎస్టిమేట్ విలువ రు 61 131/-. టెండరు ఫారములకు రు. 5.20 చెల్లించి 30.3.1972 వరకు పొందవచ్చును. వివరములకు 22.3.1972 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

davp – 635 (1791)/71

విజయవాడ మునిసిపల్ మార్కెట్ కంట్రాక్టర్స్ ఎంప్లాయీస్ యూనియన్

విజయవాడ, మార్చి 24— విజయవాడ మునిసిపల్ మార్కెట్ కంట్రాక్టర్ల ఎంప్లాయీస్ యూనియను సర్వసభ్య సమావేశంలో ఈ దిగువ నూతన కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు

అధ్యక్షులు శ్రీ డి శేషగిరిరావు, ఉపాధ్యక్షులు: శ్రీ పిపిపాటి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి: శ్రీ కె. అప్పారావు కార్యదర్శి: శ్రీ జి. సత్యనారాయణ. కోశాధికారి: శ్రీ జె వి. సుబ్బారావు, మరి అనుగుడు కార్యవర్గ సభ్యులు.

వల్లూరిపాలెంలో హత్య, ఆత్మహత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, మార్చి 24— కృష్ణా జిల్లా కంకిపాడు మండలానికి చెందిన వల్లూరిపాలెంలో పాలెం పాండయ్య అనే వ్యక్తి బడుగు నాగయ్య అనే తరవాని గీరక తోటి పొడిచి హత్యచేసి, అతడు కూడా ఆత్మహత్య చేసికొన్న ఉదంతం తెలియవచ్చింది.

ఇందుకు పాత కక్షలు, స్త్రీ సంబంధమైన తగాదాలు కారణమని చెప్పుకుంటున్నారు

రూరల్ డి. ఎస్. పి శ్రీ కె. పి. హెచ్. వెంకటరెడ్డి పర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. వి నరసింహారావు. కంకిపాడు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శ్రీనివాసరావు సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

చలసాని వెంకటరత్నం హత్యకేసు

ఇప్పటికి ఇద్దరి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, మార్చి 24— శ్రీ చలసాని వెంకటరత్నం హత్య కేసు సందర్భంలో కృష్ణాజిల్లా వాస్తవ్యుడు, మెకానిక్ కొరాటి వీరాంజనేయుల్ని విస్తృత విచారణ నిమిత్తం విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు.

నిన్నటికి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. మరి అయిదుగురిని అరెస్టు చేయవలసి వున్నది. మిగిలిన నేరస్థులకోసం పోలీసులు గాలిస్తున్నారు.

నాటుతుపాకితో కాల్పులు

జరుపగా ఒకనికి గాయాలు

హైదరాబాద్, మార్చి 24— కడపజిల్లాలోని, అడ్డమర్ల గ్రామంలో గత శనివారం నాడు చిన్న హనుమంతరెడ్డి అనేవ్యక్తి నాటు తుపాకితో కె. చిన్న గంగన్న పై కాల్పులు జరపగా అతనికి గాయాలు తగిలినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది

గాయపడిన వ్యక్తికి చెందినకుక్కలు, నిందితుడి చెందిన గొర్రెపిల్లను తిన్నాయన్న ఆరోపణతో తుపాకితో కాల్పులు జరిపాడని వర్తమానం పేర్కొన్నారు

నిందితుడు ఉపయోగించిన నాటు తుపాకిని స్వాధీనం చేసుకున్నారు.

పాఠశాలలలో రోడ్డు నియమాల బోధన

గన్నవరంలో డి. ఆర్. ఓ. శ్రీ కుమారస్వామిరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, మార్చి 24 — పట్టణాలలో రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నాయని పాఠశాలలలో రోడ్డు నియమాలు బోధించడం ఎంతో శ్రేయస్కరమని కృష్ణాజిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ కుమారస్వామిరెడ్డి స్థానిక వి ఎస్. పెయింట్‌మాన్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవ సభలో సూచించారు.

ప్రిన్సిపాల్ బ్రదర్ జూలియస్ స్వాగతం పలికారు. విద్యార్థులు చిరంజీ నిరంజనరెడ్డి, చిరంజీవి నారాయణరావు ఉపన్యసించారు.

ఉత్తమ విద్యార్థికి బంగారు పతకాన్ని బహూకరిస్తామని సమితి అధ్యక్షులు డాక్టరు వి. ఎస్. రాయుడు వాగ్దానం చేశారు.

శ్రీమతి నిర్మలా కుమారస్వామిరెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

బార్ అసోసియేషన్

గన్నవరం మార్చి 24— కృష్ణాజిల్లా గన్నవరంలో బార్ అసోసియే

తంతి-తపాలా శాఖ

దిగువ తెలియవర్చబడిన దుస్తులు 12 నైజాంలో యూనిఫారం ప్రొవిజనింగ్ కొరకు ప్రసిద్ధి చెందిన వస్త్రాలు మరియు కంట్రాక్టర్ల నుంచి సీలువేసిన టెండర్లు పోస్టు మాస్టరు జనరల్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్-1 వారిచే 15-4-72 తేదీ మ॥ 3.30 గంటల వరకు కోరబడుచున్నవి. (1) ట్రౌజర్స్ 21 635 (2) బుష్‌కోటులు 8 345 (3) పురుష్ బుష్ వస్త్రాలు 10.305 (4) హౌస్ బుష్ వస్త్రాలు 8.130 (5) టోపీలు 18 330 (6) బ్లౌజెస్ 62.

టెండర్లు అదే రోజు సా॥ గం. 4.00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ప్రతిదానికి రు. 1/-(వాపసు చేయబడదు) చెల్లించి పొందిన పోస్టలు రశీదు దాఖలుచేసి స్పెసిఫికేషన్లతోపాటు టెండరు పేపర్లు 14-4-72 తేదీవరకు ఆఫీసు పనిచేయు గంటలలో పొందవచ్చును. ఖాళీ టెండరు మరియు షెడ్యూలు పోస్టుద్వారా పొందగోరువారు రు. 1/-చెల్లించి అదనంగా పోస్టలు ఖర్చుల నిమిత్తం రు. 2/-లు ఏ పోస్టాఫీసులోనైనా చెల్లించి పోస్టలు రశీదు దరఖాస్తుతోపాటు ముందుగా పంపాలి. మనీ ఆర్డర్లు అంగీకరింపబడవు.

టెండరుదార్లు రు. 300/-లు డిపాజిట్ మెంటల్ పోస్టాఫీసులో దేనికైనా డిపాజిట్ చేసి, పోస్టలు రశీదు సీలువేసిన టెండరుతోపాటు జతపర్చాలి. ఎర్నెస్టుమనీ రశీదు లేని టెండర్లు నిరాకరింపబడును. అన్ని టాక్సులు మరియు రవాణా ఛార్జీలు కలుపుకొని టెండరుదారులు వారి రేట్లు అంకెలలోను, అక్షరములలోనూ తెలియపర్చాలి. ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము రిజర్వుకాబడి వున్నది.

davp-710 (982)/71

వర్గీకృత ప్రకటనలు

అమ్మబడును

గుర్తి, అక్కుళ్ళు వరి విత్తనములు

అక్కుళ్ళు మైనవని, వాయ్యమైనవని రాజేంద్రనగర్ (హైదరాబాద్) సీడ్ ప్రైవేటులు చే పరిశీలించబడిన గుర్తి అక్కుళ్ళు C-3282 వరి విత్తనములు మా వద్ద అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

కావలసినవారు : శ్రీ అనుమమిల్లి దుర్గాప్రసాదరావు, కొలవెన్ను పోస్టు, కృష్ణా జిల్లా. అని వ్రాయవచ్చు.

కృతజ్ఞతలు

తిరుమంటి ఏ. పి. కార్యదర్శి

కృతజ్ఞతాభివందనములు

తిరుమంటి పురస్కరించుకు ముఖ్యముగా తిరువతి నియోజకవర్గములో కాంగ్రెస్ అభ్యర్థికి అఖండ విజయానికి తోడ్పడిన ఓటరు మహాశయులకు, కార్యకర్తలకు, పురప్రముఖులకు తిరుమంటి ఏ. పి. సి. అధ్యక్షి, కార్యవర్గము తరపున శ్రీ వి. రామచంద్రరాజు కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. పర్యటనముఖ అభివృద్ధికి వ్యూహ కాంగ్రెస్ కృషిచేయుటలకు దోహదిస్తున్నాము.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,

హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

శ్రీ నల్లూరి వెంకటరెడ్డి, C/o శ్రీ ఎ. వెంకట్ & బ్రదర్స్, ఎర్రస్ కమీషన్, బిజినెస్, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా వారి జీవితముపై మాదే జారీచేయబడిన పాలసీ నెం. 37706556 పోయినదని తెలియవచ్చింది. ఈ నోటీసు ప్రకటించిన తేదీనుండి నెలరోజులలోపు అభ్యంతరములు రాకపోయినట్లు భావించి యివ్వబడును.

హైదరాబాద్. (సం॥) శ్రీనివాసన్, 25-3-72. సీనియర్ డివిజనల్ మేనేజర్.

చిట్ టెండరు నోటీసు

శ్రీరాంపురం గ్రామ పంచాయతీ.

విశాఖపట్నం జిల్లా యస్.మండి లో కాలాకా పక్కపలి పంచాయతీ సమితిలో శ్రీరాంపురం గ్రామ పంచాయతీ యొక్క కార్యాలయ భవనము నిర్మించుటకుగాను, ఈ దిగువ పంక్తములు చేయబడిన వారిచే ది 3-4-72 సాయంకాలము గం. 3.00 వరకు స్వీకరింపబడును. టెండరు షెడ్యూలు ది. 1-4-72 నుంచి 3-4-72 మధ్యాహ్నం 1.00 గంటవరకు పంచాయతీ ఆఫీసు వద్ద పొందవలెను. దాఖలు కాబడిన టెండరు టెండరుదార్ల సమక్షమున మధ్యాహ్నము 4.00 గంటలకు తెరువబడును. టెండర్లు ఆమోదించుటకుగాని, ఎటి కారణాలు తెలుపకయే నిరాకరించుటకుగాని నిర్వహించు వారికి సంపూర్ణహక్కులు కలవు. పూర్తి వివరములు కార్యాలయము పనిచేయు సమయములలో టెండరుదార్లు తెలిసికొనవచ్చును. కరీత దుస్తులు పంచాయతీ పంపిణీ పేరిట యలమంచిలి పబ్లిసిటీ గాని, పంచాయతీ కార్యాలయములో గాని చెల్లింపవలయును.

పనియొక్క పేరు: శ్రీరాంపురం గ్రామ పంచాయితీ కార్యాలయ భవనము నిర్మించుట

ఎస్టిమేటు రు. 12000/-

షెడ్యూలు అరీదు రు. 10-00

S. T. 0-30

ఎర్నెస్టుమనీ డిపాజిట్లు 5% 600-00

పని పూర్తిచేయు కాలము 6 మాసములు

చింతలపు పెదకొండలరావు.

21-3-72. సర్పంచ్.

అమెరికా, ఇండియా మధ్య సత్సంబంధాల సమస్య

ప్రోత్సాహకర వాతావరణం కలదని వాషింగ్టన్‌లో భారత రాయబారి శ్రీ ఝా వెల్లడి

న్యూయార్క్, మార్చి 24—

ఇండియా, అమెరికాల మధ్య సంబంధాలలో ప్రోత్సాహకరమైన ధోరణి కానవస్తున్నదని వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ ఎల్. కె. ఝా నిన్న ఇక్కడ చెప్పారు.

ఆయన నిన్న ఇక్కడ రెగెన్ హోటలులో ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ రెండు ప్రభుత్వాల మధ్య సంభాషణలు జరిగితే హ్యూదాయకమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పిన విషయాన్ని గుర్తుకు తెచ్చారు.

"సంబంధాలు మెరుగు పరచుకొనడానికి ఇప్పుడు ప్రాతిపదిక ఏర్పడినది. సంబంధాలు మెరుగు పరచుకొనడానికి ఇప్పుడు రెండు దేశాల వారు మానసికంగా సిద్ధంగా వున్నారు." అని ఆయన అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య తన్పులకు గల అవకాశాలను గురించి ప్రస్తావించగా పాకిస్తాన్‌లో ఎప్పుడైనా ఇండియా సిద్ధమేనని శ్రీ ఝా సమాధానం చెప్పారు. అయితే ఈ చర్చలు ఉద్రిక్త పరిస్థితి వాతావరణంలో గాకుండా పరస్పర విశ్వాసంతో జరగవలసి వుంటుందని శ్రీ ఝా అన్నారు.

బంగ్లాదేశ్‌కు దక్షిణంగా కొండప్రాంతాలలో తిరుగుబాటుదార్లను అణచివేయడంలో భారతసేనలు పాల్గొంటున్నవని అయితే ఇది బంగ్లాదేశ్ ప్రభుత్వం అభ్యర్థన మేరకే జరుగుతున్నదని మరొక ప్రశ్నకు శ్రీ ఝా బదులు చెప్పారు.

తిరుగుబాటుదార్లకు పాకిస్తాన్ అయుధాలను సరఫరాచేసినదని, కొన్ని అయుధాలు బర్మా మీదుగా చైనా నుంచి వచ్చినట్లు తెలుస్తున్నదని అయన పేర్కొన్నారు.

'బెంగాల్'గా పేరు మార్పు

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

కలకత్తా, మార్చి 24— పశ్చిమ బెంగాల్ పేరును బెంగాలీలో "బంగ్లా" అని, ఇంగ్లీషులో బెంగాల్ అని మార్చాలని సంకల్పించారు.

మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రాయ్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ మార్పును రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తరువాత, అవసరమైతే న్యాయ తీసుకోవానికి కేంద్రానికి పంపిస్తామని చెప్పారు.

ప్రాంతీయ పదం. ఇ. ఎన్. బి. బంగాయి చెల్లుబడి యగుమానులను, దినామి భూమిని ఆక్రమించుకొన్న వ్యక్తులను ప్రభుత్వం తీసివేయడం చేయడానికి వీలుగా అంతరంగిక భద్రతా నిర్వహణ చట్టాన్ని పరిరక్షించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

మార్చి 25 వ తేదీన బడ్జెటును అసెంబ్లీకి సమర్పిస్తామని, సమావేశం ఏప్రిల్ 9 వ తేదీవరకు జరుగుతుందని శ్రీ రాయ్ చెప్పారు.

బంగ్లాదేశ్‌కు అమెరికా సహాయం

బంగ్లాదేశ్‌లో సహాయ కార్యక్రమాలకు 21.25 కోట్ల రూపాయలమేరకు సహాయం అందజేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది.

సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డ్‌హీమ్ అత్యర్థ సమేరకు అమెరికా ఈ సొమ్ము మంజూరు చేయడం జరిగింది.

ఢాకాలో సమితి సహాయ కార్యక్రమాల నిర్వహణకు ఆస్ట్రేలియాకు చెందిన పరిశోధకుడొకరిని నియమిస్తున్నట్లు వాల్డ్‌హీమ్ ప్రకటించారు.

బంగ్లాదేశ్‌కు 28.25 కోట్లు రూపాయలు సహాయం అందజేస్తున్నట్లు సమితిలో గల అమెరికా ప్రతినిధి జార్జ్‌బుష్ ప్రకటించారు. అంటే దీనిలో బంగ్లాదేశ్‌కు అమెరికా సహాయం నిలుపు 71.6 కోట్ల రూపాయలకు పెరిగింది.

పాక్ యుద్ధనేరస్తులు

పాకిస్తాన్ యుద్ధ ఖైదీల పరిపాలన, జరపాలని ఇండియా, బంగ్లాదేశ్ పట్టుబడుతున్నట్లు అమెరికా విదేశాంగశాఖ మాజీ వుద్యోగి ఫిలిప్ బాబ్బట్ చెప్పారు.

యుద్ధ నేరస్థులపై విచారణ జరపాలని పట్టుబట్టిన పక్షంలో శాంతి ఒప్పందం కుదుర్చుకోవడం సాధ్యపడదని ఆయన చెప్పారు.

ఇండియా ఉదారంతోను, పాకిస్తాన్ వాస్తవిక దృక్పథంతోను, బంగ్లాదేశ్ ఆవగాహన దృష్టితోను వాటిమధ్యగల సమస్యలను పరిష్కరించు కోగలవన్న ఆశాభావాన్ని బాబ్బట్ వ్యక్తపరిచారు.

అమెరికా అధికారులలో పాక్ ఉద్యోగి చర్చలు

బంగ్లాదేశ్‌ను అమెరికా గుర్తించు సమస్యను గురించి అమెరికా ఉన్నతాధికారులతో పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి అజీజ్ అహమ్మద్ నిన్న చర్చలు జరిపారు.

ఆయన మొదటగా అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్‌రాజర్స్‌తోను, అతడువారి సహాయ మంత్రి జోసెఫ్ సిస్కోతోను చర్చించారు.

వాషింగ్టన్, మార్చి 24— పాకిస్తాన్, చైనాల మధ్య సమన్వయ సంబంధాలు వుండాలని అమెరికా కాంక్షిస్తున్నదని అమెరికా విదేశ వ్యవహారాల మంత్రి రాజర్స్ మొన్న ఇక్కడ అన్నారు.

కొత్తగా శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన శ్రీ పిడతల రంగారెడ్డితో ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు

ఇండియానుంచి యుద్ధ ఖైదీల తరలింపుకు పాకిస్తాన్ కృషి

బ్రిటిష్ ప్రధానితో, సోవియెట్ నాయకులతో సంప్రతించినట్టు ప్రెసిడెంట్ భుట్టో వివరణ

కరాచీ, మార్చి 24—

ఇటీవల తాను మాస్కో పర్యటించినపుడు, అటు తిర్వాత బ్రిటిష్ విదేశ వ్యవహారాల మంత్రి హ్యూమ్‌తో సంభాషించినపుడు 93 వేల మందికి పైగా యుద్ధ ఖైదీలను వెనుకకు పిలిపించుకొనే విషయమై సంప్రతింపులు జరిపినట్టు పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో నిన్న లాహోర్‌లో ప్రకటించారు.

యుద్ధఖైదీల కార్యాలతో మాట్లాడుతూ అలా అన్నారు.

ఖైదీలను స్వదేశానికి పరిపించు కొనడానికి తాను చేయగలిగినదంతా చేస్తున్నట్టు హామీ ఇచ్చారు.

"అయితే మనపై వత్తిడి తీసుకొని రావడానికి ఖైదీల సమస్యను ఇండియా ఉపయోగిస్తున్నది" అని కూడా భుట్టో అన్నారు.

సంక్షోభ పరిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 24— దేశం గడ్డు పరిస్థితి దాటినా ఇంకా సంక్షోభం కొనసాగుతూ వున్నదని. అయితే "మనం పరిస్థితిని మార్చగలిగాం" అని భుట్టో అన్నారు.

పాకిస్తాన్ జాతీయదినోత్సవం పురస్కరించుకుని ఒక సందేశం ఇస్తూ "పిచ్చిమైన దేశ పరిస్థితిని క్రమక్రమంగా కుదుటపరచుకొని పునర్నిర్మిస్తున్నాం" అని అన్నారు.

పైనిక ప్రభుత్వం పదవిచేపిన 48-గంటలలో దేశాన్ని పునర్నిర్మించడానికి చేయవలసింది ఎంతో వున్నదనికూడా అతనన్నట్టు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

ఏప్రిల్ 14 న నేషనల్ అసెంబ్లీ సమావేశం

ఏప్రిల్ 14వ తేదీన పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ సమావేశం కానుందని ప్రెసిడెంట్ భుట్టో ఉత్తర్వు జారీచేశారు.

సమావేశానికి హాజరుకావలసిందిగా నేషనల్ అసెంబ్లీ సభ్యులనందరినీ ఆదేశించారు.

అందుకు ఏర్పాటు పూర్తి అయినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది

పీపుల్స్ పార్టీ, నేషనల్ అవామీ పార్టీ, జమాయత్ - ఉల్ - ఉలేమా - ఇ - ఇస్లామ్‌ల మధ్య కుదిరిన ఒప్పందపత్రం ప్రకారం నేషనల్ అసెంబ్లీ మూడురోజుల పాటు సమావేశ మవుతుంది. పైనిక శాసనం ఆగస్టు 14 తేదీవరకు కొనసాగే సమస్యను పరిశీలించి ఆమోదిస్తుంది.

ఆగస్టు 15 న తిరిగి అసెంబ్లీ సమావేశం కానే పైనిక శాసనం రద్దు అవుతుంది.

సివిల్ ఉద్యోగుల బర్తరఫ్

రావల్పిండి, మార్చి 24— ప్రభుత్వంలో అవినీతిని నిర్మూలించడానికి సివిల్ ఉద్యోగులను తర్పందించి తొలగించగా ఉద్యోగులు చేసుకొన్న అపీల్లును విచారించడానికి ముగ్గురు సభ్యులుగల కమిటీని నియమించినట్లు, ఆ కమిటీకి తాను చైర్మన్‌గా వుండగలనని పాకిస్తాన్ ప్రెసిడెంటు భుట్టో తెలియజేశారు.

న్యాయమూర్తుల నిరసన

ప్రభుత్వం నుంచి పెన్షనుతో సివిల్ ఉద్యోగులను బర్తరఫ్ చేసినందుకు పాకిస్తాన్‌లోని తొమ్మిదిమంది న్యాయమూర్తులు నిరసన తెలియజేశారు.

గవర్నర్ల నియామకం

న్యూఢిల్లీ, మార్చి 24— ప్రెసిడెంట్ భుట్టో నిన్న రావల్పిండిలో నేషనల్ అవామీ పార్టీ, జమాయత్ ఇస్లామ్‌పార్టీ నాయకులతో సమావేశమై వాయవ్య సరిహద్దు రాష్ట్రం బెలూచిస్తాన్‌లకు గవర్నర్లను నియమించే సమస్యపై చర్చించినట్టు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

ఇది ఇలా వుండగా ఎప్రిల్ 21 వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలను సమావేశపర్చవలసిందిగా గవర్నర్లను ప్రెసిడెంట్ ఆదేశించారు.

త్రిపుర ముఖ్యమంత్రిగా శ్రీ గుప్తా ప్రమాణ స్వీకారం

అగర్తలా, మార్చి 24— త్రిపుర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ సుఖమోయ్ సేనగుప్తా మొన్న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

శ్రీ హరిచరణ్ చౌధురికూడా ప్రమాణ స్వీకారం చేశారు.

కొత్త అసెంబ్లీలోని మార్క్సిస్టు సభ్యులు వరకు హాజరుకాలేదు.

ఆకాశవాణి

విజయవాడ (357.1 మీటర్లు)

ఆదివారం, మార్చి 26

ఉ॥ 6.04 భక్తిరంజని. 7.30 అమరవాణి, 7.45 హిందీపాఠం, 8.20 పొమ్మరిల్లు. మ॥ 11.45 చిత్రతరంగిణి. 12.40 కార్మికుల కార్యక్రమం. 1.20 చిత్రతరంగిణి. 1.30 రంగవల్లి. 2.10 ద్వారం లావణ్యరావు. 3.10 రెండు నాటికలు: చట్టాలొచ్చారు అను జంధ్యాల. రచన. పూర్ణం సుబ్రహ్మణ్యశర్మ మూడు వరాలు. రచన: వండూరి సుబ్బారావు. పా॥ 5.30 హైదరాబాద్ వలె. 6.15 సీతారామ కల్యాణము-బుర్రకథ మల్లు భద్రకాళి; బృందం. 7.15 వందేమాతరం. 7.45 యువభారతి. 8.30 పరవ వినోదిని-సమస్యా పూరణం 9.15 స్పాట్‌లైట్. 9.30 రాగం, తానం, పల్లవి. 10.15 హైదరాబాద్ వలె.

హైదరాబాద్-ఎ (405.4 మి)

ఉ॥ 6.10 భక్తిరంజని. 6.45 వాద్య సంగీతం. 7.30 అమరవాణి (విజయవాడ నుంచి రిలే) 7.45 లలిత సంగీతం. 8.20 స్తుతిమాల. 8.30 శ్రీకృష్ణ లీలాతరంగిణి నుంచి గేయాలు. వ్యాఖ్యానం: కె. వి. ఎస్. శాస్త్రి. సంగీతం: ఎం. జె. రావు. 9.30 చిత్రమాలిక. మ॥ 12.40 కార్మికుల కార్యక్రమం. 1.10 వాద్యగోష్ఠి. 1.30 రంగవల్లి. 2.10 బాలవినోదం. 3.10 నాటిక సా॥ 5.30 ఎ. మృణాళిని. 6.30 గ్రామసీమలు. 7.15 ఇలాపాకిరి. 7.30 చిత్రసీమ. 8.00 ప్రసంగం. 8.15 చిత్రసీమ. 8.30 సమస్యా పూరణం. 8.45 లలిత సంగీతం. 9.15 స్పాట్‌లైట్. 9.30 రాగం తానం. పల్లవి: వి. మహాదేవి. వీణ. 10.15 ధ్యానగీతి.

హైదరాబాద్-బి (217.4 మి)

ఉ॥ 7.05 కర్ణాటక సంగీతం. 7.35 చిత్రసీమ. 7.45 రేడియో కార్టూన్. 8.10 పిల్లగానే. 8.20 నిరువలయం - పేరయ్య నాటిక 3 వ భాగం - రచన: పి. శేషగిరిరావు 9.00 పుకారీ. 9.30 బద్వేలు కిరణ్. 10.02 కె. ఎస్. మూర్తి: జలతరంగి. మ॥ 2.00 ఎర్రపల్లవాలు. 2.20 పెన్సిల్ సా॥ 5.30 హిందూస్థానీ సంగీతం. 5.45 చిత్రసీమ 6.10 ఇంద్రధనుస్సు. 6.30 వాద్యోత్సవ సంగీతం. 7.50 పిల్లగానే. 8.05 వస్త్రం. 9.00 పిల్లగానే. 9.30 నైరంగి (ఉర్దూ).

మద్రాస్ - ఎ (211.3 మీటర్లు)

ఉ॥ 6.35 సంగీతాభ్యాసం: రాధ - జయలక్ష్మి. 7.30 సంగీతపాఠం. 7.45 గ్రామం. 9.04 మళలై ఆయువం (సిలంకం) 9 30 మెట్టై: రాధాపురం సుందరరాజన్. 9.45 నిదురపోరై - పిల్లలకు. మ॥ 12.04 సూర్యకాంతి. 12.50 లలితసంగీత పాఠం. 1.04 పదమొకటి: వేణు పిళ్ళై లాల్గుడి జి. జయరామన్. 1.45 మెల్లిశై. 2.10 విడుదలి కిట్టవై. 3.04 అఖిల భారత నాటకం (తమిళం). 4.04 టి. ఇ. విజయలక్ష్మి. 4.30 కాంచీపురం కె. నాగేశ్వరయ్యర్. సా॥ 5.04 ఇ. టి. విజయలక్ష్మి. 6.30 ప్రసంగం. 6.55 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.04 సంగీత సంచికాకార్యక్రమం. 9.15 రామభక్తి ప్రాముఖ్యం. 10.15 పటమాల. 10.30 హిందూస్థానీ సంగీతం.

మద్రాస్-బి (127.4మీ.)

ఉ॥ 8.20 అటవిలువు. మ॥ 11.00 కళారంగం. 11.32 హామోనియం 12.40 వాద్య సంగీతం. 12.50 మద్రాస్ ఎ వలె. 1.04 పాశ్చాత్య సంగీతం. 1.30 అఖిల భారత 10.00 పాశ్చాత్య సంగీతం.

గ్రామీణ, పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితి రు. 2.5 లక్షలు

పంజాబ్ కాంగ్రెస్ సూచన

చండీగఢ్, మార్చి 24— పట్టణ, గ్రామీణ ఆస్తిపై గరిష్ఠ పరిమితి రు. 2.5 లక్షలు విధించాలని పంజాబ్ కాంగ్రెస్ శాసనసభ పార్టీ మొన్న కేంద్రానికి సిఫారసు చేసింది.

పట్టణ, గ్రామీణ ఆస్తులపై ఒకే తరహా గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తూ తగిన బిల్లును రూపొందించేందుకు పార్లమెంటుకు అధికారం ఇవ్వాలని కోరుతూ అసెంబ్లీ త్వరలో తీర్మానం చేయాలని నిర్ణయించింది.

నాటక కార్యక్రమం. పా॥ 5.30 పాశ్చాత్య సంగీతం. 6.30 కాంచీపురం. కె. నాగేశ్వరయ్యర్. 7.15 కాలింగ్ ది యూత్. 8.15 పాశ్చాత్య సంగీతం. 9.15 స్పాట్‌లైట్. పాశ్చాత్య సంగీతం. 10.00 పాశ్చాత్య సంగీతం.

కావలి పురపాలక సంఘము

ఫైనల్ నోటిఫికేషను

(ఖాయపరచబడినది)

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83వ సెక్షన్ ననుసరించి ప్రకటింపబడిన ఖాయపరచిన నోటిఫికేషను.

ఇందుమూలముగా యావత్మందికి తెలియచేయునది మేమనగా 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 81 (2) సెక్షను క్రింద మరియు నెం. 69311/69-15, తే 13-12-71 ది॥ గల ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు (పట్టణ కేటగిరీ డిపార్టుమెంటు) వారి లేఖలోని ఉత్తరువుల ప్రకారము కావలి మునిసిపాలిటీలో విధించబడుచున్న ఆస్తి పన్నుకు అదనముగా 1% పన్నును విద్యా పన్నును తే 1-4-72 ది నుండి విధించుటకు కావలి మునిసిపల్ కౌన్సిల్ వారు తే 31-12-71 దిన తీర్మానము నెం. 268 దు॥ లో ఆమోదించినారు. పదవ ఆమోదము మేరకు సదరు మినిమిస్టరీ నోటిఫికేషను తే 21-1-72 ది॥ గల "ఆంధ్రజ్యోతి" దినపత్రికలో ఎనిమిదవ పేజీలోను ప్రచురింపబడినది. మరియు సదరు ప్రకటనలు మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డులో, విలేజి దాదాపుగా ప్రధాన ముఖ్య ప్రభుత్వ కార్యాలయములలోను ప్రకటింపబడినవి. మరియు పూర్తిగా తే 20-1-72దిన దండోరా మూలకముగా తెలియపరచబడినది. సదరు ప్రకటన లో సదరు విద్యాపన్ను విధింపును గురించి ఆక్షేపణలుగాని, అభ్యంతరములుగాని వున్నయెడల సదరు నోటిఫికేషను ప్రకటించిన తేదీనుండి 30 (మప్పది) రోజులలో వ్రాతమూలకముగా మునిసిపల్ కౌన్సిల్ వారికి, లేదా మునిసిపల్ కమీషనరుగారికి గాని తెలుపుకొనవచ్చునని యు అందువలన వచ్చు ఎటి ఆక్షేపణలు, అభ్యంతరములు పరిశీలించబడునని యు, పన్ను విధింపు ఖాయపరచబడునదియు తెలుపబడినది. సదరు ప్రకటించిన నోటిఫికేషను ప్రకారము నిర్ణయించిన ముప్పది రోజులలో ఎట్టి ఆక్షేపణలు గాని, అభ్యంతరములుగాని కౌన్సిల్ వారికి గాని కమీషనరుగారికి గాని రాలేదు.

సదరు నివేదికలు నిబంధనలు సదరు నోటిఫికేషను ఖాయపరచుటకుగాను కౌన్సిల్ మీటింగులో వుంచబడినది. సదరు కౌన్సిల్ మీటింగులో తే 17-3-72 ది॥ గల తీర్మానము నెం. 425 దు॥ లో సదరు విద్యాపన్నును తే 1-4-72 ది॥ నుండి ఈ దిగువ వివరించిన షెడ్యూలు ప్రకారము అమలులోకి వచ్చునట్లు ఖాయపరచినారు. కావున తే 1-4-72 ది॥ నుండి అమలులోకి వచ్చును.

షెడ్యూలు

ది 1-4-1972 నుండి కావలి మునిసిపల్ ఏరియాలో విధించబడు ప్రస్తుతమున్న విధింపు ఆస్తిపన్నుపై విద్యాపన్నును నూటికి 1% చొప్పున కావలి మునిసిపాలిటీ వారిచే ది॥ 1-4-72 నుండి విధించబడును.

(సం) కె. ఆంజనేయులు.

కమిషనరు.

మునిసిపల్ ఆఫీసు,

కావలి. 18-3-72.

ఆరోగ్యంగా వుండేందుకు మార్గదర్శకులు

డా॥ రాయ్ (Govt Regd.)

నిక్స్ వెజిటేరియన్ (గుణ, రోగ నివారణ నివుణులు) సంప్రదించండి వేళలు: ఉ॥ 8-1 సా॥ 4-9-30

రాయ్ మెడికల్ హాల్

అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ. 3



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యం వున్నది

లైఫ్ బాయ్ సబ్బుతో స్నానం చేసి హాయి గొలిపే ఇంకేదీ లేదు. మిమ్మలను రోగాల ఉల్లాసంగాను, ఆరోగ్యవంతంగాను వుంచేది ఇంకేదీ లేదు. అన్ని విధాలా లైఫ్ బాయ్ వంటి సబ్బు ఇంకేదీ లేదు.

లైఫ్‌బాయ్ మురికికోల గల సూక్ష్మ క్రిములను కడిగివేస్తుంది

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

నోటిఫైడ్ ఏరియా కమిటీ కార్యాలయం

Roc No. A1-120-71 తేది 20-3-1972

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 యొక్క సెక్షను 83 క్రింద నోటిఫైడ్ ఏరియా కమిటి 16-11-1971 తేదీన చేసిన నెం. 15 తీర్మానంలో ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము. 1965 లోని సెక్షన్ 85(4) లో చదువబడే సెక్షన్ 81 క్రింద వ్యవసాయ భూమి పన్ను విధించుటకు ఉద్దేశించినారని పబ్లిక్ సమాచారము కొరకు యిందుమూలముగా తెలియపర్చడమైనది.

చట్టము యొక్క సెక్షన్ 81 (2) నిబంధన క్రింద స్థానికంగాను, మరియు 8-2-1972 తేదీ ఆంధ్రజ్యోతి దినపత్రికలోను కమిటివారి అభిప్రాయము ఒకసారి ప్రకటింపబడినది. ఆ ప్రకటనలో, ప్రకటన తేదీనుండి ఒక వారంరోజులలో పై అభ్యంతరములు తెలియపర్చిన ఎవరి కమిటీచే పరిశీలింపబడునని తెలియపర్చడమైనది. పరియోగ కాలములో వచ్చిన అభ్యంతరములు సవరణములు పరిశీలింపబడినవి. కమిటీవారి 17-3-1972 తేదీగల నెం. 78 తీర్మానములో 1-4-1972 తేదీనుండి వ్యవసాయ భూమి పన్ను దిగువ షెడ్యూలులో తెలియపర్చబడిన రేట్లు మరల తదుపరి నోటిఫికేషన్ ప్రకటించబడువరకు విధించుచున్నట్లు తీర్మానింపబడినది.

షెడ్యూలు

వ్యవసాయ భూమి పన్ను: ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 యొక్క సెక్షన్ 86 (4) క్రింద. జి. వో. ఎం.ఎస్. నెం. 44 ఎం.ఎ. తేదీ 25-1-1972 ద్వారా ప్రభుత్వ కమ్యూనికేషన్ వల్ల కొంక్షను అయిన ప్రకారము కొత్తగూడెం నోటిఫైడ్ ఏరియా (కొత్తగూడెం మరియు రామవరం రెవిన్యూ గ్రామములు) పరిధిలో వ్యవసాయ ఉపయోగార్థమే మాత్రమే ఉపయోగించు భూములకు చెల్లించబడే భూమి శిస్తులో 20% వ్యవసాయ భూమి పన్ను 1-4-1972 నుంచి విధించబడుతుంది.

ప్రావర్టీ టాక్సు యొక్క పేరు	1-4-1972 నుంచి విధించబడు లెవీ రేటు
జనరల్ సర్వీస్ కొరకు పన్ను	భూమి శిస్తులో 10%
స్కావెంజింగ్ టాక్స్	భూమి శిస్తులో 2%
లైటింగ్ టాక్స్	భూమి శిస్తులో 2%

నోటు: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ అండ్ లైబ్రరీస్ చట్టం: 1960 యొక్క సెక్షన్ 20 (డి) కింద విధించబడిన లైబ్రరీ పన్ను మరియు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాల (ప్రావర్టీ టాక్స్‌పై సర్చార్జ్) చట్టం. 1958 క్రింద విధించబడిన సర్చార్జి యొక్క పన్నులు తెలియపర్చినట్లు 1-4-1972నుండి ప్రావర్టీ టాక్స్ పైవసూలుచేయబడును.

(ఎం. గోవిందరాజు)

మునిసిపల్ కమిషనర్.

కొత్తగూడెం, నోటిఫైడ్ ఏరియా కమిటీ.

రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటి తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి రాజ్యసభకు జరగనున్న ద్వైవార్షికపు ఎన్నికలకు కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను వి యిందరవికి ప్రదేశ్ కాంగ్రెసు అడిహాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావులకు అధికారమిస్తూ నిన్న ప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటి తీర్మానించింది.

శ్రీ హ్యూమ్ కామ్యూల్ మృతి కారణంగా రాజ్యసభకు జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ అభ్యర్థి నిర్ణయం విషయంలో శ్రీ వేదాంతి రావు, శ్రీ ఎస్. జోసెఫ్ పేర్లను ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ పరిశీలించింది.

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటి సమావేశం అనంతరం శ్రీ ఇస్మాయిల్ ఎర్రకోట విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంనుంచి ఎన్నికలు జరగనున్న ఆరు రాజ్యసభ స్థానాలలో అయిదు పార్టీకి చెందినవని. వాటిని తిరిగి పోటీ చేయడానికి పార్టీ అభ్యర్థులను నిర్ణయించవలసి వుందని, అదనపు స్థానం కమ్యూనిస్టు పార్టీకి చెందినదని చెప్పారు.

ముఖ్యమంత

మన హెడ్‌క్లర్క్‌కు మేహాన్-కలెక్టరమ్మగారికి
దండ వేశాడు - అన్నారు జనం!
అదికాదు! ఒక అబ్బాయి-ఒక అమ్మాయికి
పూలమాల వేశాడు - అన్నాను నేను! తప్పా?

గోరంతలు
కొండంతలు
ఎలా అవుతాయి?

జెమిని సమర్పించు

కలెక్టర్ జానకి

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత దర్శకుడు
యస్. యస్. బాలన్

3 వ వారం

సవితాచిత్ర;

చిట్టితల్లి

రచన-
దర్శకత్వం: జి.కె.మూర్తి B.A.
నిర్మాతలు: కె.అప్పయ్యశాస్త్రి-జి.కె.మూర్తి B.A.
ఆంధ్ర: శ్రీకుమారస్వామి-సీడెడ్: నవభారత్-నైజాం: శ్రీపద్మా

రెమ్‌కో మీ కోసం
ప్రవేశ పెట్టుతున్నారు

జనరంజినీ

శక్తివంతమైన,
దృఢమగు, 3-బ్యాండ్‌ల
వాల్వ్ రేడియో.



రెమ్‌కో

రేడియో & ఎలెక్ట్రికల్స్
మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
మైసూర్ రోడ్, బెంగుళూరు-26
బ్రాంచ్ ఆఫీసులు:
డి-4, యూనిటీ బిల్డింగ్స్, జయరామరాజ పడియార్ రోడ్,
బెంగుళూరు-2 మెహన్ మేన్షన్, 35ఎ, మౌంట్ రోడ్, మద్రాసు-2
19వ మరియు ఇ, కాక్మేర్ బిల్డింగ్, బెవర్లీ రోడ్,
ఎర్నాకులం, కొచ్చి-18. నెం 6-3-261/2, బిరాగ్ అలీ వంతి,
హైదరాబాద్.

రూ. 245/-
మాత్రమే
(పన్నులు అదనము)
ఆకర్షణీయమైన రూపము, ఇంతకంటే
ఎక్కువ వెలగల అనేక రేడియోలతో
పోల్చదగిన శబ్దము మరియు పనితనము
4 వార్షిక, ఆధునిక
సర్క్యూట్ కలది.

మైసూరు, గోవా, తమిళనాడు, కాలికట్ మరియు పాండిచెరీకి డిస్ట్రిబ్యూటర్లు:
హెగెడె & కంపెనీ, గుప్త మార్కెట్, శెంపెగౌడ రోడ్, బెంగుళూరు-9. 11, అగర్‌వుడ్ మేన్షన్, 35, మౌంట్ రోడ్, మద్రాసు-2.
SISTA'S-RR 542 TEL

నేడే చూడండి!

విజయవాడ: శేషమహల్
వైజాగ్: లక్ష్మి
నెల్లూరు: వెంకటేశ్వర
హోలీవుడ్ యా

7 సాత్ సవాల్

హాలీవుడ్ కథలు
గౌరీకలర్‌లో
దర్శకత్వం: బాబుభాయిమిస్త్రీ

నిరుద్యోగులైన ఉద్యోగులకు

స్వయంపోషక కావకాశాలు

1-5-1972 నుంచి ప్రారంభం కాబోవు ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రెనూర్‌షిప్‌లో పూర్తి కాలము మూడు మాసముల ట్రైనింగ్ కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి

పేరు కొండిన అభ్యర్థులు ట్రైనింగ్ కాలములో నెలకు రు 250/- ల స్టయిపండ్ పొంద నర్హులు.

ఆంధ్రప్రదేశ్ నివాసితులై నిరుద్యోగులైన అభ్యర్థులు/ఇంజనీరింగ్‌లో లై పెన్సు యేట్ మరియు అర్హైడ్ టెక్నికల్ డిప్లమా మరియు ఆంధ్రప్రదేశ్‌లో చిన్నతరహా పరిశ్రమలు స్థాపించుటకు నిర్ణయించుకున్న వారు దరఖాస్తు చేయుటకు అర్హులు

తగిన అభ్యర్థులు లభించినచో-డిగ్రీన్సు సర్టిఫికేట్, విద్యార్హత కొలము/జాతి అభ్యర్థులకు 10% సీట్లు రిజర్వు చేయబడినవి

ఆంధ్రప్రదేశ్‌లో వి వెనుకబడిన ప్రాంతాలలో చిన్నతరహా పరిశ్రమలు స్థాపించుటకు ప్లానులు వున్నవారు దరఖాస్తు ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేసుకొన్నవారికి ప్రాధాన్యత యివ్వబడును

అన్ని కేసుల అభ్యర్థులు పూర్తి కాగితముపై దిగువ విధముగా (వ్రాయవలెను) దరఖాస్తు ప్రాసి ది డైరెక్టర్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ సర్వీసు ఇన్‌స్టిట్యూట్, వర్ధనిలాస్ 3-4-812 బర్కత్‌పూరా, హైదరాబాద్-27 (ఆం. ప్ర) వారికి, 12-4-1972 నాటికి లేదా అలోపు గాని చేరునట్లు పంపాలి

1 పేరు పెద్దరాలో
2 పుట్టిన తేదీ
3. తండ్రి పేరు, వృత్తి
4. విద్యార్హత కొలము/జాతికి చెందినవారా
5. ఎ) ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అడ్రసు
బి) శాశ్వత చిరునామా
6. విద్యార్హతలు
ఎ) డిగ్రీ/డిప్లొమా
బి) ఇన్‌స్టిట్యూషన్/యూనివర్శిటీ
సి) పాసయిన తేదీ
డి) పైవరైటీ జేషన్ పద్ధతి
ఇ) కాస్టు లేదా డివిజన్
7. ట్రెయినింగ్ కోర్సులకు వెళ్ళివున్నారా
8. పూర్వపు ఉద్యోగపు అనుభవము
9. తత్సంబంధమైన ఇతర సమాచారము
10. ఏ వ్యాపారము / పరిశ్రమ మీరు ప్రారంభించదలచుకొన్నారో. మరియు ఏ విధంగా చేయదలచుకొన్నారో. దానికి మీరు తీసుకున్న కార్యక్రమాలు ఏమిటో ప్రత్యేక కాగితముపై 15 లైనలో వ్రాయండి
11 తేదీతో సహా అత్యంత సంతకము

చిన్నతరహా పరిశ్రమలు పెట్టదలచుకున్నవారు మిగిలా అర్హతతో కలిగివున్నవారు సెలక్షను కమిటీ ఎదుట ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చుపై హాజరుకాగోరుచున్నారు. తమ సందర్శనం లోపల ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

Davp 563(71)/71

ఇండియన్ ఎయిర్ ఫోర్సులో రిక్రూట్‌మెంట్

టెక్నికల్ / నాన్ టెక్నికల్ ట్రేడ్‌లలో ఎయిర్‌మెన్‌గా తగిన అభ్యర్థులను ఎన్నుకొనుటకు రిక్రూట్‌మెంటు ప్రోగ్రాం దిగువ పేర్కొనబడిన ప్రకారము జరుగును.

తేదీ	కాలము	పేరు మరియు ఇంటర్వ్యూ జరుగు చోటు
3.4.72 పోమవారం	08.00 గం.	ఎయిర్‌ఫోర్సు రిక్రూటింగ్ ఆఫీసు. నికింద్రాబాద్, బొగీవిల్లిపేట్, హైదరాబాద్-19

అర్హతలు: (ఎ) ఆంధ్రప్రదేశ్ మాత్రమే చెందివుండాలి. (బి) పెనింగ్ తేదీ నాటికి 16-19½ వంతల వయస్సు కల్గివుండాలి. (1-10-52 ముందుగా మరియు 3-4-56 తర్వాత జన్మించిన అభ్యర్థులు అనర్హులు.) (సి) విద్యార్హతలు: మెట్రిక్ లేదా సమానమైనది టెక్నికల్ ట్రేడ్‌లకు ఫిజిక్స్ కెమిస్ట్రీ, లెక్కలు ఎలెక్టివ్ సబ్జెక్టులై వుండివుండాలి. స్కూలు జీవితము సమాప్తమైన తర్వాత ఎయిర్‌ఫోర్సులో ట్రేడ్‌కు సంబంధించి శిక్షణ పొందినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఇంగ్లీషులో బాగా మాట్లాడడం, వ్రాయడం అన్ని ట్రేడ్‌లకు ముఖ్యం

కనీస శారీరక స్థితి:
(ఎ) ఎత్తు 152.40 సెం.మీ. (5') ఎం. టి డి. ట్రేడ్ 165 సెం. మీ. (5'-5") టి టి ఐ మరియు ఐ ఎ ఎఫ్. / పోరీసు 167.64 సెం. మీ. (5'-6"). (బి) బరువు 47.87 కి గ్రా. (105పౌ) (సి) ఛాతి: 78.20 సెం.మీ. (30"). గాలి పీల్చినపుడు 81.28 సెం.మీ. (32") రూపు. విసికిడి మరియు మామూలు ఆరోగ్యము సరియైన స్థితిలో వుండాలి. చెవులు సరిక్షణంగా వుండాలి.

జీతము & అలవెన్స్:

శిక్షణ కాలములో	శిక్షణ తర్వాత
ఉచిత ఆహారము వసతి దుస్తులు, వగైరాలతో గ్రూప్‌పై ఆధారపడి ఎయిర్‌మన్, అలవెన్సులు నెలకు రు. 120/- మరియు రు. 133/- ల మధ్య.	ఉచిత ఆహారము వసతి దుస్తులు వగైరాలతో (గ్రూప్‌పై ఆధారపడి) బేసిక్, జీతము మరియు అలవెన్సులు నెలకు రు. 133/- మరియు రు 209/- ల మధ్య

సర్వీసు షరతులు, నిబంధనలు: 55 సంవత్సరముల వరకు పొడిగింపబడునట్లు 6 సంవత్సరముల రిజిస్ట్రేషన్‌తో 15 సంవత్సరములు రెగ్యులర్ సర్వీసు. నెలవు సౌకర్యాలు. ఉచిత రైల్వే వారంటు మరియు ఇతర ప్రయాణ కన్సెషన్‌లతో సర్వీసు సమీక్షించి 60 రోజులు వార్షికము మరియు 30 రోజులు కాజువల్ నెలవులు.

కావలసిన సర్టిఫికేట్లు: (ఎ) ఒరిజినల్‌తోడు అప్ ఎక్కౌంటెంట్ (మెట్రిక్/ఎస్. ఎస్. ఎల్. సి / హెచ్. ఎస్. సి) సర్టిఫికేటు మరియు మార్కులీటు/మెమొరాండం ఆఫ్ మార్క్సు. (ట్రాన్సుఫర్ సర్టిఫికెట్ అంగీకరించబడదు).
(బి) గత ఆరు మాసములలో గెజిటెడ్ ఆఫీసరు / హెడ్మాస్టరు / ప్రిన్సిపాల్ చే సంతకముచేయబడిన నడవడిక సర్టిఫికెట్లు.
(సి) ఆంధ్రప్రదేశ్ కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు దిగువ సర్టిఫికెట్లు జతపరచాలి (I) తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నట్లయితే వారు పనిచేసే ఆఫీసు/యూనిట్ అధికారియొక్క తత్సంబంధమైన సర్టిఫికెట్లు
(II) శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో నివసించినచో పనిక్షేత్రపు నుంచి తత్సంబంధమైన సర్టిఫికేటు.
నోటు: పై తెల్పిన సర్టిఫికెట్లు ఒరిజినల్‌లో జతపరచియున్నచో అభ్యర్థులు పెన్సులకు హాజరగుటకు అనుమతింపబడరు. ఒకసారి హాజరై నెలకొని అభ్యర్థులు చివరి పెన్సు తేదీనుంచి మూడు నెలలు పూర్తియయిన తర్వాతనే తిరిగి హాజరుకావచ్చును.

పరీక్షలు: అభ్యర్థి నామస్థితి, అభిరుచిపై ఆధారపడి టెక్నికల్ నాన్ టెక్నికల్ ట్రేడ్‌లలో పరీక్షలు జరుగును. రిక్రూటింగ్ ఆఫీసులో నిర్వహింపబడు వివిధ పెన్సులలో అతను చూపిన నైపుణ్యాన్నిబట్టి ఇది క్రోడీకరింపబడును. రిక్రూటింగ్ ప్రదేశములో ఆర్థోపెడిక్ పెన్సులు మరియు మెడికల్ పరీక్షలు ఎనిమిదిరోజుల నుంచి పది రోజులపాటు కొనసాగింపబడును. పరీక్షలు వ్రాయడానికి పెన్సులు, పెన్సిల్లు (రెండూను) తెచ్చుకోవాలి. లంచ్/టిఫిన్ కూడ తెచ్చుకోవాలి భోజన వసతి ఏర్పాట్లు వలయంగా చూడుకోవాలి. మొదటిరోజున అంగీకరింపబడిన అభ్యర్థి మాత్రమే ఆ తర్వాత రోజులలో పెన్సుచేయబడును

davp 682 (589) / 71.

చక్కని కుటుంబచిత్రం

5 వ వారం

విజయలక్ష్మీ మూవీస్ వారి

అమ్మమాట

శిక్షణ: దర్శకత్వం:
జి.వి.యస్.రాజు, విరామచంద్రరావు B.A.(HONS)

పోల్ డిస్ట్రిబ్యూటర్స్: అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్ నవయుగ

తెలుగు గ్రామీణ వాతావరణాన్ని కడు రమ్యంగా
తెలుగు ప్రజాజీవితాన్ని అత్యంత ప్రతిభావంతంగా
చిత్రించిన ఈ సంవత్సరపు మేటి చిత్రం.

6 వ వారం

నవభారత్ మూవీస్

రైతుకుటుంబం

దర్శకత్వం: చౌటినేని రామారావు నిర్మాతలు: పి.వి.సుబ్బారావు, షిఎస్.పుకానరావు
బ్యానర్: ఎ.పూర్ణచంద్రరావు సంగీతం: టి.చలపతిరావు

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor Naria Venkateswara Rao